RNI.No. APTEL/2014/57702 ESTD: 1999 www.voodayam.com



వుదయం

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

గుంటూరు 10-11-2026 మంగళవారం సంపుటి : 13 | సంచిక : 232 SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal Postal Regd. No. GTR/117/2025-27 Follow us on

రూ.9 వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులు

13 ప్రాజెక్టులకు శంకుస్థాపన
కొడంగల్ అభివృద్ధికి భారీ నిధులు



లగచర్ల, నవంబర్ 9 (వుదయం) :

కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధికి మరింత ఊతమిచ్చేలా లగచర్ల పారిశ్రామిక కారిడార్‌లో నిర్వహించిన భారీ రైతు బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మొత్తం రూ.9,053.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ప్రభుత్వ విప్‌లు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ప్రధాన రహదారులు, సాగునీటి పనులకు ప్రాధాన్యం

అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కొత్తవాల్‌గూడ నుంచి నాచారం వరకు రూ.5,060 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు2కు శంకుస్థాపన చేశారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా రూ.1,410 కోట్లతో 223 కొత్త, అసంపూర్తి బీటీ రహదారుల నిర్మాణ పనులను చేపట్టనున్నారు. రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్ఐఎస్ రెండో దశ పనులకు కూడా శ్రీకారం చుట్టారు.

విద్యారంగ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని

రూ.118.80 కోట్లతో 10 తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. కొడంగల్‌లో రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రాల అభివృద్ధికి సైతం ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చింది. తిమ్మారెడ్డిపల్లిలో గురులోక మసంద్ ప్రభు మందిరం అభివృద్ధికి రూ.4.45 కోట్లతో, కొడంగల్‌లో నిరంజన్ మఠం అభివృద్ధికి రూ.5.10 కోట్లతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

పర్యాటక, పారిశ్రామిక రంగాలకు ప్రోత్సాహం

హకీంపేట పారిశ్రామిక కారిడార్‌లో రూ.10 కోట్లతో పర్యాటక హోటల్ నిర్మాణం చేపట్టనున్నారు. అదే ప్రాంతంలో రూ.81 కోట్ల పెట్టుబడితో ఎకోపామ్ పామాయిల్ కర్మాగారాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రాంతీయంగా మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు పర్యాటక, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి అవకాశాలు పెరగనున్నాయి. లగచర్ల రైతు బహిరంగ సభ సందర్భంగా ప్రకటించిన ఈ అభివృద్ధి కార్యక్రమాలు కొడంగల్ ప్రాంతంలో రహదారులు, విద్య, సాగునీరు, పట్టణ సదుపాయాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, పర్యాటక, పారిశ్రామిక రంగాలకు కొత్త దిశానిర్దేశం చేయనున్నాయి.

నిధులు

కొడంగల్, కోస్గి, మద్దూరు పట్టణాల్లో రూ.41.83 కోట్లతో ఆధునిక బస్టాండ్ల నిర్మాణం చేపట్టనున్నారు. మద్దూరులో రూ.20 కోట్లతో నిర్మాణ రంగ నైపుణ్యాభివృద్ధి కేంద్రం, మరో రూ.20 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయ సముదాయం ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా రూ.59.30 కోట్లతో వివిధ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఆధ్యాత్మిక బాణసంచా దుకాణం నిర్వహిస్తుండగా, పై అంతస్తులో ఆయన కుటుంబం నివాసముంటోంది. రాత్రి సమయంలో దుకాణంలో మొదలైన మంటలు క్రమంగా భవనం మొత్తానికి వ్యాపించాయి. ఈ ప్రమాదంలో పూరన్ అగర్వాల్, ఆయన భార్య, కోడలు, ఇద్దరు మనవరాళ్లు, రెండు నెలల వయసున్న మనవడు సజీవదహనమైనట్లు పోలీసులు తెలిపారు.

కారును ఢీకొన్న విద్యుత్ స్తంభం..

ఆరుగురు మృతి

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హరియాణాలోని హిస్సార్ ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం హరిద్వార్ యాత్రకు బయల్దేరింది. ప్రయాణిస్తుండగా శామ్లీ జాతీయ రహదారి సమీపంలో వారి కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొంది. దీంతో వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారులో చిక్కుకున్న ఆరుగురు కుటుంబ సభ్యులు బయటకు రాలేక మంటల్లో సజీవదహనమయ్యారు.

దీపావళి పర్వదినాన చోటుచేసుకున్న ఈ వరుస ప్రమాదాలు ఆయా ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేపాయి. పండగ వేళ అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల రూపంలో మృత్యువు విరుచుకుపడటంతో బాధిత కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.



శాంతి ప్రయత్నాలకు భారత్ మద్దతు

న్యూఢిల్లీ, నవంబర్ 9 (ఎఎంస్) :

రష్యాఉక్రెయిన్ యుద్ధ పరిణామాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం ఫోన్‌లో చర్చించారు. యుద్ధానికి సంబంధించిన తాజా పరిస్థితులు, ఉక్రెయిన్ అనుసరిస్తున్న వైఖరిని జెలెన్‌స్కీ ప్రధానికి వివరించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. యుద్ధానికి ముగింపు పలికి వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకు చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ అండగా ఉంటుందని మోదీ స్పష్టం చేసినట్లు తెలిపింది. సమస్యల పరిష్కారానికి చర్చలు, దౌత్య మార్గాలే కీలకమన్న భారత వైఖరిని ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. భారత్, ఉక్రెయిన్ మధ్య వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం పేర్కొంది. రష్యాఉక్రెయిన్ మధ్య శాంతి చర్చలు త్వరలో తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో మోదీ, జెలెన్‌స్కీ మధ్య జరిగిన ఈ సంభాషణకు ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉండగా, రష్యాఉక్రెయిన్ యుద్ధానికి తెరదించేందుకు అమెరికా మధ్యవర్తిత్వంలో ఈ నెల 10, 11 తేదీల్లో అబుధాబిలో శాంతి చర్చలు నిర్వహించనున్నట్లు అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ ఇటీవల ప్రకటించారు.

యుద్ధ ముగింపునకు ఇదే సరైన సమయం: జెలెన్‌స్కీ

రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు ప్రస్తుత సమయం అత్యంత అనుకూలమని ప్రధాని నరేంద్ర మోదీ గతంలో పలుమార్లు పేర్కొన్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గుర్తుచేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తోనూ మోదీ ఇదే విషయాన్ని నేరుగా చెప్పినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీతో జరిగిన ఫోన్ సంభాషణ వివరాలను జెలెన్‌స్కీ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. నల్ల సముద్రం మీదుగా ధాన్యం ఎగుమతులను రష్యా అడ్డుకుంటున్న అంశంపై ఇరువురు నేతలు చర్చించినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. ఆహార ధాన్యాల రవాణా మార్గాల ఏర్పాటులో మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. సముద్ర మార్గాల దిగ్బంధనం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని, కోట్లాది మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రష్యా గుర్తించాలని ఆయన అభిప్రాయపడ్డారు.



చర్చలు ఫలిస్తే దాడులు ఉండవు

వాషింగ్టన్: అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ఎదురైన రాజకీయ ప్రతికూలతల నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ విషయంలో తన వైఖరిని కొంత మార్చుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఇరాన్‌పై తిరిగి సైనిక దాడులు చేపట్టే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తాజాగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇరాన్‌తో యుద్ధానికి ముగింపు పలికేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ స్పందించారు. అయితే చర్చలు విఫలమైతే సైనిక చర్యలకు దిగేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

యుద్ధ విరమణపై పెరుగుతున్న ఒత్తిడి

ఇరాన్, అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు ఇటీవల ఇరాన్ అణు కార్యక్రమంపై ఒప్పందం కుదరడంతో పాటు హర్మూజ్ జల సంధిని తిరిగి తెరిస్తే ఆ దేశంపై మళ్లీ దాడులు జరిగే అవకాశాలు చాలా తక్కువని ట్రంప్ పేర్కొన్నారు. అదే సమయంలో చర్చలు విఫలమైతే దాడులకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. తమ వద్ద మూడు విమాన వాహక నౌకలు సిద్ధంగా ఉన్నాయని, కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే ఇరాన్‌లోని 38 వంతెనలను ధ్వంసం చేయగలమని హెచ్చరించారు.

పలుమార్లు ప్రయత్నాలు జరిగాయి. అయితే చర్చల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలోనే అమెరికా సైనిక దాడులకు పాల్పడటం ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోసింది. మరోవైపు ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికల్లో అమెరికా కాంగ్రెస్‌లో డెమోక్రాట్లు ఆధిపత్యం సాధించారు. ఉభయ సభల్లోనూ తమ బలాన్ని పెంచుకోవడంతో ట్రంప్ ప్రభుత్వంపై యుద్ధాన్ని త్వరగా ముగించాలన్న రాజకీయ ఒత్తిడి అధికమవుతోంది. ఈ పరిణామాల మధ్య ట్రంప్ తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

దీపావళి వేళ మృత్యుఘోష

భోపాల్, నవంబర్ 9 (ఎఎంస్) :




దీపావళి పండగ వేళ దేశంలోని పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. మధ్యప్రదేశ్‌లో రెండు భవనాల్లో అగ్నికీలలు చెలరేగి 12 మంది ప్రాణాలు కోల్పోగా, ఉత్తర్‌ప్రదేశ్‌లో కారు మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవదహనమయ్యారు. పండగ సంబరాల వేళ వరుస ప్రమాదాలు ఆయా కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి.

నగల వ్యాపారి ఇంట్లో అగ్నిప్రమాదం

మధ్యప్రదేశ్‌లోని సివానీ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక నగల వ్యాపారి కుందన్‌లాల్ సోనికి చెందిన మూడంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో భవనంలో మొత్తం 10 మంది ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనలో కుందన్‌లాల్ సోని, ఆయన భార్య సహా ఆరుగురు అగ్నికి ఆహుతయ్యారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

ఇదే రాష్ట్రంలోని కట్నీ జిల్లాలోనూ మరో విషాద ఘటన చోటుచేసుకుంది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ భవనంలో మంటలు వ్యాపించడంతో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. భవనంలోని ఒక అంతస్తులో పూరన్ అగర్వాల్



రహస్యాలు లీక్ కాలేదు

వాషింగ్టన్: అమెరికాకు చెందిన ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియా అధినేత, ముఖ్య కార్యనిర్వహణాధికారి జెన్సన్ హువాంగ్ వ్యక్తిగత వ్యవహారం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనాకు చెందిన అలిస్ హువాంగ్ అలియాస్ హువాంగ్ లేతో వివాహేతర సంబంధం ఉన్నట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన సంస్థ ఉద్యోగులకు ఈమెయిల్ పంపినట్లు కథనాలు వెల్లడించాయి. తన వ్యక్తిగత తప్పిదానికి కుటుంబ సభ్యులకు, సంస్థ ఉద్యోగులకు క్షమాపణలు చెప్పినట్లు పేర్కొన్నాయి.

పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం: కేటీఆర్


బేషరతుగా విడుదల చేయాలి

హైదరాబాద్, నవంబర్ 9 (వుదయం) :



బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళ్తున్న ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ చర్య ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న నాయకుడిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని కేటీఆర్ ప్రశ్నించారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరంగా మారిందా? అని నిలదీశారు. ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను నిర్బంధాల ద్వారా భయపెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా విధానంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం వెనుకంజ వేయదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలతో పాటు పార్టీ కార్యకర్తల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. పట్నం నరేందర్‌రెడ్డిని ఎలాంటి షరతులు విధించకుండా తక్షణమే విడుదల చేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇంతే కదా...!



బాధితులతో ముఖాముఖి



ఇంఫాల్: జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈ నెలాఖరులో పర్యటించే అవకాశం ఉంది. హింసాకాండ కారణంగా నిరాశ్రయులైన బాధితులను పరామర్శించడంతో పాటు, రానున్న శాసనసభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధతపై నాయకులతో చర్చించనున్నారు. ఈ విషయాన్ని సోమవారం సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మణిపూర్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత కీశమ్ మేఘచంద్ర మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పర్యటనకు సంబంధించిన తాత్కాలిక షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని తెలిపారు. అయితే నవంబరు చివరి వారంలో ఆయన రాష్ట్రానికి వచ్చే అవకాశాలున్నాయని చెప్పారు. పర్యటనలో భాగంగా హింసాకాండలో ఇళ్లు, ఆస్తులు కోల్పోయి ఇతర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితులను కలుసుకుంటారని, రానున్న శాసనసభ ఎన్నికల సన్నాహాలపై పార్టీ నేతలతో సమాలోచనలు జరుపుతారని వివరించారు.

అన్ని వర్గాల బాధితులతో భేటీ

మణిపూర్‌లో ఘర్షణల కారణంగా నిరాశ్రయులైన వివిధ సామాజిక వర్గాల ప్రజలతో రాహుల్ గాంధీ ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు మేఘచంద్ర వెల్లడించారు. బాధితుల సమస్యలు, వారి ఇబ్బందులను స్వయంగా తెలుసుకోనున్నారని చెప్పారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించేందుకు తన వంతు కృషి చేసే ఉద్దేశంతోనే అన్ని వర్గాలకు చెందిన నిరాశ్రయులతో ఆయన మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు.

వుదయం

సీఎం హామీలపై సర్పంచ్ ప్రశ్న

బాపన్‌పల్లి సర్పంచ్ గవినోల శ్రీనివాస్



దామరగిద్ద నవంబర్ 9(వుదయం ప్రతినిధి) దామరగిద్ద మండలం బాపన్‌పల్లి సర్పంచ్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గవినోల శ్రీనివాస్ నవంబర్ 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. 34 నెలలు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేశానని చెప్పుకోవడం గొప్పకాదని, ప్రజలకు ఇచ్చిన 420 హామీల్లో ఎన్ని అమలు చేశారో సీఎం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 34 నెలలుగా నిరంతరం పనిచేశానని చెబుతున్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు. అదే కాలంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రశ్నించారు. పాలనలో చేసిన పనిని వివరించాలంటే హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని ఆయన సూచించారు. రైతులకు రైతుబంధు కింద ఎకరానికి రూ.15,000 ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని శ్రీనివాస్ గుర్తు చేశారు. కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులకు ప్రకటించిన రుణమాఫీ పూర్తిగా అమలైందా అని కూడా ముఖ్యమంత్రిని నిలదీశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ హామీని అమలు చేసిందా అని శ్రీనివాస్ అడిగారు. ఎన్నికల ముందు ప్రజల్లో ఎన్నో ఆశలు కల్పించి ఓట్లు అడిగారని, ఇప్పుడు ప్రజలు వేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న రేవంత్‌రెడ్డికి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తమ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురించి మాట్లాడే నైతిక అర్హత ఏమిటని శ్రీనివాస్ ప్రశ్నించారు. కవితపై వ్యక్తిగత విమర్శలు చేయడం ముఖ్యమంత్రి మానుకోవాలని కోరారు. మహిళా నాయకురాలిపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తెలంగాణ మహిళలు ప్రజాస్వామ్య పద్ధతిలో చీపుర్లతో నిరసన తెలుపుతారని శ్రీనివాస్ హెచ్చరించారు. అలా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తారని చెప్పారు. కవితకు మద్దతుగా మహిళల నిరసన ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు వివరణ ఇవ్వాలని, వ్యక్తిగత విమర్శలకు బదులుగా ప్రజా సమస్యలపై స్పందించాలని శ్రీనివాస్ కోరారు. 420 హామీల్లో నెరవేర్చిన వాటి వివరాలను సీఎం వెల్లడించాలని డిమాండ్ చేశారు. హామీలు, రైతు సంక్షేమం, నిరుద్యోగ భృతిపై సమాధానం చెప్పాలని అన్నారు.

సేవారత్నకు సిద్ధప్ప ఎంపిక

బహుజన అకాడమీ మహాసభల్లో నవంబర్ 15న ప్రదానం



నవాబుపేట, నవంబర్ 9, వుదయం

నవంబర్ 15న న్యూఢిల్లీలో జరగనున్న బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ మహాసభల్లో ఆకుల సిద్ధప్పకు సేవా రత్న నేషనల్ అవార్డు ప్రదానం చేయనున్నారు. ఆర్టీసీ విజిలెన్స్ విభాగంలో విశేష సేవలకు గుర్తింపుగా సిద్ధప్ప ఈ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. అవార్డు ప్రదాన కార్యక్రమం ఇంకా జరగాల్సి ఉంది. షాద్‌నగర్ ఆర్టీసీ విజిలెన్స్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సిద్ధప్పకు ఈ గౌరవం దక్కనుంది. జాతీయ అవార్డు కమిటీ సిద్ధప్ప ఎంపికను ప్రకటించింది. సిద్ధప్ప యువశక్తి యువజన సంఘం కార్యదర్శిగానూ కొనసాగుతున్నారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ నవంబర్ 9న హైదరాబాద్‌లోని అకాడమీ జాతీయ కార్యాలయంలో సిద్ధప్పకు అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఆహ్వాన పత్రం అందజేయడం ద్వారా నవంబర్ 15న జరిగే కార్యక్రమానికి సంబంధించిన తదుపరి చర్య స్పష్టమైంది. సిద్ధప్ప ప్రస్తుతం షాద్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్‌లోని విజిలెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ ఆస్తుల పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, సంక్షేమం, వివిధ దొంగతనాల కేసుల ఛేదనలో ఆయన చేసిన కృషిని కమిటీ గుర్తించింది. ఈ అంశాల ఆధారంగానే అవార్డుకు ఎంపిక చేసినట్లు వెల్లడించింది. సిద్ధప్ప ఎంపికపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగికి జాతీయ స్థాయి గుర్తింపు రావడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. అవార్డు ప్రదానం నవంబర్ 15న న్యూఢిల్లీలోని బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ మహాసభల సందర్భంగా జరగనుంది.

అధికారులకు సమస్యలపై ఎమ్మెల్యే వినతి



మల్కాజిగిరి మెడ్చల్ మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజల భూ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నవంబర్ 9న హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అధికారులను కలిశారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వ కార్యదర్శి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ లోకేశ్ కుమార్ ఐఏఎస్‌కు వివిధ అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. నేరేడ్మెట్ సర్వే నంబర్ 278 పరిధిలోని సుమారు 22 కాలనీల భూ సమస్యలను ఎమ్మెల్యే ప్రధానంగా ప్రస్తావించారు. జీవో నంబర్ 166 ప్రకారం 80 గజాల వరకు ఉచిత క్రమబద్ధీకరణ, జీవో నంబర్ 58, 59 కింద పెండింగ్ దరఖాస్తులకు పట్టాల జారీ చేయాలని కోరారు. మల్లాపూర్ 22ఏ నిషేధిత జాబితా నుంచి సంబంధిత సర్వే నంబర్లను తొలగించడం, మహేంద్ర హిల్స్ సర్వే నంబర్ 844/1లో సరిహద్దులు నిర్ధారించడం వంటి అంశాలను కూడా వినతిపత్రాల్లో చేర్చారు. మల్లికార్జున నగర్ యూఎల్‌సీ భూ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అల్వాల్ సర్వే నంబర్ 582, 583 ప్రభుత్వ భూములను పరిరక్షించడంతోపాటు, ఏఓసీ రహదారుల విస్తరణకు అవసరమైన భూముల బదలాయింపుపై చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిచిపోయిన రిజర్వాయర్ పనులు పూర్తి చేయడం, సమగ్ర నివాస పాఠశాలల నిర్మాణం కూడా అభ్యర్థనల్లో ఉన్నాయి. ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిశీలించాలని మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. అర్హులైన ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను అభ్యర్థించారు.

వినతిపత్రాలు స్వీకరించిన లోకేశ్ కుమార్ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ శాఖ, భూపరిపాలన విభాగాల పరిధిలోని అంశాలపై తదుపరి పరిశీలన జరగాల్సి ఉంది. నేరేడ్మెట్ కాలనీల భూ సమస్యల నుంచి ప్రభుత్వ భూముల పరిరక్షణ వరకు పలు అంశాలను ఎమ్మెల్యే ఒకే దఫా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 166 నిబంధనల కింద క్రమబద్ధీకరణ, 59 దరఖాస్తులపై చర్యలు కోరడం ఈ వినతులలో ప్రధానంగా నిలిచింది.

రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



కీసర, వుదయం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం కీసరగుట్టలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. కీసరగుట్ట పుణ్యక్షేత్రంలో స్పీకర్‌కు ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆయనకు వేద ఆశీర్వచనం అందించారు. అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను కూడా స్పీకర్‌కు అందజేశారు. పర్యటన సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది సంప్రదాయబద్ధంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ, కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ సభ్యులు నారాయణ శర్మ, ఉమాపతి శర్మ, శ్రీనివాస్ శర్మ, రమేష్ శర్మ కూడా హాజరయ్యారు. స్పీకర్ పర్యటనలో ఆలయ దర్శనం, ప్రత్యేక పూజలు, వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాల స్వీకరణ కార్యక్రమాలు చోటుచేసుకున్నాయి. ఆలయ సిబ్బంది, అర్చకుల సమక్షంలో ఈ కార్యక్రమం కొనసాగింది.

రాందేవ్ మినీ సూపర్ మార్కెట్ దగ్ధం

యజమాని సువాన్లాల్ ప్రకారం 50 లక్షల నష్టం



కాప్రా (వుదయం ప్రతినిధి) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాచారం సర్కిల్ పరిధిలోని మీర్పేట్ హెచ్‌బీ కాలనీ 19 డివిజన్ వెంకటేశ్వర నగర్ కాలనీలోని మదర్ థెరీసా 40 ఫీట్ రోడ్డులో రాందేవ్ మినీ సూపర్ మార్కెట్ నవంబర్ 9 తెల్లవారుజామున పూర్తిగా దగ్ధమైంది. మంటలతో దుకాణంలోని సరుకులు, సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. సూపర్ మార్కెట్ యజమాని సువాన్లాల్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 50 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లింది. మంటలు వ్యాపించిన సమయంలో సమాచారం అందడంతో అగ్నిమాపక వాహనం సంఘటనా స్థలానికి చేరుకుంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో సమీపంలోని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. మంటలు అదుపులోకి వచ్చిన తర్వాత కుషాయిగూడ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. దుకాణానికి జరిగిన నష్టం, ప్రమాదం ఎలా సంభవించిందనే అంశాలపై పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసుల విచారణ పూర్తయిన అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణం, నష్టపరిధి వంటి అంశాలపై పరిశీలన కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఘటనతో దుకాణ యజమానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. రాజస్థానీ హెచ్‌బీ కాలనీ మార్వాడీ సంఘం అధ్యక్షుడు కైలాష్ శర్మ మాట్లాడుతూ, దుకాణంలోని దాదాపు 100 శాతం సామగ్రి కూడా మిగలకుండా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంటల తీవ్రతతో ఉపయోగపడే వస్తువులు ఏవీ మిగలలేదని తెలిపారు. కైలాష్ శర్మ తెలిపిన ప్రకారం, సూపర్ మార్కెట్‌లో సుమారు 50 లక్షల రూపాయల విలువైన సామగ్రి ఉంది. అగ్నిప్రమాదం తర్వాత దుకాణం పూర్తిగా దగ్ధం కావడంతో వ్యాపారానికి తక్షణ నష్టం ఏర్పడింది. నష్టాన్ని ప్రభుత్వం పరిశీలించి ఆర్థిక సహాయం అందించాలని సంఘం తరఫున కైలాష్ శర్మ విజ్ఞప్తి చేశారు. పోలీసుల విచారణ, ప్రభుత్వ పరిశీలన అనంతరం నష్టానికి సంబంధించిన తదుపరి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

అర్హులైన ఏఎస్డీడీ ఓటర్లకు తుది జాబితాలో అవకాశం

రాజకీయ పార్టీల ప్రతినిధులతో జడ్చర్లలో సమీక్ష



మహబూబ్‌నగర్ మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), 75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి జె.ఎల్.బి. హరిప్రియ, జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్-2026 పురోగతిని సమీక్షిస్తూ ఏఎస్డీడీ కేటగిరీల కారణంగా ముసాయిదా జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ అవకాశం ఇచ్చినట్లు హరిప్రియ చెప్పారు. ఏఎస్డీడీ అంటే గైర్హాజరు, మారిన చిరునామా, మరణించిన లేదా రెండుసార్లు నమోదైన ఓటర్ల కేటగిరీలు. తగిన పరిశీలన అనంతరం అర్హత నిర్ధారణైతే, సంబంధిత ఓటర్లు తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చుకునేందుకు క్లెయిమ్‌లు సమర్పించవచ్చు. ఏఎస్డీడీ జాబితాను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు మరోసారి అందజేశారు. అర్హులైన ఓటర్లను గుర్తించి, వారి వివరాలను పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అవసరమైన పత్రాలతో క్లెయిమ్‌లు సమర్పించేలా ప్రతినిధులు తమ బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా సంబంధిత బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేయాలని కోరారు. ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీలు తమ తమ స్థాయిల్లో ఈ అవకాశంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని హరిప్రియ సూచించారు. అర్హులైన ప్రతి ఓటరికి సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తుది జాబితాలో అర్హులైన ఒక్క ఓటరు కూడా పేరును కోల్పోకూడదన్న లక్ష్యంతో ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు. సమావేశంలో జడ్చర్ల, బాలానగర్, రాజాపూర్, నవాబ్‌పేట్, మిడ్జిల్ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు. జడ్చర్ల అదనపు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు ఉర్కొండ, రాజాపూర్, మిడ్జిల్, నవాబ్‌పేట్ మండలాల ఎంపీడీవోలు కూడా హాజరయ్యారు. అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని సమావేశంలో పేర్కొన్నారు. ఎస్ఐఆర్-2026లో భాగంగా అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార పురోగతిని కూడా సమావేశం సమీక్షించింది.

రేవంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు



డెస్క్ రిపోర్టర్ హైదరాబాద్ కంటోన్మెంట్‌లో ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకాంక్షించారు. కోడంగల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తన శుభాకాంక్షలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న ముఖ్యమంత్రి నాయకత్వ ప్రస్థానం మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించాలని శ్రీగణేష్ కోరారు. ప్రజల ఆకాంక్షలకు ముఖ్యమంత్రి నాయకత్వం ప్రతిరూపంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

లంచం తీసుకుంటూ ఎస్ఐ ఏసీబీకి చిక్కారు

నాగారం శిల్పానగర్‌లో రూ.2 లక్షలు స్వాధీనం



కీసర, వుదయం కీసర పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్ఐ శ్రీనివాస్‌ను అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. కేసులో చార్జిషీట్ దాఖలు చేసేందుకు మొదట రూ.5 లక్షలు డిమాండ్ చేసి, చివరకు రూ.2 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. నాగారం గ్రామంలోని శిల్పానగర్‌లో సోమవారం రూ.2 లక్షలు స్వీకరిస్తున్న సమయంలో అధికారులు శ్రీనివాస్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుడి ఫిర్యాదుతో నిర్వహించిన చర్యలో లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, అధికారులు తదుపరి విచారణ చేపట్టారు. కీసర పోలీస్‌స్టేషన్‌లో ఇలాంటి ఘటనలు వరుసగా చోటుచేసుకోవడం చర్చకు దారితీసింది. ఇదే స్టేషన్‌కు చెందిన సీఐతో పాటు మరో ఎస్ఐ కూడా ఇటీవల లంచం కేసుల్లో ఏసీబీకి పట్టుబడ్డారు. ఆ ఘటనలు మరువకముందే మరో ఎస్ఐ చిక్కుకోవడం పోలీస్‌శాఖలో కలకలం రేపుతోంది. స్వల్ప వ్యవధిలో ఒకే స్టేషన్‌కు చెందిన అవినీతి ఆరోపణల్లో చిక్కుకోవడం పలువురు అధికారులు న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించే సామాన్య ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.

అర్హులకు పింఛన్ పట్టాల పంపిణీ

అర్హులైన వృద్ధులు దివ్యాంగులు వితంతువులకు ఆర్థిక భరోసా



సికింద్రాబాద్ కంటోన్మెంట్ ,వుదయం హైదరాబాద్ కంటోన్మెంట్‌లో నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయన అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ పట్టాలను అందజేశారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఇతర అర్హులకు ఆర్థిక భరోసా కల్పించడమే పథకం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. జీవనానికి అండగా నిలిచేలా పింఛన్లు సహాయపడతాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయడం అభినందనీయమని శ్రీగణేష్ చెప్పారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీగణేష్ కలిసి పింఛన్ పట్టాల పంపిణీ చేపట్టారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు పథకం ద్వారా మద్దతు అందుతుందని వివరించారు. చేయూత పింఛన్లు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఇతర అర్హుల జీవనానికి ఆర్థిక సహాయంగా నిలుస్తాయని కార్యక్రమంలో వెల్లడించారు.

చెరకుకు రూ.4,600 మద్దతు ధర కోరిన రైతులు



మనూర్ వుదయం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్, నాగల్గిద్ద మండలాల చెరకు రైతులు టన్నుకు రూ.4,600 మద్దతు ధర కోసం సోమవారం డిమాండ్ చేశారు. చెరకు సాగుకు పెరుగుతున్న పెట్టుబడి భారం తమ ఆదాయాన్ని దెబ్బతీస్తోందని రైతులు తెలిపారు. మనూర్ మండలం అతిమ్యాల్ గ్రామ సర్పంచ్ కొంగలి విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల బృందం గాయత్రి చెరకు ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్‌ను కలిసింది. నాగల్గిద్ద, మనూర్ మండలాలకు చెందిన పలువురు రైతులు తమ సమస్యలను వివరిస్తూ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కూలీల ఖర్చులు పెరగడం, ఎరువుల ధరలు భారంగా మారడం, ఇతర వ్యవసాయ వ్యయాలు అధికం కావడం వల్ల చెరకు సాగు రైతులకు కష్టంగా మారిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రస్తుత ఖర్చులకు సరిపడే గిట్టుబాటు ధర లేకపోతే సాగు కొనసాగించడం ఇబ్బందికరమవుతుందని తెలిపారు. గాయత్రి చెరకు ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. టన్నుకు రూ.4,600 మద్దతు ధరను ప్రకటించి రైతులకు గిట్టుబాటు కల్పించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. మద్దతు ధర ప్రకటించడం వల్ల పెరిగిన కూలీ, ఎరువులు, ఇతర సాగు ఖర్చులను ఎదుర్కొనే అవకాశం రైతులకు లభిస్తుందని ప్రతినిధులు చెప్పారు. ఫ్యాక్టరీ యాజమాన్యం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. డిమాండ్లపై పరిష్కారం రాకపోతే మనూర్, నాగల్గిద్ద మండలాల రైతులందరినీ సమీకరిస్తామని ప్రతినిధులు హెచ్చరించారు. ఫ్యాక్టరీ ఎదుట ధర్నా నిర్వహించి తమ నిరసనను తెలియజేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాలకు చెందిన పలువురు చెరకు రైతులు పాల్గొన్నారు. మద్దతు ధరపై రైతుల డిమాండ్, ఫ్యాక్టరీ యాజమాన్యం తీసుకునే చర్యలపై ఇప్పుడు దృష్టి నిలిచింది.

హకీంపేట మేళాకు వట్‌పల్లి రైతులు

ఆధునిక యంత్రాల ప్రదర్శనను రైతులు వీక్షించారు



వట్‌పల్లి, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి) హకీంపేటలో నవంబర్ 9న నిర్వహిస్తున్న మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోకు వట్‌పల్లి మండల రైతులు, స్థానిక నాయకులు తరలివెళ్లారు. వ్యవసాయ రంగంలోని కొత్త పద్ధతులు, పరికరాలను తెలుసుకునే అవకాశం కల్పించిన ఈ కార్యక్రమానికి రైతులు హాజరయ్యారు. రైతుల ప్రయాణ సౌకర్యం కోసం స్థానిక సర్పంచ్ రవీందర్, రాయికోడ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఉచిత ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. వట్‌పల్లి మండలం నుంచి మేళా ప్రాంగణానికి చేరేందుకు ఈ రవాణా సదుపాయం ఉపయోగపడింది. మేళాలో ఆధునిక వ్యవసాయ యంత్రాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను రైతులు పరిశీలించారు. సాగు పనుల్లో డ్రోన్ల వినియోగం, నూతన సాగు పద్ధతులపై వివరాలను తెలుసుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్పంచులకు ఓటుహక్కు ఇవ్వాలి



కేశంపేట వుదయం ప్రతినిధి (నవంబర్ 9)

కేశంపేట మండల సర్పంచుల సూచన కేశంపేట వుదయం ప్రతినిధి (నవంబర్ 9) రాబోవు మహబూబాబ్ నగర్,రంగారెడ్డి,హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్పంచులకు కూడా ఓటు హక్కు కల్పించాలని మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ప్రథమ పౌరులుగా గ్రామాలను అభివృద్ధి గతంలో నడిపించేందుకు కీలక పాత్ర పోషిస్తున్న సర్పంచులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోవడం విచారకరమన్నారు.గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను నిత్యం పరిష్కరిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుండి నడిపించే సర్పంచులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపీటీసీలకు ఉన్నట్లుగానే సర్పంచులకు కూడా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేలా చట్టసభలలో మార్పులు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సర్పంచుల హక్కుల సాధన కోసం రాష్ట్రంలోని సర్పంచులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామ స్వరాజ్యం బలోపేతం కావాలంటే సర్పంచులకు తగిన అధికారాలు, హక్కులు కల్పించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో తొమ్మిదిరేకుల సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి, నిడుదవెల్లి సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్, దత్తాయిపల్లి సర్పంచ్ భాస్కర్, బోధనంపల్లి సర్పంచ్ నాగేష్, పుట్టొనిగూడ సర్పంచ్ చప్లీ భాస్కర్ నాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు..

లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా వుదయం ప్రతినిధి



భువనగిరి పట్టణంలోని 22, 28, 15, 16వ వార్డుల్లో నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారితో కలిసి దీపావళి పండుగ సంబరాలను జరుపుకున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఏళ్ల తరబడి సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో, గుడిసెల్లో నివసిస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు సొంత ఇంటి భరోసా కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని ఒక కుటుంబానికి ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదు.. ఆ కుటుంబ ఆత్మగౌరవానికి, భద్రతకు, భవిష్యత్తుకు పునాది అని ఎమ్మెల్యే గారు తెలిపారు.. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రత్యేక ప్రాధాన్యత నిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలను చేపడుతోంది. ఇప్పటికే 2.25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించగా భువనగిరి పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల మధ్యకు వెళ్లిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు వారి సంతోషంలో భాగస్వాములయ్యారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. సొంతింటి కల నెరవేరిన ఆనందంలో ఉన్న లబ్ధిదారులతో కలిసి పండుగను జరుపుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి-రవికుమార్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తి, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక కౌన్సిలర్లు జాలిగం విగ్నేష్,సుదగాని సరిత, నజియా రెహ్మాన్, మాజీ కో అప్షన్ సభ్యులు md తాజుద్దీన్, కో అప్షన్ సభ్యులు బదుగు శంకర్,ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు..

జిల్లా రిజిస్ట్రార్ ఆదేశాలు బేఖాతరా?

- ప్రైవేటు వ్యక్తులే కీలకమా?
- జిల్లా రిజిస్ట్రార్ స్పందించినా.. సబ్‌రిజిస్ట్రార్ మౌనమే!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ వ్యవహారాలు వివాదాస్పదంగా మారుతున్నాయన్న ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా మధ్యవర్తుల ప్రమేయం, పార్టిషన్ రిజిస్ట్రేషన్ల పేరిట జరుగుతున్నట్లు చెబుతున్న వసూళ్లు, కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల స్వేచ్ఛాయుత రాకపోకలు అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయి. 1/70 యాక్ట్ కింద జరిగే పార్టిషన్ రిజిస్ట్రేషన్ల పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారంటూ ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వసూళ్ల వెనుక ఎవరున్నారు? సేకరించిన సొమ్ము ఎవరికి చేరుతోంది? మధ్యవర్తుల వెనుక సంబంధిత అధికారుల పాత్ర ఏమైనా ఉందా? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

జిల్లా రిజిస్ట్రార్ ఆదేశాలకూ స్పందన కరువే!

కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మధ్యవర్తుల ప్రమేయం, రిజిస్ట్రేషన్ వ్యవహారాల నిర్వహణపై గతంలో వుదయం దినపత్రిక ప్రచురించిన కథనం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కథనంపై స్పందించిన జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ అప్పారావు ను వివరణ కోరినట్లు వెల్లడించారు. అయితే ఇప్పటివరకు ఆ వివరణ తనకు అందలేదని తెలిపారు. కార్యాలయంలో మధ్యవర్తుల ద్వారా పనులు జరుగుతున్నాయన్న ఆరోపణలపై సంబంధిత అధికారితో మరోసారి మాట్లాడి వివరాలు తెలుసుకుంటానని పేర్కొన్నారు. జిల్లా స్థాయి అధికారి వివరణ కోరినా సమాధానం అందకపోవడం, ఇదే సమయంలో ఆరోపణలు కొనసాగుతుండటంపై ప్రజల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

1/70 యాక్ట్ రిజిస్ట్రేషన్ల పేరిట లక్షల వసూళ్లా?

కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 1/70 యాక్ట్ కింద జరిగే పార్టిషన్ రిజిస్ట్రేషన్లతో పాటు ఇతర రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లోనూ మధ్యవర్తుల ప్రమేయంతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన రుసుములకు అదనంగా ఇతర మొత్తాలు ఎందుకు చెల్లించాల్సి వస్తోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో వసూలవుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తాలు కేవలం మధ్యవర్తుల వద్దే ఉంటున్నాయా? లేక సంబంధిత అధికారులకు కూడా చేరుతున్నాయా? అన్నది సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది.

అధికారుల డ్రైవర్ల ద్వారా నగదు చేరుతోందా?

మరోవైపు వసూళ్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న నగదు ఎవరికి, ఏ మార్గంలో చేరుతోందన్న అంశంపైనా ప్రజల్లో చర్చ జరుగుతోంది. మధ్యవర్తుల నుంచి సంబంధిత అధికారులకు నేరుగా నగదు చేరుతోందా? అధికారుల డ్రైవర్ల ద్వారా పంపిణీ జరుగుతోందా? లేక ఇతర మార్గాల్లో నగదు చేతులు మారుతోందా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. వాస్తవాలను వెలికితీసేందుకు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

సిబ్బంది క్యాబిన్లలోకి ప్రైవేటు వ్యక్తుల ప్రవేశం!

కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సిబ్బంది విధులు నిర్వహించే క్యాబిన్లలోకి ప్రైవేటు వ్యక్తులు నేరుగా వెళ్లడం, అక్కడే అధికారులతో మాట్లాడటం కనిపిస్తోందన్న అంశం కూడా చర్చకు దారితీస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాల్సి ఉండగా, ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం ఏ మేరకు ఉందన్నది ప్రశ్నార్థకంగా మారింది. కార్యాలయంలోకి వచ్చే ప్రైవేటు వ్యక్తుల వివరాలు, వారి పాత్ర, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వారి ప్రమేయంపై ఉన్నతాధికారులు పరిశీలన జరపాల్సిన అవసరం ఉంది.

ఏసీబీ నిఘా అవసరమంటున్న ప్రజలు!

కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మధ్యవర్తుల ప్రమేయం, 1/70 యాక్ట్ కింద పార్టిషన్ రిజిస్ట్రేషన్లు, ఇతర రిజిస్ట్రేషన్ల పేరిట జరుగుతున్నాయన్న వసూళ్ల ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ప్రభుత్వ రుసుములు, అదనపు చెల్లింపుల ఆరోపణలు, నగదు లావాదేవీలు, మధ్యవర్తుల వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అవసరమైతే అవినీతి నిరోధక శాఖ అధికారులు సైతం నిఘా పెట్టి వాస్తవాలను వెలికితీయాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

విచారణ ఎప్పుడు? చర్యలు ఎప్పుడు?

జిల్లా రిజిస్ట్రార్ దృష్టికి గతంలోనే ఈ వ్యవహారం చేరినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారి వివరణ అందకపోవడం, కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మధ్యవర్తుల ప్రమేయంపై ఆరోపణలు కొనసాగుతుండటం పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. పార్టిషన్ రిజిస్ట్రేషన్ల పేరిట ఆరోపణలు ఎదుర్కొంటున్న వసూళ్ల వెనుక అసలు వ్యక్తులెవరు? నగదు ఎవరికి చేరుతోంది? కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల ప్రమేయానికి బాధ్యులెవరు? జిల్లా ఉన్నతాధికారులు ఎప్పుడు స్పందిస్తారు? ఏసీబీ విచారణకు ఆదేశిస్తారా? అన్నది ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

కుల ధ్రువీకరణ పత్రాలు లేక ఆదివాసీ యువత చదువులకు దూరం

చర్ల, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)



మూల ఆదివాసుల సామాజిక గుర్తింపు, కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు భూముల పట్టాల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లోక్ రక్షక్ పార్టీ వ్యవస్థాపకులు కొండా చరణ్ డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి మూల ఆదివాసీ కుటుంబానికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంతో పాటు, సాగులో ఉన్న భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో వలస ఆదివాసీలుగా పేర్కొంటున్న మూల ఆదివాసీ గ్రామాలను లోక్ రక్షక్ పార్టీ నాయకత్వం సందర్శించి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. అనంతరం కొండా చరణ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా అడవినే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న గొత్తి కోయల సామాజిక గుర్తింపు, భూమి హక్కులు నేటికీ ప్రశ్నార్థకంగా ఉండటం ఆందోళనకరమన్నారు. అలాగే 2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అర్హులైన ప్రతి ఆదివాసీ కుటుంబానికి సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అటవీ అధికారులు ఆదివాసులపై చేస్తున్న దౌర్జన్యాలు, భౌతిక దాడులు, వేధింపులను తక్షణమే నిలిపివేయాలని, అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూయేతర ఆదివాసీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి, ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందించాలని, గ్రామాల్లో నాణ్యమైన విద్య, వైద్యం, అంగన్‌వాడీ సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మూల ఆదివాసుల సమస్యలు రాజకీయ ఎజెండాగా మారినప్పుడే శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొంటూ స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా మౌనం వీడి గొత్తి కోయల సామాజిక గుర్తింపు, కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు భూముల పట్టాల సమస్యలపై తెలంగాణ శాసనసభలో గళమెత్తాలని డిమాండ్ చేశారు. అటవీ అధికారుల వేధింపులు, అక్రమ కేసుల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధిగా ఆదివాసుల సమస్యలపై ఎమ్మెల్యే తన బాధ్యతను నిర్వర్తించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలకే పరిమితం కాకుండా అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. మూల ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం, విద్య, భూమి, సామాజిక గుర్తింపు కోసం లోక్ రక్షక్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని కొండా చరణ్, పద్దం నంద స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎల్ఆర్‌పీ అగ్ర నాయకులు కొండా ప్రమోద్, పార్టీ చర్ల మండల అధ్యక్షుడు ఎస్.కె. జహురుద్దీన్ భాష, ఆదివాసీ రక్షణ సంఘం నాయకులు జయరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ అభివృద్ధి శాఖ లో పనిచేస్తున్న ఫిక్స్డ్ టెన్యూర్ ఉద్యోగులకు దీపావళి కానుక

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర కంప్యూటర్ కమ్ అకౌంట్ అసిస్టెంట్స్ ఉద్యోగులు సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు టి.జీ.ఆర్.డి. జేఏసీ సలహా దారులు యం.డి. జలీల్ ఖాన్

సత్తుపల్లి నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)



తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖలోని ఉపాధి హామీ పథకంలో గత 20 సంవత్సరాల నుండి పని చేస్తు తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల కొరకు కరోనా వచ్చిన , కరువు వచ్చిన, వలసలు నివారిస్తూ నిరంతరం పేద ప్రజలకు తమ సేవలు అందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, సన్న కారు రైతులకు ఉపయోగ పడే వివిధ రకాల పనులు , గ్రామాల్లో నీటి కుంటలు, చెరువులను, కాలువలను , చెక్ డ్యాం లు, ఇంకుడు గుంతలు,మరుగు దొడ్లు, అంగన్వాడి , గ్రామ సమాఖ్య , గ్రామ పంచాయతీ భవనాలు మొదలగు అభివృద్ధి పనులు చేపిస్తున్న క్షేత్ర స్థాయి 3420 మంది ఫిక్స్డ్ టెన్యూర్ ఉద్యోగుల సేవలు గుర్తించి 2009 లో ఇచ్చిన అలవెన్సులను 17 సంవత్సరాల తరువాత ట్రావెలింగ్ అలవెన్సులు మరియు స్పెషల్ అలవెన్స్ లు రూ.1500 పెంచి దీపావళి కానుకగా నవంబర్ నెల నుండి అమలు చేస్తూ ఉత్వరులు జారీ చేసిన సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దానసరి సీతక్క కు , శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, కమిషనర్ దివ్య దేవరాజన్ మరియు మెంబర్ సెక్రటరీ మోరా శ్రీనివాస రావు కు టి.జీ.ఆర్.డి.జేఏసీ నాయకులు యం.డి.జలీల్ ఖాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీ వద్దిరాజు క్యాంప్ కార్యాలయంలో ఎల్ఓసి అందజేత



ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్, 10:

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సిఫారసు మేరకు వెన్ను సంబంధిత సమస్యతో బాధ పడుతున్న బాధితురాలికి ఆపరేషన్ కు నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 2 లక్షల విలువైన ఎల్ఓసి లేఖను సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన టి.విజయ గత కొంతకాలంగావెన్ను నొప్పి సమస్యతో బాధపడుతోంది. నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం కొరకు సంప్రదించగా శస్త్ర చికిత్స చేయాలని ఆమెకు వైద్యులు సూచించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె ప్రభుత్వ సహాయం కోసం ఎంపీ వద్దిరాజు రవిచంద్రను సంప్రదించగా ఆయన ప్రభుత్వానికి చేసిన సిఫారసు మేరకు రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి మంజూరైన లేఖను ఎంపీ వ్యక్తిగత సహాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ బాధితురాలికి అందజేశారు.

ఏఐకేఎస్ రైతు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

చారిత్రాత్మక నల్గొండ వేదికగా మహాసభలు

ఏఐకేఎస్ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్



ఖమ్మం వుదయం బ్యూరో , నవంబర్ 09:-

తెలంగాణ సాయుధ పోరాట పురిటిగడ్డ నల్లగొండ పట్టణ వేదికగా ప్రతిష్టాత్మకంగా జరగనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను, నవంబర్ 15వ తేదీన భారీ ఎత్తున నిర్వహించ తలపెట్టిన భారీ రైతు బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. నవంబర్ 15, 16, 17, 18 తేదీలలో నల్లగొండ జిల్లాలో నిర్వహించనున్న రైతు సంఘం జాతీయ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఖమ్మం సుందరయ్య భవనంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వర రావు, సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబులతో కలిసి అయన ఘనంగా జాతీయ సభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాలు, కార్పొరేట్ శక్తుల దోపిడీ విధానాలు, కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించే దిశగా ఈ మహాసభలు చారిత్రాత్మక వేదిక కానున్నాయని ఆయన స్పష్టం చేశారు.

నల్లగొండ గడ్డకు ఉన్న చారిత్రాత్మక పోరాట వారసత్వాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటిగడ్డ అయిన నల్లగొండలో ఆనాడు "దున్నేవాడికి భూమి కావాలి, వెట్టిచాకిరి రద్దు కావాలి" అని ఇచ్చిన నినాదం ఎంతటి చైతన్యాన్ని తెచ్చిందో, నేడు అదే స్ఫూర్తితో "కార్పొరేట్ల దోపిడీ నశించాలి, రైతాంగాన్ని, వ్యవసాయం కాపాడబడాలి" అనే బలమైన నినాదంతో ఈ మహాసభలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా విదేశీ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించే అంశంపై సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్ ఉద్యమ కార్యచరణను రూపొందిస్తామని వెల్లడించారు.

ఈ మహాసభల ప్రారంభ సూచికగా నవంబర్ 15వ తేదీన నల్లగొండ పట్టణంలో లక్ష మంది రైతాంగంతో తలపెట్టిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలోని సమస్త రైతాంగం, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ప్రజా సంఘాలు, రైతు శ్రేయోభిలాసులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు యం. సుబ్బారావు, కళ్యాణ వెంకటేశ్వరరావు, తుమ్మ విష్ణువర్ధన్, వాసిరెడ్డి ప్రసాద్, ఎస్.కె. మీరా, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, పడగల నాగేశ్వరరావు, నామా లక్ష్మి నారాయణ, రెడపంగి ప్రకాష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, వెంకయ్య తదితరులు. పాల్గొన్నారు

12న నల్గొండకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు.. గిరిజన సంక్షేమ పథకాలపై సమీక్ష

నల్గొండ, వుదయం ప్రతినిధి

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు శ్రీ జాతోతు హుస్సేన్ ఈ నెల 12న నల్గొండ జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఆయనతో పాటు కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ అమిత్ నిర్మల్, డైరెక్టర్ డాక్టర్ పి. కళ్యాణ్ రెడ్డి, కన్సల్టెంట్ ఎం. కిరణ్ కుమార్ కూడా జిల్లాకు రానున్నట్లు వెల్లడించారు. ఈ నెల 12న ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి నల్గొండకు చేరుకోనున్న కమిషన్ బృందం, తొలుత షెడ్యూల్డ్ తెగల గ్రామాలను సందర్శించనుంది. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై, జిల్లాలో షెడ్యూల్డ్ తెగల ప్రజల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నారు.

అదేవిధంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో షెడ్యూల్డ్ తెగల ప్రజల నుంచి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు విజ్ఞాపనలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కమిషన్ సభ్యులు అదే రోజు రాత్రి నల్గొండలో బస చేసి, మరుసటి రోజు (13వ తేదీ) సూర్యాపేట జిల్లాకు వెళ్లనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

చండూరులో అంబరాన్నంటిన సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చండూరు,నవంబర్ 9 వుదయం ప్రతినిధి:



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఆదివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుభరోసా పథకాన్ని ప్రకటించడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బురకల భిక్షమయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు గందు వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ ముదిరాజ్, మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు సయ్యద్ జావిద్, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇరిగి శంకర్, బొమ్మకంటి సత్యనారాయణ ముదిరాజ్, రాపోలు వెంకటేశం, కారింగు మల్లికార్జున ముదిరాజ్, బుచ్చాల ప్రవీణ్ గౌడ్, పుల్లెంల మాజీ ఉపసర్పంచ్ ఇరిగి బుచ్చయ్య, కొయ్యగూర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.11,116 విరాళం

కార్తీక మాసంలో జీవితకాల పోషకులుగా భరత్ బాబు

మునగాల, నవంబర్ 9 (వుదయం):



కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని మేళ్లచెరువు మండలంలో స్వయంభువుగా వెలసిన 55 అడుగుల శ్రీ స్వయంభు పంచముఖి ఆంజనేయ స్వామి దేవస్థానానికి మునగాల మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు వక్కంతుల భరత్ బాబు రూ.11,116 విరాళంగా అందజేశారు. ఆలయ జీవితకాల పోషకులుగా సోమవారం దేవస్థాన చైర్మన్ శెట్టి రాజ్ కుమార్‌కు చెక్కును అందించారు. భరత్ బాబు అందించిన విరాళం ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలతో పాటు దేవస్థాన అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శెట్టి రాజ్ కుమార్ భరత్ బాబు కుటుంబ సభ్యుల గోత్రనామాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

కల్లూరుగూడెంలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం



సత్తుపల్లి నవంబర్ 9 (వుదయం ప్రతినిధి)

ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామంలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో భాగంగాచిలక నరసింహారావు ఇంటి దగ్గర గ్రామపంచాయతీ సర్పంచి వసంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది గ్రామంలో రేవంత్ రెడ్డి గారి బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

సింగరేణి జేవిఆర్ ఓసి-2కు ఫైవ్ స్టార్ రేటింగ్ గుర్తింపు ఘనంగా విజయోత్సవ సంబరాలు



సత్తుపల్లి నవంబర్ 9 (ఊదయం ప్రతినిధి)

సత్తుపల్లి జేవిఆర్ ఓసి-2 (JVR OC-II) బొగ్గు గనికి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతిష్ఠాత్మకమైన ఫైవ్ స్టార్ రేటింగ్ గుర్తింపు (అవార్డు) లభించిన సందర్భంగా సత్తుపల్లి ఏరియాలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జేవిఆర్ ఓసి-2 అధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు మరియు డీఎల్ఆర్ కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజయానికి కృషి చేసిన అధికారులకు, ఉద్యోగులకు మరియు కార్మికులకు అభినందనలు తెలియజేశారు. సమష్టి కృషి, అంకితభావం, సమన్వయంతో సాధించిన ఈ విజయం సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ ఆనందోత్సాహాల మధ్య విజయోత్సవాలను జరుపుకున్నారు.

వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందేలపై పోలీసుల దాడి



8 మంది అరెస్ట్, 13 మోటార్ సైకిళ్లు, 3 కోడిపుంజులు, నగదు మరియు సెల్‌ఫోన్లు స్వాధీనం

సత్తుపల్లి నవంబర్ 9 (వుదయం ప్రతినిధి)

వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌడవరం గ్రామ తండా సమీపంలో రోడ్డు పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి కోడిపందేలు నిర్వహిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, వేంసూరు పోలీసుల బృందం దాడి నిర్వహించారని సిఐ సర్వయ్య తెలిపారు. ఈ దాడిలో కోడిపందేలు నిర్వహిస్తూ డబ్బులు పందెంగా పెడుతున్న 8 మంది వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులను గమనించిన మరికొంతమంది వ్యక్తులు తమ మోటార్ సైకిళ్లను అక్కడే వదిలి పెట్టి పరారయ్యారు.

పట్టుబడిన 8 మంది వివరాలు:

1.చిట్టిమాది సత్యంబాబు – వేంసూరు.

2.సింగిశాల వెంకటేశ్వరరావు – చౌడవరం.

3.భీమిరెడ్డి వంశీ – మర్లపాడు.

4.దార్ల వెంకటేశ్వరరావు – రేజర్ల, సత్తుపల్లి మండలం.

5.మూకర శ్రీనివాసరావు – చంద్రుపట్ల, NTR జిల్లా.

6.బాణం రాజుబాబు – సింగరేణి క్వార్టర్స్, సత్తుపల్లి.

7.దానె శంకర్ – మర్లపాడు.

8.షేక్ షాజిద్ – వేంసూరు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు: 1.కోడిపుంజులు – 3.

2.పందెం నగదు – రూ.3,100/-.

3.వివిధ కంపెనీలకు చెందిన మోటార్ సైకిళ్లు – 13.

పట్టుబడిన 8 మంది వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న వస్తువులతో సహా వేంసూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై చట్టప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



సత్తుపల్లి నవంబర్ 9 (వుదయం ప్రతినిధి)

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుక వేంసూరు మండల కార్యాలయం ఎదురుగా ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి వేంసూరు సర్పంచ్ల యండి పక్రుద్దీన్ సర్పంచులు గడపర్తి శ్రీనివాస్ రావు కనమాల ఆంధ్రయ్య వెంకటరామిరెడ్డి రైతు బంధు మాజీ అధ్యక్షుడు వెల్ది జగన్మోహనరావు జిల్లా కార్యదర్శి యర్రా సత్యనారాయణ వైస్ సర్పంచులు రాఘవరెడ్డి కొండలు కిషోర్ మాజీ సర్పంచులు మేడా వెంకటేశ్వరరావు గరికపాటి శ్రీనివాసరావు హేమ లతా బుచ్చాలు మండల నాయకులు ఒగ్గు కరుణాకర్ రెడ్డి వంట్లా చంటి అక్బర్ లాజర్ నరసింహ స్వామి బండి శ్రీనివాసరెడ్డి బాబుజ్జి నాగయ్య జగన్మోహన్ రెడ్డి కేశవరావు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ విద్యార్థులకు శుభవార్త.. పోటీ పరీక్షలకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

నల్గొండ, వుదయం ప్రతినిధి

తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ & కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో మైనారిటీ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు వివిధ పోటీ పరీక్షల సన్నద్ధతu కోసం ఉచిత స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి టి. విజేందర్ రెడ్డి తెలిపారు. TGPRB పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ (SI), TGPSC గ్రూప్-I, II, III, IV పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో ఈ నెల 12-11-2026 లోపు తమ దరఖాస్తులను నల్గొండలోని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. మైనారిటీ యువతకు పోటీ పరీక్షల సన్నద్ధతలో ఈ ఉచిత స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి ఆకాంక్షించారు.

17,451 మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- 28 రోజులుగా ఎదురుచూపులేనా ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సహనాన్ని పరీక్షించొద్దు
- ప్రభుత్వం స్పందించకపోతే మరో తెలంగాణ ఉద్యమానికి సిద్ధం
- డా. చినుకని శివ ప్రసాద్

నల్గొండ జిల్లా నవంబర్ 9 వుదయం ప్రతినిధి



నల్లగొండ పట్టణ కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హోమియోపతిక్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. చినుకని శివ ప్రసాద్ డిమాండ్ చేశారు. 28 రోజులుగా ఉద్యోగులు నిరవధిక ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 17,451 మంది ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరో తెలంగాణ ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. అవసరమైతే 17,451 మంది ఉద్యోగులతో కలిసి అసెంబ్లీ ఎదుట నిరవధిక నిరాహార దీక్ష చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్ఎం జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళనకు డా. శివ ప్రసాద్ సంఘీభావం తెలిపారు. ప్రజారోగ్య వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రెగ్యులరైజేషన్‌పై తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తెలంగాణ హోమియోపతిక్ డాక్టర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎంకు చెందిన అన్ని కేడర్ల ఉద్యోగులు పాల్గొన్నారు.




"ప్రస్తుతం ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేలా ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమం విషయంలో ఒప్పందం కుదిరి, హర్మూజ్ జలసంధి తిరిగి తెరుచుకుంటే మళ్లీ ఆ దేశంపై దాడులు జరిగే అవకాశం చాలా తక్కువ. అదే సమయంలో చర్చలు విఫలమైతే మళ్లీ దాడులకు వెనకాడబోం. మా వద్ద మూడు విమాన వాహన నౌకలు సిద్ధంగా ఉన్నాయి. గంటలవ్యవధిలో ఇరాన్‌లో 38 వంతెలను ధ్వంసం చేయగలం."

-డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

వే'మన' పద్యం

ఇనుము విరిగెనేని యిరుమారు ముమ్మారు
కాచి యతుకవచ్చు క్రమముగాను
మనసు విరిగగెనేని మరియంట నేర్చునా
విశ్వదాభిరామ వినురవేమ



సంపాదకీయం

ట్రంప్‌నకు కాంగ్రెస్ కళ్లెం!

అమెరికా రాజకీయాల్లో మధ్యంతర ఎన్నికలు అధికారంలో ఉన్న అధ్యక్షుడి పాలనకు దిశానిర్దేశం చేసే కీలక ఘట్టాలు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్), సెనేట్‌లలో డెమోక్రాట్లు మెజారిటీ సాధించడంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు రాజకీయ సవాళ్లు తప్పేలా లేవు. అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నప్పటికీ, ఇకపై ఆయన పాలనకు కాంగ్రెస్ నుంచి గట్టి ప్రతిఘటన ఎదురుకానుంది. డెమోక్రాట్లతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని ప్రకటిస్తూనే, వారి మద్దతుతో వచ్చే బిల్లులను వీటో చేస్తానంటూ ట్రంప్ హెచ్చరించడం ఆయన వైఖరిలోని వైరుధ్యానికి అద్దం పడుతోంది. ఈ పరిణామాలు 2028 అధ్యక్ష ఎన్నికల వరకు అమెరికా రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య ఘర్షణను మరింత తీవ్రం చేసే సూచనలు కనిపిస్తున్నాయి.డెమోక్రాట్లు కాంగ్రెస్‌పై పట్టు సాధించినంత మాత్రాన ట్రంప్ అధ్యక్ష పదవికి ముప్పు ఏర్పడినట్లు కాదు. అయితే పాలనాపరమైన నిర్ణయాలను ప్రశ్నించేందుకు, ప్రభుత్వ వ్యవహారాలపై దర్యాప్తులు చేపట్టేందుకు, విచారణ కమిటీలను ఏర్పాటు చేసేందుకు వారికి అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా ప్రతినిధుల సభలోని మెజారిటీ బలంతో ట్రంప్ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి, అధికార దుర్వినియోగం వంటి ఆరోపణలపై విచారణను వేగవంతం చేయవచ్చు. అవసరమైతే అభిశంసన ప్రక్రియనూ ప్రారంభించవచ్చు. అయితే అధ్యక్షుడిని పదవి నుంచి తొలగించాలంటే సెనేట్‌లో హాజరైన సభ్యుల్లో మూడింట రెండొంతుల మద్దతు తప్పనిసరి. ఈ నిబంధన ట్రంప్‌కు రాజకీయ రక్షణగా నిలవవచ్చు.ట్రంప్ ఇప్పటికే రెండు సార్లు అభిశంసనను ఎదుర్కొన్నారు. అయితే రెండు సందర్భాల్లోనూ సెనేట్‌లో అవసరమైన మెజారిటీ లభించకపోవడంతో ఆయన పదవిని కోల్పోలేదు. ఇప్పుడు మూడోసారి అభిశంసనకు ప్రయత్నించడం రాజకీయంగా ఎంతవరకు ప్రయోజనకరమన్నది డెమోక్రాట్లు ఆలోచించుకోవాల్సిన అంశం. తక్షణమే అభిశంసనకు దిగడం కంటే, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచడం సమర్థవంతమైన వ్యూహమని కమలా హారిస్ వంటి నేతలు భావిస్తున్నారు.డెమోక్రాట్ల చేతికి వచ్చే అత్యంత కీలకమైన ఆయుధం ప్రభుత్వంపై దర్యాప్తులే. ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు, ప్రభుత్వ నిధుల వినియోగం, వలస విధానం, విదేశాంగ వ్యవహారాలపై వారు విచారణ చేపట్టవచ్చు. అయితే అధ్యక్షుడి అధికారాలను పూర్తిగా నిర్వీర్యం చేయడం అంత సులభం కాదు. ముఖ్యంగా ఇప్పటికే అమలులో ఉన్న విధానాలను వెనక్కి తీసుకోవడం, విదేశాంగ నిర్ణయాలను మార్చడం, టారిఫ్‌లను రద్దు చేయడం వంటి అంశాల్లో ట్రంప్‌కు రాజ్యాంగపరమైన, కార్యనిర్వాహక అధికారాలు ఉన్నాయి ఇప్పటికే విధించిన సుంకాలపై విచారణ చేపట్టడంతోపాటు, కొత్త వాణిజ్య అధికారాల మంజూరును అడ్డుకునేందుకు ప్రయత్నించవచ్చు. అమెరికా సైనిక కార్యకలాపాలు, యుద్ధ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించిన రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ వ్యవహారాలపైనా, వలసదారుల అరెస్టులు, ఐసీఈ చర్యలు, హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం పనితీరుపైనా విచారణకు డిమాండ్ చేయవచ్చు. ఎఫ్‌బీఐ కార్యకలాపాలు, రాజకీయ ప్రత్యర్థులపై చర్యలు, అధికార దుర్వినియోగం వంటి అంశాలు అవకాశం ఉంది. అధ్యక్ష పదవిని వ్యక్తిగత, కుటుంబ వ్యాపార ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారన్న ఆరోపణలు నిజానిజాలు తేల్చేందుకు విచారణలు చేపట్టవచ్చు. అయితే ఆరోపణలు నిరూపితమైన వాస్తవాలుగా మారాలంటే ఆధారాలు, పారదర్శక విచారణలు అవసరం. మొత్తానికి కాంగ్రెస్‌లో డెమోక్రాట్ల ఆధిపత్యం ట్రంప్ పాలనకు గట్టి పరీక్షగా నిలవనుంది. అయితే ఈ విజయాన్ని కేవలం ట్రంప్‌ను ఇబ్బంది పెట్టే రాజకీయ అవకాశంగా మాత్రమే వారు భావించకూడదు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ జవాబుదారీతనం, యుద్ధ వ్యయం, ఆర్థిక విధానాలు, వలసదారుల హక్కులు వంటి అంశాలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి. అదే సమయంలో ట్రంప్ కూడా తనకున్న అధికారాలను రాజకీయ ఆధిపత్య ప్రదర్శనకు కాకుండా దేశ ప్రయోజనాలకు ఉపయోగించాలి. అమెరికా ప్రజాస్వామ్య వ్యవస్థలో అధ్యక్షుడి అధికారాలకు కాంగ్రెస్ నియంత్రణ, సమతుల్యత అవసరం. ఈ నేపథ్యంలో రానున్న కాలంలో ట్రంప్‌కు ఎదురయ్యేది కేవలం డెమోక్రాట్ల రాజకీయ పోరాటం మాత్రమే కాదు; తన పాలనకు ప్రజల మద్దతును నిరూపించుకోవాల్సిన పరీక్ష కూడా. అధికారానికి అడ్డుకట్ట వేయడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం మధ్య ఉన్న తేడాను డెమోక్రాట్లు గుర్తించినప్పుడే వారి విజయం నిజమైన రాజకీయ సార్థకతను పొందుతుంది.

రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

విద్యా వికాసానికి దారిచూపిన మేధావి – మౌలానా ఆజాద్

భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో, స్వతంత్ర భారత నిర్మాణంలో చెరగని ముద్ర వేసిన మహనీయుల్లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఒకరు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజకీయ నాయకుడిగా, గొప్ప తత్వవేత్తగా, ఇస్లామిక్ పండితుడిగా, సాహితీవేత్తగా, పాత్రికేయుడిగా, విద్యావేత్తగా ఆయన బహుముఖ ప్రతిభను చాటుకున్నారు. స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా వ్యవస్థకు పటిష్ఠమైన పునాదులు వేయడంలో కీలక పాత్ర పోషించారు. విద్యను కేవలం ఉద్యోగ సాధనకు మార్గంగా కాకుండా, వ్యక్తి వికాసానికి, సమాజ పరివర్తనకు, జాతీయ పురోగతికి సాధనంగా భావించిన దార్శనికుడు ఆయన.మౌలానా అబుల్ కలాం గులాం మొహియుద్దీన్ అహ్మద్ ఆజాద్ 1888 నవంబర్ 11న సౌదీ అరేబియాలోని మక్కాలో ఒక ధార్మిక పండితుల కుటుంబంలో జన్మించారు. తండ్రి మౌలానా ఖైరుద్దీన్ అహ్మద్, తల్లి అలియా బేగం, అరబ్ మూలాలున్న మహిళ. ఆయన అసలు పేరులోని 'ఆజాద్' అనే పదాన్ని కలంపేరుగా స్వీకరించారు. సంకుచిత భావనల నుంచి మానసిక స్వేచ్ఛను సూచించేలా ఈ పేరును ఎంచుకున్నారు. 1890లో కుటుంబం కలకత్తాకు వచ్చి స్థిరపడింది.

ఆజాద్‌కు సంప్రదాయ పద్ధతిలో ఇంటివద్దనే విద్యాబోధన జరిగింది. అరబీ, ఫార్సీ భాషలతో పాటు ఇస్లామిక్ ధర్మశాస్త్రం, తత్వశాస్త్రం, గణితం, చరిత్ర వంటి అంశాలను అధ్యయనం చేశారు. అనంతరం ఇంగ్లీషు భాషను నేర్చుకుని పాశ్చాత్య తత్వవేత్తల రచనలను విస్తృతంగా చదివారు. ప్రపంచ చరిత్ర, రాజకీయాలు, సామాజిక పరిణామాలపై స్వీయ అధ్యయనం ద్వారా లోతైన అవగాహన పెంచుకున్నారు. అరబీ, ఉర్దూ, ఫార్సీ, హిందీ, ఇంగ్లీషు, బెంగాలీ భాషల్లో ఆయనకు మంచి ప్రావీణ్యం ఉండేది. చిన్న వయసులోనే తనకంటే పెద్దవారికి పాఠాలు చెప్పే స్థాయికి ఎదిగారు. నిరంతర అధ్యయనం, జ్ఞానాన్వేషణ ఆయన జీవితంలో విడదీయలేని భాగాలుగా మారాయి. ఆజాద్‌లోని మేధోశక్తి కేవలం పుస్తకాలకే పరిమితం కాలేదు. సమాజంలో నెలకొన్న అన్యాయాలు, బ్రిటిష్ పాలనలో భారతీయుల దుస్థితి, మతాల మధ్య విభేదాలు ఆయనను తీవ్రంగా కలచివేశాయి. దేశానికి రాజకీయ స్వాతంత్ర్యంతో పాటు మానసిక, సామాజిక విముక్తి కూడా అవసరమని భావించారు. ఈ ఆలోచనలే ఆయనను రచనా రంగం నుంచి జాతీయోద్యమం వైపు నడిపించాయి.పాత్రికేయుడిగా మౌలానా ఆజాద్ ప్రస్థానం భారత జాతీయోద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించింది. 1912లో ఉర్దూ వారపత్రిక 'అల్ హిలాల్'ను ప్రారంభించారు. తన పదునైన రచనలతో బ్రిటిష్ పాలనను విమర్శిస్తూ, భారతీయుల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించారు. ముఖ్యంగా హిందూ, ముస్లింల ఐక్యతను బలంగా సమర్థించారు. బ్రిటిష్ ప్రభుత్వం 1914లో అల్ హిలాల్‌ను నిషేధించింది. దీంతో 1915లో 'అల్ బలాగ్' పేరుతో మరో పత్రికను ప్రారంభించారు. దానిని కూడా 1916లో నిషేధించడంతో ఆయనను కలకత్తా నుంచి బహిష్కరించి రాంచీలో నిర్బంధించారు. 1920 వరకు ఆయన నిర్బంధ జీవితాన్ని గడిపారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ తన భావజాలాన్ని, జాతీయ నిబద్ధతను విడిచిపెట్టని వ్యక్తిత్వం ఆయనది.సాహిత్య రంగంలోనూ ఆజాద్ తనదైన ముద్ర వేశారు. ఉర్దూ భాషలో అద్భుతమైన రచనా శైలి, భావగాంభీర్యం ఆయన ప్రత్యేకతలు. కవిత్వంతో పాటు వ్యాసాలు, తాత్విక రచనలు, ధార్మిక వ్యాఖ్యానాలు రాశారు. పవిత్ర ఖురాన్‌పై ఆయన రచించిన 'తర్జుమానుల్ ఖురాన్' విశేష ప్రాచుర్యం పొందింది. 'గుబార్ఎఖాతిర్' ఆయన ఉర్దూ గద్య రచనా ప్రతిభకు నిదర్శనం. 'తజ్కిరా', 'ఇండియా విన్స్ ఫ్రీడమ్' వంటి రచనలు కూడా ఆయన మేధోపరిణతిని ప్రతిబింబిస్తాయి. ముఖ్యంగా అహ్మద్‌నగర్ కోటలో నిర్బంధంలో ఉన్న సమయంలో రాసిన ఉత్తరాల సంకలనం 'గుబార్ఎఖాతిర్'లో తత్వశాస్త్రం, సాహిత్యం, ప్రకృతి, మానవ జీవితం వంటి అనేక అంశాలపై ఆయన ఆలోచనలు కనిపిస్తాయి.

రచయితగా, పాత్రికేయుడిగా ప్రజల్లో చైతన్యం కలిగించిన ఆజాద్, రాజకీయ రంగంలోనూ కీలక నాయకుడిగా ఎదిగారు. 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి స్వాతంత్ర్యోద్యమం



లో చురుకుగా పాల్గొన్నారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమాల్లో గాంధీజీతో కలిసి పనిచేశారు. 1923లో ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ ప్రత్యేక సమావేశానికి అధ్యక్షత వహించారు. అప్పటికి ఆయన వయసు కేవలం 35 సంవత్సరాలు. ఆ వయసులోనే కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అత్యంత పిన్న వయస్కుడిగా చరిత్రలో నిలిచారు.1930లో ఉప్పు సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమాల్లో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. 1940లో రామ్‌గఢ్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1946 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బ్రిటిష్ ప్రభుత్వ నిర్బంధానికి గురయ్యారు. ఇతర కాంగ్రెస్ నాయకులతో పాటు అహ్మద్‌నగర్ కోటలో నిర్బంధించబడ్డారు. స్వాతంత్ర్య పోరాటంలో పలుమార్లు జైలు జీవితాన్ని అనుభవించిన ఆయన, దేశ విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేశారు.భారతదేశ విభజనను మౌలానా ఆజాద్ తీవ్రంగా వ్యతిరేకించారు. మతం ఆధారంగా దేశాన్ని విభజించడం భారతీయ సమాజ ఐక్యతకు విఘాతం కలిగిస్తుందని భావించారు. హిందువులు, ముస్లింలు శతాబ్దాలుగా ఈ నేలపై కలిసి జీవించారని, వారి సంస్కృతులు, భాషలు, జీవన విధానాలు పరస్పరం ప్రభావితం చేసుకున్నాయని విశ్వసించారు. జిన్నా ప్రతిపాదించిన ద్విజాతి సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తూ, మతాలకు అతీతమైన భారత జాతీయతను సమర్థించారు. ఆయన దృష్టిలో భారతదేశం అనేక మతాలు, భాషలు, సంస్కృతుల సమ్మేళనం. భిన్నత్వమే దేశ బలం. ఈ ఆలోచనలతోనే ఆయన జాతీయ సమైక్యతకు, లౌకికవాదానికి ప్రతీకగా నిలిచారు.1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1958 ఫిబ్రవరి 22న మరణించే వరకు ఈ పదవిలో కొనసాగారు. 1952లో సహజ వనరులు, శాస్త్ర పరిశోధన శాఖల అదనపు బాధ్యతలు కూడా నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశంలో విద్యావకాశాలు పరిమితంగా ఉండేవి. నిరక్షరాస్యత, పేదరికం, సామాజిక అసమానతలు విద్యాభివృద్ధికి ప్రధాన అవరోధాలుగా ఉండేవి. ఇలాంటి పరిస్థితుల్లో విద్యను ప్రజాస్వామ్య హక్కుగా భావించి, ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కృషి చేశారు.14 సంవత్సరాల వయసు వరకు ప్రతి చిన్నారికీ ఉచిత, నిర్బంధ విద్య అందించాలన్నది ఆయన ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. సాంకేతిక విద్య, వృత్తి విద్య, ఉన్నత విద్య, పరిశోధనా రంగాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. విద్య అనేది కొందరికే పరిమితమైన అవకాశం కాదని, దేశంలోని ప్రతి పౌరుడి హక్కు అని ఆయన బలంగా విశ్వసించారు. బ్రిటిష్ పాలనలో రూపొందిన విద్యా విధానం వలస పాలకుల అవసరాలకు అనుగుణంగా ఉందని, స్వతంత్ర భారతదేశ అవసరాలకు తగినట్లుగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాలని భావించారు.విద్యా రంగంలో ఆయన కృషి పాఠశాల విద్యకే పరిమితం కాలేదు. ఉన్నత విద్య, సాంకేతిక విద్య, పరిశోధనలకు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చారు. 1951లో ఐఐటీ ఖరగ్‌పూర్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. విశ్వవిద్యాలయాల ప్రమాణాలు మెరుగుపడటానికి, ఉన్నత విద్య అభివృద్ధికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఏర్పాటుకు కృషి చేశారు. 1950లో భారత సాంస్కృతిక సంబంధాల మండలి (ఐసీసీఆర్) ఏర్పాటుకు పునాదులు వేశారు. సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీ వంటి జాతీయ సంస్థల అభివృద్ధికి విశేష ప్రోత్సాహం అందించారు. విద్యతో పాటు సాహిత్యం, సంగీతం, నాటకం, చిత్రకళ వంటి సృజనాత్మక రంగాలు కూడా జాతీయ వికాసంలో భాగమని ఆయన భావించారు.

1956లో ఢిల్లీలో జరిగిన యునెస్కో తొమ్మిదో సాధారణ మహాసభకు ఆయన అధ్యక్షత వహించారు. అంతర్జాతీయ స్థాయిలోనూ భారత విద్యా, సాంస్కృతిక దృక్పథానికి గుర్తింపు లభించడంలో ఇది ఒక ముఖ్యమైన ఘట్టం.మౌలానా ఆజాద్ విద్యా దృక్పథంలో మరో ముఖ్యమైన అంశం మహిళా సాధికారత. మహిళలకు విద్య అందినప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయని విశ్వసించారు. విద్య ద్వారా వ్యక్తిలో ఆలోచనా శక్తి, ప్రశ్నించే తత్వం, సామాజిక బాధ్యత పెరగాలని ఆకాంక్షించారు. కేవలం అక్షరజ్ఞానం కల్పించడం కాకుండా, శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే విద్యా వ్యవస్థను ఆయన కోరుకున్నారు. మౌలానా ఆజాద్ ఆలోచనలు, రచనలు, ప్రసంగాలు నేటికీ ప్రాసంగికతను కోల్పోలేదు. మత సామరస్యం, జాతీయ సమైక్యత, లౌకికవాదం, విద్యా సమానత్వం వంటి అంశాలపై ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలు సమకాలీన భారత సమాజానికి కూడా దిశానిర్దేశం చేస్తాయి. వ్యక్తిగత విశ్వాసాలను గౌరవిస్తూనే ఇతర మతాల పట్ల సహనం, పరస్పర గౌరవం కలిగి ఉండాలని ఆయన జీవితం చాటిచెబుతుంది.

1958 ఫిబ్రవరి 22న ఢిల్లీలో మౌలానా ఆజాద్ కన్నుమూశారు. ఆయన మరణానంతరం 1992లో భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో గౌరవించింది. విద్యా రంగానికి, జాతీయోద్యమానికి, దేశ సమైక్యతకు ఆయన అందించిన సేవలకు ఇది సముచిత గుర్తింపు.ఆయన జన్మదినమైన నవంబర్ 11ను 2008 నుంచి దేశవ్యాప్తంగా 'జాతీయ విద్యా దినోత్సవం'గా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్య ప్రాధాన్యాన్ని తెలియజేసే కార్యక్రమాలు చేపడుతున్నారు.అయితే మౌలానా ఆజాద్‌ను కేవలం ఒక జయంతి వేడుకకో, ఒక వర్గానికి చెందిన నాయకుడిగానో పరిమితం చేయడం సరికాదు. ఆయన దేశం మొత్తానికి చెందిన జాతీయ నాయకుడు. విద్యను సామాజిక పరివర్తన సాధనంగా చూసిన దార్శనికుడు. మత సామరస్యాన్ని జాతీయ ఐక్యతకు పునాదిగా భావించిన మానవతావాది. ఆయన ఆశయాలను నిజం చేయాలంటే విద్య అందరికీ అందుబాటులో ఉండాలి. మతం, కులం, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి చిన్నారికీ నాణ్యమైన విద్య అందాలి. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మనం తీసుకోవాల్సిన నిజమైన సంకల్పం ఇదే.మౌలానా ఆజాద్ ఆశయాలు చరిత్ర పుటల్లోనే మిగిలిపోకూడదు. అవి దేశ విద్యా విధానంలో, సామాజిక ఆలోచనల్లో, ప్రజల జీవన విధానంలో ప్రతిబింబించాలి. అదే ఆ మహనీయుడికి మనం అందించే నిజమైన నివాళి.



యండి. ఉస్మాన్ ఖాన్

ఎన్నికల సంస్కర్త శేషన్

భారత దేశ ఎన్నికల వ్యవస్థనే సమూలంగా ప్రక్షాళన చేసి, రాజకీయ నాయకులకు, స్వార్థ అధికారులకు సింహ స్వప్నంగా నిలిచారు దివంగత భారత ఎన్నికల చీఫ్ కమిషన్ శేషన్.భారత ఎన్నికల వ్యవస్థలో భారీ సంస్కరణలు తీసుకొచ్చిన కొన్ని అసాధారణ నిర్ణయాలు భారత ఎన్నికల వ్యవస్థనే మార్చేసి ఎన్నికల కమిషన్ కు ఉన్న అధికారాలు ఏమిటో సామాన్య ప్రజలకు సైతం కనువిప్పు కలిగించిన సంస్కర్త ఆయన. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో ఎన్నికలకు క్రమం, న్యాయం, సమగ్రతను తీసుకురావడానికి ఆయన చేసిన కఠిన చర్యలకు గుర్తింపుగా 1996 లో ప్రతిష్టాత్మక రామోన్ మాగ్సేసే అవార్డు పొందారాయన. భారత దేశ ఎన్నికలలో బూత్ , ప్రభుత్వ యంత్రాల దుర్వినియోగానికి రిగ్గింగ్ పర్యాయ పదంగా ఉన్న సమయంలో టిఎన్ శేషన్ భారత ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించారు. 1990 నుండి 1996 వరకు దేశంలోని 10వ ముఖ్య ఎన్నికల కమిషనర్‌గా ఉన్న కాలంలో దేశ ఎన్నికల వ్యవస్థపై తన అధికారాన్ని ముద్రించ గలిగారు. తిరునెల్లాయ్ నారాయణ అయ్యర్ శేషన్ కేరళలోని పాలక్కాడ్ జిల్లా తిరునెల్లైలో డిసెంబర్ 15, 1932 న జన్మించాడు.ఆయన పాఠశాల విద్యను బాసెల్ ఎవాంజెలికల్ మిషన్ హయ్యర్ సెకండరీ స్కూల్ నుండి, పాలక్కాడ్ లోని ప్రభుత్వ విక్టోరియా కాలేజీ నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. అతను మద్రాస్ క్రిస్టియన్ కాలేజీ నుండి భౌతిక శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ సాధించాడు. ఐఎఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినప్పుడు మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో 3 సంవత్సరాలు ప్రదర్శన కారుడిగా పనిచేశాడు. శేషన్ మొట్ట మొదటి పోస్టింగ్ తమిళనాడులోని మదురై జిల్లాలోని దిండిగల్ లో సబ్ కలెక్టర్ గా. ఈ ప్రారంభ పోస్ట్‌లోనే, రాజకీయ నాయకుడి జోక్యం ఉన్నప్పటికీ చట్టాన్ని అమలు చేయడం ద్వారా శేషన్ మొదట తన దృఢ సంకల్ప పాత్రను చూపించాడు. 1958 లో, శేషన్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్‌గా, గ్రామీణాభివృద్ధి సచివాలయంలో డిప్యూటీ సెక్రటరీగా మద్రాస్‌కు తరలించబడి, 4 సంవత్సరాలు పదవి నిర్వహించాడు. తరువాత, శేషన్ డిసెంబర్ 1964 లో తమిళనాడు లోని మదురై జిల్లా కలెక్టర్‌గా చేరాడు. తర్వాత కాలక్రమంలో ప్రధాన మంత్రి కార్యాలయంలో అటామిక్ ఎనర్జీ విభాగంలో 1969 లో భారత ప్రభుత్వ సీనియర్ పదవులలో మొదటి స్థానానికి శేషన్ నియమితుడయ్యాడు.అక్కడ అటామిక్ ఎనర్జీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. 1972 1976 మధ్య పనిచేసిన సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలోని అంతరిక్ష విభాగంలో జాయింట్ సెక్రటరీ పదవికి 1976 లో బదిలీ అయినప్పుడు ప్రజలను, డబ్బును, వనరులను నిర్వహించడంలో తనదైన శైలి ప్రదర్శించాడు. తర్వాత శేషన్ తమిళనాడుకు తిరిగి వచ్చి, రాష్ట్ర పరిశ్రమల మరియు వ్యవసాయ కార్యదర్శిగా పనిచేశాడు. తమిళనాడు ముఖ్యమంత్రితో " గొడవ" తరువాత (శేషన్ స్వయంగా గుర్తుచేసుకున్నట్లు), రాజీనామా చేసి, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ సభ్యునిగా ఢిల్లీకి తిరిగి నియమించ బడ్డాడు,

పది నెలల తరువాత, ప్రధాని గాంధీ తనపై ఉంచిన నమ్మకానికి రుజువుగా శేషన్ కేబినెట్ కార్యదర్శిగా ఎంపికయ్యాడు. కొద్దికాలానికే, అప్పటి ప్రధాని చంద్ర శేఖర్‌కు న్యాయ మంత్రిగా ఉన్న మిత్రుడు సుబ్రమణ్యం స్వామి చొరవతో, శేషన్‌కు ముఖ్య ఎన్నికల కమిషనర్ పదవిని ఇచ్చాడు. శేషన్ మొదట ఈ ప్రతిపాదనను తిరస్కరించి, రాజీవ్ గాంధీని సంప్రదించి, అంగీకరించాలని నిర్ణయించుకుని, 1990 డిసెంబరులో పదవిని చేపట్టాడు. శేషన్ ఎన్నో ఎన్నికల దుర్వినియోగాలను గుర్తించాడు. సరికాని ఎన్నికల జాబితాల తయారీ, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంలో తప్పిదాలు, బలవంతపు ఎన్నికలు, ప్రచారం చేయడానికి చట్టపరమైన పరిమితి కంటే ఎక్కువ ఖర్చు చేయడం, పోలింగ్ బూత్‌లను లాక్కోవడానికి గూండాలను ఉపయోగించడం, అధికారాన్ని సాధారణంగా దుర్వినియోగం చేయడం వంటివి ఉన్నట్లు కనుగొన్నాడు. వెంటనే

రాజకీయ ఒత్తిళ్లను ధిక్కరించి ఎన్నికల సంస్కరణలను ప్రవేశపెట్టాడు, తన రాజ్యాంగ అధికారాన్ని ప్రశ్నించమని ప్రభుత్వాన్ని సవాలు చేసే స్థాయికి కూడా వెళ్ళాడు. శేషన్ సంస్కరణలు ముఖంగా... ఎన్నికల సంఘం స్వయం ప్రతిప్తి, సమగ్రతను కల్పించడం, ఓటర్లకు స్వేచ్ఛ అధికారం ఇవ్వడం, ఎన్నికల విధానాలను సంస్కరించడం, ఎన్నికల చట్టాలను మార్చడం. దేశంలో జాతీయ ఎన్నికలను అమలు చేసే అద్భుతమైన పనిలో, సిబ్బంది, ఉద్యోగులలో అధిక సంఖ్యాకులు విధులను తేలికగా తీసుకున్నారని శేషన్ గమనించాడు. 1992 లో కఠిన నిర్ణయాలు ప్రారంభించాడు.1993 లో తమిళనాడులో జరిగిన ఎన్నికలపై బ్యూరోక్రసీతో శేషన్ కు గొడవలు తలెత్తాయి. తమిళ నాడులో భద్రతా దళాలను మోహరించాలని శేషన్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాడు మళ్ళీ, ఈ సమస్యను సుప్రీం కోర్టుకు పంపారు. తన అభిప్రాయాన్ని చెప్పిన తరువాత, ఈ వ్యూహాత్మక ఉపసంహరణ అతనికి ఓటర్ల దృష్టిలో ఘనతను సంపాదించింది. శేషన్ అధికారాలను తగ్గించడానికి, అక్టోబర్ 1993 లో, పార్లమెంట్ రాజ్యాంగాన్ని సవరించింది. ముఖ్య ఎన్నికల కమిషనర్‌తో అధికారాన్ని పంచుకోవడానికి ఇద్దరు అదనపు కమిషనర్లను చేర్చింది. ఎంఎస్ గిల్ మరియు జివిసి క్రిష్ణమూర్తి, ఇద్దరూ ఘనులే. సుప్రీంకోర్టులో కొత్త నియామకాలను సవాలు చేస్తూ శేషన్ తిరిగి పోరాడాడు. ప్రత్యేకంగా ఎన్నికల కమిషన్ పనులపై చీఫ్ కమిషనర్‌కు పూర్తి నియంత్రణ ఇస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది. ఓటర్ల హక్కుల గురించి ప్రజలలో అవగాహన కల్పించడంలో శేషన్ సఫల మైనాడు. చట్టబద్ధమైన ఓటర్లందరికీ ఫోటో ఐడెంటిఫికేషన్ కార్డులను జారీ చేయాలని 1992 లో శేషన్ ప్రభుత్వానికి పిలుపు నిచ్చారు. ఈ చర్య అనవసరమని, ఖరీదైనదని రాజకీయ నాయకులు తీవ్రంగా నిరసించారు. ఎన్నికల ప్రక్రియలో చట్టం అమలులో కఠినమైన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేశాడు. అర్హత కలిగిన ఓటర్లందరికీ ఓటరు ఐడిల జారీ, ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుపై పరిమితి, ప్రగతిశీల, స్వయంప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్... ఎన్నికలను నిర్వహించే రాష్ట్రాలు కాకుండా ఇతర రాష్ట్రాల నుండి ఓటింగ్ యంత్రాలు, ఎన్నికల అధికారులను వినియోగించాడు. ఓటర్లకు లంచం ఇవ్వడం లేదా బెదిరించడం, ఎన్నికల సమయంలో మద్యం పంపిణీ, ప్రచారం కోసం అధికారిక యంత్రాల ఉపయోగం, ఓటర్ల కుల లేదా మత భావాలకు విజ్ఞప్తి, ప్రార్థనా స్థలాలను ప్రచారానికి ఉపయోగించడం, ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా లౌడ్‌స్పీకర్లు, అధిక వాల్యూమ్ స్పీకర్లు ఉపయోగించడం, తదితరాలను నియంత్రించే కఠిన చర్యలు గైకొన్నాడు. 1997 లో భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసి కేఆర్ నారాయణన్ చేతిలో ఓడిపోయాడు. 10 నవంబర్ 2019న (వయసు 86) చెన్నైలో మరణించాడు.



"అడవి గుండెలో అలరించిన అక్షర సంగీతం"

తెలంగాణ మట్టివాసనను, పల్లె జీవన సౌందర్యాన్ని, ప్రకృతి పరవశాన్ని తన గేయాల్లో పలికించిన ప్రజాకవి గోరేటి వెంకన్న.తన కవిత్వంలో ప్రకృతి కేవలం వర్ణనాంశం కాదు. అది మనిషి జీవితంలో అంతర్భాగం. చెట్టు,చెలక,తట్ట పుట్ట, రాయి, రప్ప, సెలయేరు, గాలి, ఆకాశం వంటి ప్రకృతిలోని ప్రతి అంశాన్ని తన ఆత్మీయ బంధువులుగా భావించి, వాటితో మమేకమై గానం చేయడం తన ప్రత్యేకత.ప్రకృతిని పాటమ్మగా చేసుకొని, పంచభూతాలను పంచప్రాణాలుగా భావించి, తన మనసంతా ప్రకృతి పరిమళంతో నింపుకున్న సహజ కవి గోరేటి వెంకన్న. అందుకే ఆయన కవిత్వంలో కృత్రిమ అలంకారాల కంటే సహజమైన అనుభూతులు, పల్లె పదాల కంటే మధురమైన సంగీతం, జీవిత సత్యాల కంటే గొప్ప తాత్వికత కనిపిస్తాయి.వల్లంకి తాళం'లో కవి అడవిని ఒక సజీవ సౌందర్య ప్రపంచంగా ఆవిష్కరిస్తారు. అడవిలోని చెట్లు, ఆకులు, కొండలు, గుట్టలు, సెలయేరులు, పక్షులు, జంతువులు అన్నీ ఆయన కవిత్వంలో ప్రాణం పోసుకుంటాయి. ప్రకృతిలోని ప్రతి చిన్న అంశాన్ని అద్భుతమైన దృశ్యంగా మలచడం ఆయన కవితా ప్రతిభకు నిదర్శనం.అందాల తనువెల్ల వంపుకున్న అడవి/ అలరించి తలపించె ఆకుపచ్చని కదలి/ నీడివన్నదే లేని నీలి గగనం కింద/ పారుటాకుల వలువ పంచుతున్నది సలువ.ప్రకృతి అందాలను మానవ సౌందర్యంతో అనుసంధానిస్తూ కవి చేసిన వర్ణనలో దృశ్యాత్మకత, లయాత్మకత సమపాళ్లలో కనిపిస్తాయి. ముఖ్యంగా ప్రకృతిని ఒక నృత్యరంగంగా భావించి దాని కదలికలకు తాళాన్ని జోడించడం కవితకు ప్రత్యేకమైన సౌందర్యాన్ని అందించింది.సిటపట చిటపట సినుకుల తాళం/ నింగిని ఒంపిన సింగిడి బాణం/ మత్తడి దుంకిన పొంగుల హోరం / ఉరుముల మెరుపుల గుప్పిన కాలం / కప్పల గంతుల పిల్లల మేళం/ తెప్పల చాటున వెన్నెల తాళం.కవి వర్షాన్ని కేవలం ప్రకృతి పరిణామంగా కాకుండా జీవనోత్సవంగా చిత్రించారు. వర్షపు చినుకుల్లో ప్రకృతి పలికే సంగీతాన్ని, నీటి ప్రవాహాల్లో కనిపించే ఉత్సాహాన్ని అక్షరాల్లో బంధించారు.బంగారు తంగేళ్లు/ వెండివి గునుగులు /రాగి గోరింటలు/కెంపు గులాబీలు/పసుపు గుమ్మడలు / కామంచి రేకులు/ కంట్ల నీలం పూలు.ఈ పూల వర్ణనలో బతుకమ్మ పండుగ సాంస్కృతిక నేపథ్యం కూడా అంతర్లీనంగా కనిపిస్తుంది. ఒక్కో పువ్వు ఒక్కో రంగుకు ప్రతీకగా నిలుస్తూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతను, పల్లె సంస్కృతిని గుర్తుచేస్తుంది.గంధపు కొమ్మయిన / గరికమ్మ పువ్వయిన / ఊపే ఊయల ఒకటే / చిరుగాలి మేల ఒకటే. విలువైన గంధపు చెట్టుకైనా, సాధారణ గడ్డిపువ్వుకైనా



ప్రకృతి సమానమైన ఆదరణను అందిస్తుంది. ఈ పోలిక ద్వారా మనుషులు కూడా పరస్పర గౌరవంతో జీవించాలనే సందేశాన్ని కవి అందించారు.రెక్కలొచ్చి ఎగిరే పక్షి / గూడిడిసి పోగానే/ మరిసే తన జాడ / తల్లి నయిన కూడ.

కవితలో తల్లితనపు ఆత్మీయత, మమకారం, వియోగ భావన అంతర్లీనంగా ఉన్నాయి. స్వేచ్ఛ కోసం ఎగిరిపోయే జీవికి కూడా తన మూలాల పట్ల ఒక అనుబంధం ఉంటుందనే భావన ఈ కవితకు భావోద్వేగ గాఢతను అందిస్తుంది. అద్దాల అంగడి మాయ/ దాని సుపుకు నరుని బతుకు/ బొంగరము పోయెరా / నువ్వు కొనవని కొనిపిస్తది/ గ్లోబల్ లిక్విడ్ మాయతో/ గోల్మాల్ చేస్తది/ నిన్నడగక నీ ఖాతాకు / తానే కతెరేస్తది.

ఈ కవితలో ఆధునిక సాంకేతికతపై అవగాహనతో పాటు ఆర్థిక దోపిడీ పట్ల అప్రమత్తత కూడా కనిపిస్తుంది. సమాజాన్ని ప్రశ్నించే కవి బాధ్యత ఈ కవితలో స్పష్టమవుతుంది.మెట్టు మెట్టు దిగి మట్టికి మొక్కితే/ హటకేశ్వర మరిచేతుల కాంతువు / నేననే అహము పాదును వదిలితే/ భేదము లేంచని బోదయు నీవే.మనిషి తన ఉనికిని గొప్పగా భావించడం మానుకొని సమస్త జీవుల్లో ఒకే చైతన్యం ఉందని తెలుసుకోవాలని ఈ కవిత బోధిస్తుంది.ఎలా కోయిల గొంతేత్తాలే/ వేకువ పోతాయి చిగురించేలే/ చిగురించిన ఆ వేకువగాంచి/ సీకటి భూతం వనకాలే.చీకటి అంటే అజ్ఞానం, మూఢనమ్మకాలు, నిరాశలకు సంకేతం. మనిషిలో జ్ఞాన చైతన్యం మేల్కొన్నప్పుడు అజ్ఞానం తొలగిపోతుందనే భావన ఈ కవితలో కనిపిస్తుంది.పుర్రెయే కంచం పులితోలు వస్త్రం/ బూడిద గంధం పైచూపు కందవు/ ఆదివాసి రేడ అడివియే నీ మేడ/నిన్ను నమ్మే మేము బతికేనా మీతలం/ అడివి పోయినంక బతికి ఏమి ఫలం.ఈ కవితలో కవి శివుడిని ఉద్దేశించి ప్రశ్నిస్తున్నప్పటికీ, ఆ ప్రశ్నల వెనుక ఆదివాసీ జీవన విధానం, అడవుల విధ్వంసం, పర్యావరణ సంక్షోభం పట్ల ఉన్న ఆవేదన కనిపిస్తుంది.భూమి సొంతం కావాలనుకునే దాహం నీలో ఉన్నదిరా/ నీవే తనలోకెన్నడొస్తావని నేల ఎదురు చూస్తున్నదిర.మనిషి భూమిని తన ఆస్తిగా భావిస్తున్నాడు. కానీ వాస్తవానికి మనిషి భూమిలో ఒక భాగం మాత్రమే. భూమి నుంచి పుట్టి, భూమిపై జీవించి తిరిగి భూమిలోనే కలిసిపోతాడనే ప్రకృతి ధర్మాన్ని ఈ కవిత గుర్తుచేస్తుంది.గోరేటి వెంకన్న 'వల్లంకి తాళం' కవితా సంపుటి ప్రకృతి సౌందర్యానికి, పల్లె జీవనానికి, ఆదివాసీ సంస్కృతికి, పర్యావరణ పరిరక్షణకు అక్షర నీరాజనం. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం ప్రకృతి పరిమళాన్ని వెదజల్లుతుంది. ప్రతి గేయం అడవిలో వినిపించే కోయిలమ్మ పాటలా మనసును తాకుతుంది.చెట్టును చూసి జీవితాన్ని, ఆకును చూసి అందాన్ని, సెలయేరును చూసి సంగీతాన్ని, అడవిని చూసి విశ్వ సౌందర్యాన్ని దర్శించే అరుదైన కవి గోరేటి వెంకన్న.తనకవిత్వం ప్రకృతికి అద్దం పల్లెకు ప్రతిబింబం, మనిషికి జీవన సందేశం.అందుకే 'వల్లంకి తాళం' ఒక కవితా సంపుటి మాత్రమే కాదు; ప్రకృతితో మనిషి ఏర్పరచుకోవాల్సిన ఆత్మీయ అనుబంధానికి ఒక సాహిత్య సాక్ష్యం.



డా. పూసపాటి వేదాద్రి
9912197694

సంఘ్‌పై నిషేధం ప్రతిపాదించగా ఇబ్రాహీం వ్యతిరేకించారు



నాగ్‌పూర్‌లో జాతీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ద ప్రయాణం ఎవరి దయతోనూ పూర్తికాలేదని, స్వయంసేవకుల ప్రేరణ, అంకితభావం, నిరంతర కృషితో సంఘ్ కార్యకలాపాలు ముందుకు సాగాయని సర్‌సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ తెలిపారు. సంఘ్‌పై 1030 కాలంలో తొలిసారి నిషేధం విధించే కుట్ర జరిగినప్పుడు ఇబ్రాహీం అనే వ్యక్తి ఆ ప్రతిపాదనను వ్యతిరేకించారని చెప్పారు. సంఘ్ స్థాపన నుంచే వ్యక్తిత్వ నిర్మాణం కొనసాగుతోందని భాగవత్ వివరించారు. స్వయంసేవకులు తమ సమయాన్ని సంఘ్ పనికి కేటాయిస్తారని, పూర్తిస్థాయిలో సమయం ఇవ్వలేనివారు కూడా వివిధ మార్గాల్లో సంఘ్ భావజాలాన్ని సమాజానికి చేరుస్తారని పేర్కొన్నారు. ప్రచారకులు వ్యక్తిగత ఆకాంక్షలు, మోహాలను పక్కనపెట్టి జీవితాన్ని సంఘ్ పనికి అంకితం చేయడం వల్ల వారికి సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. ప్రచారకుల ప్రత్యేక లక్షణాలు ఇతర స్వయంసేవకులపై ప్రభావం చూపుతాయని, వారి జీవనశైలి అనేక మందికి ప్రేరణ ఇస్తుందని భాగవత్ పేర్కొన్నారు. వ్యక్తిగత లాభం ఆశించకుండా చాలామంది జీవితాంతం ఒక సంస్థకు ఎలా అంకితమవుతారనే ఆసక్తి అభివృద్ధి చెందిన దేశాల్లోనూ ఉందన్నారు. ఆర్థిక లేదా వ్యక్తిగత లాభం లేకుండా ప్రజలు ఇలా పనిచేయడం అక్కడి వారికి ఆశ్చర్యం కలిగిస్తుందని చెప్పారు. సంఘ్ స్వయంసేవకులు అనేక సంస్థలను నిర్మించారని భాగవత్ తెలిపారు. ఒక సంస్థను స్థాపించి, అది తరువాతి రెండు మూడు తరాల వరకు బలంగా నిలిచే పునాది వేయడం సాధారణ విషయం కాదన్నారు. సమీపంలో ఉన్న వ్యక్తి గొప్పతనం వెంటనే కనిపించకపోయినా, కాలక్రమంలో అతని పని, వ్యక్తిత్వ పరిధి స్పష్టమవుతాయని వివరించారు. ప్రారంభకాల సంఘటనలను ప్రస్తావిస్తూ భాగవత్ 1930 దశకంలోని సంఘ్ నిషేధ చర్చను గుర్తుచేశారు.

ఆలిస్‌పై చైనా గూఢచర్య అనుమానం

ఎన్విడియా బోర్డు స్వతంత్ర దర్యాప్తు ప్రారంభించింది

ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్‌తో సన్నిహిత సంబంధాలున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆలిస్ హువాంగ్‌పై చైనా గూఢచారి సంస్థ కోసం పనిచేశారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. మలేసియాలోని ఆమె అనుబంధ సంస్థ ఎన్విడియా చిప్‌లున్న అధునాతన ఏఐ పరికరాలను సుమారు 4.8 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. అమెరికా సంస్థలు ఆ పరికరాలు అక్రమంగా చైనాకు చేరాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాయి.

డిసెంబరు స్వదేశ రాకకు హసీనా కొత్త పాస్‌పోర్టు దరఖాస్తు చేశారు

స్వదేశానికి వెళ్లేందుకు పాస్‌పోర్టు జాతీయ కార్డు ఇవ్వాలని హసీనా కోరారు

2024 ఆగస్టు 5న అధికారం కోల్పోయిన హసీనా అప్పటి నుంచి భారత్‌లోనే ఉంటున్నారు; డిసెంబరులో రాక ప్రతిపాదితంగా ఉంది



బంగ్లాదేశ్‌కు డిసెంబరులో తిరిగి వస్తానని ప్రకటించిన మాజీ ప్రధాని షేక్ హసీనా, కొత్త పాస్‌పోర్టు కోసం సోమవారం దరఖాస్తు చేశారు. తిరుగుబాటు తరువాత అధికారం కోల్పోయి, దాదాపు రెండేళ్లుగా భారత్‌లో ప్రవాస జీవితం గడుపుతున్న ఆమె తిరుగు ప్రయాణానికి ఈ దరఖాస్తు సన్నాహకంగా కనిపిస్తోంది. అసోసియేటెడ్ ప్రెస్‌కు ఈ నెల ఇచ్చిన ఇంటర్వ్యూలో హసీనా డిసెంబరులో ఎట్టి పరిస్థితుల్లోనూ బంగ్లాదేశ్‌కు వస్తానని చెప్పారు. ఆమె పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డు పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, హసీనా న్యాయవాది ఢిల్లీలోని బంగ్లాదేశ్ దౌత్య మిషన్‌కు ఇమెయిల్ పంపినట్లు ఏపీ తెలిపింది. హసీనా సహచరుడు అబు ఒబైదా అరిన్ ప్రకారం, పత్రాల కోసం చేసిన ప్రయత్నం స్వదేశానికి తిరిగి వెళ్లే దిశలో కీలక అడుగు. గత ప్రభుత్వం ఆమె పత్రాలను రద్దు చేసిందని, బంగ్లాదేశ్ పౌరురాలిగా ప్రాథమిక హక్కులు తిరిగి పొందేందుకు అవసరమైన పత్రాలపై ఆమె ఆశలు పెట్టుకున్నారని అరిన్ చెప్పారు. హసీనా డిసెంబరు వరకు స్వదేశానికి రావాలనే నిర్ణయంతో ఉన్నారని, తప్పకుండా తిరిగి వస్తారని అరిన్ పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై బంగ్లాదేశ్ ప్రభుత్వం నుంచి తక్షణ స్పందన లభించలేదని ఏపీ తెలిపింది. కొత్త గుర్తింపు పత్రాలు లేకుండా దేశానికి రావడం సాధ్యం కాదన్న సూచనలను ప్రభుత్వం గతంలో తిరస్కరించింది. హసీనా అప్పగింతను భారత్‌ను కోరుతూ బంగ్లాదేశ్ ప్రభుత్వం నిరంతరం డిమాండ్ చేస్తోంది. భారత్‌తో ఉన్న అప్పగింత ఒప్పందం ప్రకారం ఆమెను తిరిగి తీసుకురావాలని కోరుకుంటున్నట్లు విదేశాంగ మంత్రి హుమాయూన్ కబీర్ గురువారం చెప్పారు.

ఢాకాలో విలేకరులతో మాట్లాడిన కబీర్, హసీనాను తమకు అప్పగించాలని, ఆమె అప్పగించబడుతుందని అన్నారు. హసీనా ఉగ్రవాది, పరారీలో ఉన్న వ్యక్తి అని పేర్కొంటూ, బంగ్లాదేశ్-భారత్ మధ్య అప్పగింత ఒప్పందం అమల్లో ఉందని చెప్పారు. విద్యార్థుల నాయకత్వంలోని నిరసనల తరువాత 2024 ఆగస్టు 5న హసీనా అధికారం వదిలారు. అనంతరం భారత్‌కు వచ్చిన ఆమె అప్పటి నుంచి అక్కడే ఉన్నారు. దాదాపు రెండేళ్ల ప్రవాసం తర్వాత డిసెంబరులో ప్రతిపాదిత స్వదేశ రాక, కొత్త పాస్‌పోర్టు దరఖాస్తు బంగ్లాదేశ్ రాజకీయాల్లో మళ్లీ చర్చకు వచ్చాయి.

ఖర్గే దీపావళి వ్యాఖ్యపై వివాదం చెలరేగింది

దీపావళి వ్యాఖ్యపై శివసేన అభ్యంతరం తెలిపింది



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే దీపావళిపై చేసిన వ్యాఖ్యలతో వివాదం చెలరేగింది. 7 నవంబర్ దీపావళి రోజున శుభాకాంక్షలు తెలిపిన ఖర్గే, 'దీపావళి ఆనందాల ఈద్, ఎన్నో రోజులు కొనసాగే ఈద్' అని అన్నారు. ఈ వ్యాఖ్యపై బీజేపీ నాయకులు కాంగ్రెస్, ఖర్గేపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ, దీపావళి సందర్భంలోనూ కాంగ్రెస్ ఓటుబ్యాంకు రాజకీయాలను ఎంచుకుందని ఆరోపించారు. కాంగ్రెస్‌కు సనాతన, హిందూ వ్యతిరేక ఆలోచనలు ఉన్నాయని ఆయన విమర్శించారు. గౌరవ్ భాటియా, ఈద్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని, దీపావళికి పవిత్రత, సంప్రదాయం, ప్రత్యేక గుర్తింపు ఉన్నాయని పేర్కొన్నారు. హిందూ పండుగల గుర్తింపును మార్చడమే కాంగ్రెస్ ధర్మనిరపేక్షతా? అని భాటియా ప్రశ్నించారు. ఈద్‌ను 'ఆనందాల దీపావళి'గా పిలిచే ధైర్యం రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేకు ఉందా అని అడిగారు. తుహిన్ సిన్హా కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తూ, ప్రతి హిందూ పండుగను 'ఆనందాల ఈద్'గా చూపించాలని ఆ పార్టీ కోరుకుంటోందని అన్నారు. బీజేపీ విమర్శలపై ఖర్గే స్పందిస్తూ, దేశంలో శాంతి కాపాడాలని, పరస్పర విభేదాలు, అపార్థాలను పక్కనపెట్టి జాతీయ ఐక్యత కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీపై నితిన్ నబీన్ చేసినట్లు వచ్చిన వ్యాఖ్యల వెనుక ప్రధాని మోదీ, అమిత్ షా ఉన్నారని ఆరోపించారు. NEET పరీక్ష, నిరుద్యోగం, ద్రవ్యోల్బణంపై రాహుల్ చర్చకు సవాలు విసిరినా, మోదీ పాల్గొనలేదని చెప్పారు. ముంబైలో శివసేన నాయకుడు ఆనంద్ దూబే కూడా ఖర్గే వ్యాఖ్యలపై స్పందించారు. దీపావళిలో కొందరికి ఈద్ కనిపిస్తే, మరికొందరికి ఈద్‌లో దీపావళి కనిపిస్తోందని అన్నారు. దీపావళి శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చిన ప్రతీక అని, దానిని దీపావళిగానే ఉంచాలని పేర్కొన్నారు.

రాజాజ్ఞపై ప్రతిష్ఠంభన

మలేషియాలో నజీబ్ రజాక్‌ను ఆగస్టు 2028 వరకు ఇంటి నిర్బంధంలో ఉంచే ప్రతిపాదిత బదిలీ నిలిచిపోయింది. శుక్రవారం కజాంగ్ జైలు నుంచి కౌలాలంపూర్ ఇంటికి తరలించాల్సి ఉండగా, ఆయన పార్టీ ఉమ్నో 50 మిలియన్ రింగిట్ జరిమానా చెల్లించింది. అయితే అటార్నీ జనరల్ చాంబర్స్ జోక్యంతో ఆ ప్రక్రియ ఆగింది. సెప్టెంబరు 18న జారీ చేసిన రాజ క్షమాభిక్షలోని షరతులు నెరవేరాయని రాజు సుల్తాన్ ఇబ్రాహిం శనివారం స్పష్టం చేశారు. హైకోర్టు ఉత్తర్వును భిన్నంగా అర్థం చేసుకుంటున్నారని, నజీబ్‌పై ఉన్న మరో 15 ఏళ్ల శిక్షపై ప్రభావం ఏమిటో తేలాల్సి ఉందని చాంబర్స్ తెలిపింది. రాజభవనం ప్రకారం, షరతులతో కూడిన క్షమాభిక్షపై వాదనలు చేయడం రాజాజ్ఞను ధిక్కరించడమే. న్యాయవ్యవస్థ నుంచి స్పష్టత అవసరమని చాంబర్స్ చెప్పగా, న్యాయవాదులు దీనిని రాజ్యాంగ సంక్షోభంగా పరిగణించడంలో విభేదించారు. నజీబ్ 2022 ఆగస్టు నుంచి జైలులో ఉన్నారు. ఎస్ఆర్‌సీ ఇంటర్నేషనల్ నుంచి 42 మిలియన్ రింగిట్ (అమెరికా $10.34 మిలియన్) దుర్వినియోగం చేసిన కేసులో ఆయన దోషిగా తేలారు. అధికార దుర్వినియోగం, మనీలాండరింగ్‌కు సంబంధించిన మరో 15 ఏళ్ల శిక్ష డిసెంబరు 2025లో విధించారు. ఆ తీర్పుపై నజీబ్ అప్పీల్ చేస్తున్నారు. హైకోర్టు ఉత్తర్వులో తప్పులున్నాయని అటార్నీ జనరల్ మొహ్డ్ దుసుకి మొఖ్తార్ చెప్పారు.

వాణిజ్యం నిలిచింది

భారత్-పాకిస్థాన్ రాజకీయ ఉద్రిక్తతల మూల్యం ప్రజలు, వ్యాపారులు, ఆర్థిక వ్యవస్థ చెల్లిస్తున్నాయి. పాకిస్థాన్ గగనతలం మూసివేయడంతో ఎయిర్ ఇండియా విమాన మార్గాలు, నెట్‌వర్క్ ప్రణాళికలను మార్చాల్సి వస్తోందని సంస్థ సీఈఓ టెపోల్డే తెలిపారు. పాకిస్థాన్ పాక్-భారత్ బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు నూర్ మొహమ్మద్ కసూరీ, భారత్‌తో వాణిజ్యం నిలిచిపోవడంతో తన దేశానికి సుమారు 40 బిలియన్ డాలర్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. వాణిజ్యాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరారు. 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత పెరిగి వాణిజ్య సంబంధాలు ఆగిపోయాయి. ముడిసరుకు, అవసరమైన వస్తువుల కోసం పాకిస్థాన్ వ్యాపారులు బ్రెజిల్, చైనా, ఈజిప్ట్, అమెరికా వంటి దూర దేశాలపై ఆధారపడటంతో రవాణా వ్యయం, సరఫరా సమయం పెరిగాయి. భారత్ నుంచి ముడిసరుకు సరఫరా పునరుద్ధరిస్తే పాకిస్థాన్ ఔషధ పరిశ్రమ ఏటా రెండు నుంచి మూడు బిలియన్ డాలర్లు ఆదా చేయగలదని కసూరీ తెలిపారు. పత్తి, చక్కెర, ఆహార పదార్థాలు, సిమెంట్, పెట్రోలియం ఉత్పత్తులు, లోహాలు, కూరగాయలు, భారీ యంత్రాల విషయంలో భారత భౌగోళిక సమీపం ప్రయోజనకరమని ఆయన అన్నారు.

గూఢచర్య ఆరోపణలను చైనా పత్రిక ఖండించింది



చైనాకు చెందిన ప్రభుత్వ పత్రిక గ్లోబల్ టైమ్స్, ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ వ్యవహారాన్ని చైనా గూఢచర్యంతో ముడిపెట్టడాన్ని సోమవారం తిరస్కరించింది. అమెరికా మీడియా ప్రచారం నిరాధారమైన గూఢచారి కథనాన్ని వ్యాప్తి చేస్తోందని ఆరోపించింది. అమెరికా, చైనా సంబంధాలు మెరుగుపడే సూచనలు కనిపించినప్పుడల్లా ఇలాంటి ప్రచారాలు తెరపైకి వస్తాయని పత్రిక పేర్కొంది. హువాంగ్ వ్యక్తిగత ప్రవర్తనతో చైనాకు సంబంధం ఉందన్న సూచనలను గ్లోబల్ టైమ్స్ కొట్టిపారేసింది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ కూడా హువాంగ్‌పై చైనా గూఢచర్యం చేసిందన్న ఆరోపణలను నిరాధారమైనవిగా అభివర్ణించారు. ఈ అంశంపై గతంలోనే స్పందించామని, చైనా గూఢచారి అనే కథనం పూర్తిగా అపనింద, దుష్ప్రచారమని ఆయన అన్నారు. అమెరికా మీడియా ఒక ప్రముఖ కార్పొరేట్ అధిపతి, వివాహేతర సంబంధం, విదేశీ గూఢచారి ఆరోపణలను కలిపి సంచలనాత్మక ప్రచారం చేసిందని గ్లోబల్ టైమ్స్ విమర్శించింది. హువాంగ్ సంబంధాన్ని అంగీకరించడాన్నే ప్రభుత్వ అధ్వర్యంలోని గూఢచర్యానికి ఆధారంగా చూపిందని తెలిపింది. న్యూయార్క్ టైమ్స్ కొన్ని రోజుల క్రితం ప్రచురించిన ఊహాగానాల కథనం నుంచి ఈ ప్రచారం మొదలైందని పత్రిక పేర్కొంది. హువాంగ్‌తో సంబంధం ఉన్న మహిళను చైనా గూఢచారిగా ఆ కథనం పేర్కొన్నదని తెలిపింది. ఆసియా లక్షణాలు ఉన్న మహిళ ఫొటోలు, చైనాపై వాణిజ్య ఆంక్షలు సడలించేందుకు ఎన్విడియా గత ప్రయత్నాలు, అజ్ఞాత సమాచారం ఆధారంగానే ఆరోపణలు రూపొందించారని విమర్శించింది. 2023 చైనా బెలూన్ వివాదం దౌత్య ప్రతిష్ఠంభనకు దారితీసినట్లు పేర్కొంటూ గ్లోబల్ టైమ్స్ పోలిక తెచ్చింది. ప్రస్తుత విషయం అమెరికా సంస్థకు, హువాంగ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అంతర్గత వ్యవహారమేనని తెలిపింది. చైనా వ్యతిరేక ప్రచారం సాధారణ సాంకేతిక, వాణిజ్య మార్పిడులను దెబ్బతీసి ఇరుపక్షాల ప్రయోజనాలకు నష్టం కలిగించవచ్చని హెచ్చరించింది. ఎన్విడియా డైరెక్టర్ల బోర్డు ఆదివారం హువాంగ్‌పై దర్యాప్తు ప్రారంభించింది.

ట్రంప్ ఇరాన్‌పై మళ్లీ దాడి అవకాశాన్ని తెరిచారు



ఇరాన్‌తో చర్చలు ముందుకు సాగితే అమెరికా మళ్లీ యుద్ధంలోకి వెళ్లాల్సిన అవసరం చాలా తక్కువగా ఉంటుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అయితే ఇరాన్ బలమైన ఒప్పందానికి సిద్ధమవుతుందా లేదా అన్నదానిపైనే తుది నిర్ణయం ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ట్రంప్ ఈ వ్యాఖ్యలను 8 నవంబర్‌న సిఎన్ఎన్‌తో ఫోన్‌లో మాట్లాడినప్పుడు చేశారు. చర్చల ద్వారా వివాదాన్ని పరిష్కరించాలనే ఆశను ఆయన వ్యక్తం చేసినప్పటికీ, అవసరమైతే మళ్లీ దాడి చేసే అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయలేదు. అమెరికా-ఇరాన్ చర్చల్లో అణు కార్యక్రమం, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం ప్రధాన అంశాలుగా ఉన్నాయి. చర్చల పురోగతిపైనే తదుపరి నిర్ణయం ఆధారపడి ఉంటుందని ట్రంప్ తెలిపారు. అణ్వాయుధాలను ఇరాన్ సంపాదించకుండా అమెరికా అడ్డుకుంటుందని కూడా చెప్పారు. సంభాషణలతోపాటు సైనిక ఒత్తిడిని కొనసాగించే మార్గాన్ని అమెరికా తెరిచి ఉంచింది. ఈ ప్రాంతంలో అమెరికా సైన్యం పూర్తిగా సిద్ధంగా ఉందని ట్రంప్ అన్నారు. ఇరాన్‌లోని 38 పంతెనలతోపాటు పలు కీలక మౌలిక వసతులను ఒక గంటలో ధ్వంసం చేయగల లక్ష్యాలుగా గుర్తించామని చెప్పారు. అయితే ఇరాన్ మౌలిక వసతులను నాశనం చేయాలని తాను కోరుకోవడం లేదని ట్రంప్ పేర్కొన్నారు. వాటిని తిరిగి నిర్మించడానికి సుమారు 10 సంవత్సరాలు పట్టవచ్చని అన్నారు. ఇరాన్‌కు సైనికంగా ఇప్పటికే గణనీయమైన నష్టం కలిగించామని కూడా ఆయన పేర్కొన్నారు. ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్‌కు చెందిన రిపబ్లికన్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 3 నవంబర్ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ బడీలో విజయం సాధించి ప్రతినిధుల సభ, సెనేట్ రెండింటిలోనూ మెజారిటీ పొందింది. దీంతో కాంగ్రెస్‌పై రిపబ్లికన్ నియంత్రణ ముగిసింది. రెండు సభల్లో మెజారిటీతో డెమోక్రాట్లకు ట్రంప్ ప్రభుత్వ నిర్ణయాలపై ప్రశ్నలు పెంచే అవకాశం వచ్చింది.

ఎస్ఓఎం ఎన్నికల్లో ఉషా విఫలం, సైనా ఎన్నిక

సైనాకు ఎస్ఓఎం చోటు



న్యూస్ ప్రతినిధి ప. టి. ఉషా నవంబర్ 9, 2026న జరిగిన వివాదాస్పద ఎన్నికలో స్పోర్ట్స్‌పర్సన్స్ ఆఫ్ మెరిట్ (ఎస్ఓఎం)గా ఎన్నిక కాలేదు. ఆరుగురు అభ్యర్థుల్లో నలుగురు మహిళా ఎస్ఓఎంలలో మాజీ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ చోటు దక్కించుకున్నారు. అంజు బాబీ జార్జ్, మాజీ ఆర్చర్ దోలా బెనర్జీ, మాజీ భారత మహిళల హాకీ కెప్టెన్ రానీ రాంపాల్ కూడా ఎన్నికయ్యారు. ఎస్ఓఎంల ఎన్నికల జాబితాలో 40 మంది పురుషులు, 40 మంది మహిళలు ఉన్నారు. అందులో 40 మంది పురుషులు, 40 మంది మహిళలు ఉన్నారు. ఈ జాబితా నుంచి నలుగురు మహిళా ప్రతినిధులను ఎన్నుకున్నారు. నవంబర్ 7, 2026న గగన్ నారంగ్, విజేందర్ సింగ్, యోగేశ్వర్ దత్, కమలేష్ మెహతా పోటీ లేకుండా పురుష ఎస్ఓఎంలుగా ఎన్నికయ్యారు. ఉషా ఫిర్యాదుతో ఎన్నికల ప్రక్రియపై వివాదం మరింత ముందుకొచ్చింది. దోలా బెనర్జీ పేరుతో ఉన్న వాట్సాప్ ఖాతా నుంచి 'న్యూ భారత్ ప్యానెల్'కు మద్దతు ఇవ్వాలని, నలుగురు అభ్యర్థులకు ఓటు వేయాలని సందేశం పంపడం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన అని ఉషా ఎన్నికల అధికారి సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు ఫిర్యాదు చేశారు. కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణ పతక విజేత సతీశ్ శివలింగం కూడా ఎన్నికల అధికారి సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు ఫిర్యాదు చేశారు.

భవన తనిఖీలను ప్రభుత్వం పరిశీలిస్తోంది

ఇండోనేసియా అధ్యక్ష భవనంలో రహస్య వినికిడి పరికరాల కోసం తనిఖీలు చేపట్టడాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రభుత్వ నిఘా పరికరాలపై నియంత్రణను కఠినతరం చేయనున్నట్లు మంత్రి యుసిల్ ఇహ్జా మహేంద్ర తెలిపారు. అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, ఉన్నతాధికారుల ఫోన్లను అక్రమంగా పర్యవేక్షించినట్లు బయటపడటంతో ఈ చర్యలు తెరపైకి వచ్చాయి. వినికిడి కుంభకోణంలో నలుగురు సీనియర్ పోలీసు అధికారులు అరెస్టయ్యారు. వారిలో మాజీ జాతీయ పోలీసు అధిపతి లిస్త్యో సిగిట్ ప్రబోవో కూడా ఉన్నారు. ఆయనను ఇటీవల అధ్యక్షుడి చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించినా, అరెస్టు తరువాత గత వారం ఆ పదవి నుంచి తొలగించారు. లిస్త్యోకు అధ్యక్షుడితో సంబంధం లేదని అధికారులు తెలిపారు. ఈ వ్యవహారం రాజద్రోహానికి సంకేతమని ప్రభుత్వం గతంలో పేర్కొంది. దర్యాప్తు కొనసాగుతుండగా, అధికారిక అభియోగాలు ఇంకా నమోదు కాలేదు. ప్రబోవో పదవీ బాధ్యతలు చేపట్టిన 2024 చివరి నుంచి నిఘా కొనసాగినట్లు అధికారులు చెబుతున్నారు. పరికరాలు ఎక్కడ ఉన్నాయో స్పష్టమైనట్లు ఆయన తెలిపారు.

నగర విలేఖరి | అరబ్ కూటముల అనధికారిక మద్దతుతో ఐసెన్‌కోట్‌కు 67 స్థానాలు

ఐసెన్‌కోట్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం ఏర్పాటు అవకాశం



ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐసాక్ హెర్జాగ్ యెష్ అటీయిడ్ కూటమి నాయకుడు గాడి ఐసెన్‌కోట్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి 28 రోజుల గడువు ఇస్తూ అధికారిక ఆదేశం జారీ చేశారు. ఇజ్రాయెల్ ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ రాక ఏర్పడిన రాజకీయ అనిశ్చితికి ఇది కీలక మలుపు. ఐసెన్‌కోట్‌కు 28 రోజుల గడువు ఇచ్చారు. ఇజ్రాయెల్ నెసెట్‌లో 120 స్థానాలున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి 61 స్థానాల మెజారిటీ అవసరం. తొలి లెక్కల్లో బెంజమిన్ నెతన్యాహు 53 స్థానాలతో ముందుండగా, యెష్ అతిఇద్ కూటమి నాయకుడు ఐసెన్‌కోట్ 48 స్థానాలు సాధించారు. అరబ్ నేతృత్వంలోని కూటములు 19 స్థానాలతో నిర్ణాయకంగా మారాయి. నెతన్యాహుకు మద్దతిచ్చిన యూదు మిత్రపక్షాలతోపాటు అరబ్ కూటములు ఐసెన్‌కోట్‌కు మద్దతు ప్రకటించడంతో ఆయనకు 67 స్థానాల మద్దతు లభించింది. అయితే ఆ మద్దతు ప్రస్తుతానికి అనధికారికమే. అరబ్ పక్షాలు ప్రభుత్వంలో చేరకుండా బయట నుంచి మద్దతిస్తామని తెలిపాయి. అధికారాన్ని కోల్పోయే దశలో ఉన్న నెతన్యాహు, ఆయన లికుడ్ పార్టీ, మాజీ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్‌కు చెందిన రెలిజియస్ జియోనిజం పార్టీని తన ప్రభుత్వంలో చేర్చుకునేందుకు ఐసెన్‌కోట్ ఆహ్వానించారు. తాను ప్రధానిగా ఉన్నప్పుడే ఆ అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. లికుడ్, రెలిజియస్ జియోనిజం పార్టీలు ఐక్యత అవసరమని భావిస్తే తన నాయకత్వంలోని ప్రభుత్వం, తాను ప్రతిపాదించిన సూత్రాలకు మద్దతివ్వడానికి కారణం లేదని ఐసెన్‌కోట్ అన్నారు. ఈ కూటములకు తన ద్వారం తెరిచి ఉందని ప్రకటించారు. ఐసెన్‌కోట్‌కు లభించిన 67 ఓట్ల మద్దతు అధికారిక మెజారిటీ కాదు. రామ్ నుంచి 7 ఓట్లు, జాయింట్ లిస్ట్ నుంచి 12 ఓట్లు, యునైటెడ్ తోరా జుడాయిజం నుంచి 7 ఓట్లు లభించాయి. ఐసెన్‌కోట్ 28 రోజుల్లో మెజారిటీని అధికారికంగా నిరూపించాలి. విఫలమైతే అధ్యక్షుడి విచక్షణతో మరో 14 రోజుల గడువు లభించవచ్చు. తరువాత నెసెట్ ముందు మంత్రివర్గం, విధాన మార్గదర్శకాలు, కూటమి ఒప్పందాలను ఉంచాలి.

వుదయం

ప్రజావాణిలో అందిన 19 అర్జీలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలి



ములుగు, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): ములుగులో నవంబర్ 9న నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల అర్జీలను పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు హాజరై తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. అదనపు కలెక్టర్లు అర్జీదారుల సమస్యలను విని, దరఖాస్తులను పరిశీలించారు. ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు సూచించారు. సంబంధిత శాఖలవారీగా అర్జీలను పరిశీలించి, క్షేత్రస్థాయి విచారణ అవసరమైన అంశాల్లో తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని, చేపట్టిన చర్యల వివరాలను అర్జీదారులకు తెలియజేయాలని అదనపు కలెక్టర్లు సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులపై శాఖలు సమన్వయంతో స్పందించాల్సిన అవసరాన్ని వారి ఆదేశాలు స్పష్టం చేశాయి. ప్రజావాణిలో మొత్తం 19 అర్జీలు అందాయి. వాటిలో భూ సమస్యలకు సంబంధించినవి 10, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించినవి 2, పింఛన్లకు సంబంధించినవి 2 ఉన్నాయి. ఉద్యోగానికి సంబంధించిన ఒక అర్జీ, ఇతర సమస్యలపై 4 అర్జీలు నమోదయ్యాయి. భూ సమస్యల అర్జీలే అత్యధికంగా ఉన్నాయి. ఇళ్ల కేటాయింపు, పింఛన్లు, ఉద్యోగం, ఇతర సమస్యలకు సంబంధించిన వినతులు కూడా ప్రజావాణికి వచ్చాయి. ప్రతి అర్జీని సంబంధిత శాఖ పరిధిలో పరిశీలించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. అర్జీలపై క్షేత్రస్థాయి విచారణ అవసరమైతే తగిన చర్యలు తీసుకుని, వాటి వివరాలను సంబంధిత అర్జీదారులకు తెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్లు ఆదేశించారు.

ప్రజావాణి అర్జీలను పెండింగ్ లేకుండా సత్వరం పరిష్కరించాలి

● రెవెన్యూ శాఖకు 27 అర్జీలు వచ్చాయి



యాదాద్రి భువనగిరి జిల్లా వుదయం ప్రతినిధి. 9 నవంబర్

యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో 9 నవంబర్ 2026న జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి 49 అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారం చూపాలని సూచించారు. దరఖాస్తులపై కార్యాలయ స్థాయిలోనే నిర్ణయం తీసుకోకుండా, అవసరమైన పరిశీలనను సంబంధిత ప్రాంతాల్లో నిర్వహించాలని ఆదేశించారు. స్వీకరించిన అర్జీల్లో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 27 ఉన్నాయి. సర్వే ల్యాండ్స్ శాఖకు 4, పంచాయతీరాజ్ శాఖకు 3, ఇరిగేషన్ శాఖకు 3, మున్సిపాలిటీకి 3 అర్జీలు వచ్చాయి. మండల పరిషత్‌కు సంబంధించినవి 2గా నమోదయ్యాయి. గ్రామీణాభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పన, మైన్స్, విద్య, ట్రాన్స్‌పోర్ట్, పంచాయతీ శాఖలకు ఒక్కో అర్జీ చొప్పున వచ్చినట్లు అధికారులు తెలిపారు. శాఖలవారీగా నమోదైన వివరాలతో దరఖాస్తుల పరిష్కార బాధ్యతలు స్పష్టమయ్యాయి. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలని కలెక్టర్ మరోసారి ఆదేశించారు.

ప్రజావాణి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం

◆ 56 దరఖాస్తులు స్వీకరించి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశం



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 9. వరంగల్‌లో నవంబర్ 9న నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా సత్వరమే పరిష్కరించాలని సూచించారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమానికి ప్రజల నుంచి మొత్తం 56 దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి అర్జీని పెండింగ్‌లో ఉంచకుండా బాధ్యతాయుతంగా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అందిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు 22, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 8, డీఆర్డీఏకు 4 చొప్పున ఉన్నాయి. గృహ నిర్మాణ శాఖకు 3, ఎంజీఎంకు 3 దరఖాస్తులు అందాయి. ఇతర శాఖలకు సంబంధించిన 16 దరఖాస్తులు నమోదయ్యాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎల్. కిషోర్ కుమార్, వై.వి.

ప్రజావాణి అర్జీలను 20లోగా పరిష్కరించాలి

ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్ 09: కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రజల అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి జిల్లా అధికారులు, ప్రజలు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ పంట రుణాల వడ్డీ మాఫీ చేసి రెన్యువల్ చేయాలని కోరారు. ఎల్నినో నేపథ్యంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని ఆయన దరఖాస్తులో పేర్కొన్నారు. పత్తి, మిర్చి పంటలకు ఎకరానికి 50 వేల రూపాయలు, వరికి 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం కోరింది. పంటల బీమా అమలు చేయడంతోపాటు కూరగాయలు, పండ్ల తోటలను కోతుల బెడద నుంచి రక్షించాలని విజ్ఞప్తి చేసింది. వ్యవసాయ అధికారికి రాసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బోనకల్ మండలం మోటమర్రి సర్పంచ్ ఎం. సురేష్ ఇసుక క్వారీ నుంచి ఇసుక రవాణాకు అధికారిక అనుమతి ఇవ్వాలని



కోరారు. మైన్స్ అధికారికి రాసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెనుబల్లి మండలం కొంప్రపాడు జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలకు హిందీ ఉపాధ్యాయుడిని కేటాయించాలని గ్రామ పెద్దలు దరఖాస్తు సమర్పించారు. జిల్లా విద్యాశాఖ అధికారికి రాసి సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. జిఓ 59 దరఖాస్తుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణను నవంబర్ 20లోగా పూర్తిచేయాలని, భూమి విస్తీర్ణం, హద్దులు, స్వభావాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యమైతే అధికారులపై చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ హెచ్చరిక

మిగిలిన 15 దరఖాస్తులు వివిధ శాఖలకు చెందినవని, మొత్తం 56 దరఖాస్తులను శాఖల వారీగా పంపామని అదనపు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట, నవంబర్ 9 వుదయం ప్రతినిధి సూర్యాపేటలో నవంబర్ 9న జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన 56 దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ప్రతి సోమవారం జరిగే కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయి దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. పోర్టల్‌లో పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, కొత్తగా వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని బి. హరిసింగ్ కోరారు. ప్రతి అధికారి తన లాగిన్‌లోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే



పరిష్కరించాలి, లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణికి అన్ని శాఖల మండల అధికారులు హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భూ, రెవెన్యూ సమస్యలపై 24 దరఖాస్తులు వచ్చాయి. డిపిఓకు 4, పిడి హౌజింగ్‌కు 2, డిడబ్ల్యుఓకు 3, డిఇఓకు 4, డిఎంహెచ్ఓకు 2, డిఆర్డిఓకు 2 దరఖాస్తులు అందాయి.

కలెక్టర్ తనిఖీతో అర్హుల పెన్షన్లపై దృష్టి



మహబూబాబాద్, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): మహబూబాబాద్‌లో చేయూత పెన్షన్ల పరిశీలనను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్హులైన ప్రతి వ్యక్తికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ పట్టణ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన తనిఖీలో ధ్రువపత్రాల పరిశీలనను కలెక్టర్ పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చేయూత పథకానికి నిజమైన అర్హులను గుర్తించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు.

ముసాయిదా జాబితాలో పేరులేని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం

> అర్హులు ఫారం సమర్పించాలి

జనగామ, నవంబర్ 09 వుదయం ప్రతినిధి): జనగామలో నవంబర్ 09న అర్హత ఉన్నప్పటికీ ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని వారికి భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ 2026లో గైర్హాజరు, వలస, మరణం లేదా డూప్లికేట్‌గా గుర్తించిన ఓటర్లలో అర్హులైనవారికి ఈ అవకాశం వర్తిస్తుంది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు. సంబంధిత ఓటర్లు తమ వివరాలతో కూడిన ఎలక్ట్రోరల్ ఫారాలను మళ్లీ పూరించి, సంబంధిత బీఎల్ఓకు సమర్పించాలని ఆయన సూచించారు. గైర్హాజరు, వలస, మరణం లేదా డూప్లికేట్‌గా గుర్తించినప్పటికీ ఎలక్ట్రోరల్ ఫారాలు అందని ఓటర్ల బూత్‌వారీ జాబితాలను మళ్లీ ప్రదర్శించనున్నారు. పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన



బహిరంగ ప్రదేశాల్లో ఈ జాబితాలు అందుబాటులో ఉంటాయి. ఓటరు నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉన్నట్లయితే, గతంలో ఫారం సమర్పించకపోవడానికి కారణాలను పేర్కొనాలి. నిర్దేశిత అనుబంధంబ్ ప్రకటనతోపాటు పూర్తి చేసి సంతకం చేసిన ఫారాన్ని సంబంధిత ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లేదా బీఎల్ఓకు అందజేయవచ్చు. ఫారాన్ని ఓటరు స్వయంగా సమర్పించవచ్చు. కుటుంబంలోని వయోజన సభ్యుడి ద్వారా కూడా దాన్ని అందజేసే అవకాశం ఉంది. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం పేర్కొంది. అదే సమయంలో డూప్లికేట్ ఓటరు నమోదు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

హనుమకొండ ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారానికి వేగం పెంచాలి

> మొత్తం 84 అర్జీలు అందాయి

హనుమకొండ, నవంబర్ 09 (వుదయం జిల్లా ప్రతినిధి):

హనుమకొండలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. అర్జీలు పెండింగ్‌లో ఉండకుండా వేగంగా పరిష్కరించాలని ఎన్. రవి అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ ప్రజావాణికి 39 అర్జీలు అందాయి. ఆర్డీవో కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమాలకు 6 అర్జీలు రాగా, ఎంపీడీవో కార్యాలయాల ప్రజావాణికి 39 అర్జీలు వచ్చాయి. మూడు విభాగాల కార్యక్రమాల్లో మొత్తం 84 అర్జీలు అందాయి. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని పరిశీలించి, సమస్య పరిష్కారానికి తక్షణ



చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారమేనని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో మేన శ్రీను, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారుల సమన్వయంతో అర్జీల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలను స్వీకరించిన అధికారులు వాటి పరిష్కారంపై చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు.

పశుపోషకులకు 2.95 కోట్ల బహుమతి మొత్తాన్ని యాదవ్ బదిలీ చేశారు



భోపాల్‌లో ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ గోపాలకృష్ణ గ్రామ అవార్డు పథకం కింద ఎంపికైన 466 మంది పశుపోషకులకు 2.95 కోట్ల బహుమతి మొత్తాన్ని బదిలీ చేశారు. నవంబర్ 9న రవీంద్ర భవన్‌లో జరిగిన గోవర్ధన పూజ, పశుపోషకుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పథకం కింద మొదటి బహుమతిగా 1 లక్ష, రెండో బహుమతిగా రూ.50,000, మూడో బహుమతిగా రూ.25,000 చొప్పున అందించారు. అక్టోబర్ 27 నుంచి 31 వరకు రాష్ట్రంలోని 208గా గుర్తించిన బృందావన్ గ్రామాల్లో నిర్వహించిన పాల ఉత్పత్తి పోటీ ద్వారా విజేతలను ఎంపిక చేశారు.

పెండింగ్ ప్రజావాణి ఫిర్యాదుల్లో 75 శాతం వచ్చే వారంలో పరిష్కరించాలని కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశం



నల్గొండ వుదయం నల్గొండ జిల్లాలో ప్రజావాణి పెండింగ్ ఫిర్యాదుల్లో వచ్చే వారం నాటికి 75 శాతం పరిష్కరించాలని కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించిన ఆయన, అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 301 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. వచ్చే వారంలోగా 200 ఫిర్యాదులు, ఆ తర్వాతి వారానికి మిగిలిన 100 ఫిర్యాదులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న 149 ఫిర్యాదులపై సంబంధిత శాఖలు, సెక్షన్ సూపరింటెండెంట్లతో ప్రత్యేక సమీక్ష జరిపి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని, మరుగుదొడ్ల నిర్వహణ, భోజన నాణ్యత, పరిసరాల పరిశుభ్రతపై ఈ నెల ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులందరికీ ఈ నెలాఖరులోగా ఆధార్ కార్డుల జారీ పూర్తి చేయాలని, బడి మానేసిన పిల్లలను తిరిగి చేర్పించాలని సూచించారు. ఎల్నినో ప్రభావంతో తాగునీటి సరఫరాకు అంతరాయం రాకుండా పైపులైన్ల నిర్వహణ, చిన్న మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తాగునీటి ప్రాధాన్యత, వర్షపు నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద మంజూరైన పనులను క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రారంభించిన చేయూత పింఛన్లను అర్హులైన వారికే నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలని, అనర్హులకు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జాతోతు హుస్సేన్ ఈ నెల 12న జిల్లా పర్యటనకు రానున్నందున, అభివృద్ధి, సంక్షేమ పథకాల నివేదికలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ప్రతి నెల 5వ తేదీలోగా జిల్లా అధికారుల పర్యటనల డైరీ సమర్పించాలని, వార్తాపత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై వివరణతో పాటు చర్యల నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓ మోతీలాల్‌ను ఆదేశించారు.

అంబేద్కర్ నగర్ కార్యదర్శికి చుంచుపల్లి ఎంపీడీవో షోకాజ్ నోటీసులు

> తదుపరి చర్యలు: వివరణ, కథనంలోని అంశాల పరిశీలన తర్వాత నిర్ణయం

> ఎంపీడీవో ఆదేశం: విధి సమయంలో కార్యాలయంలో అందుబాటులో ఉండాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేసి కార్యదర్శి విధులకు దూరంగా ఉంటున్నారన్న కథనంపై అధికారులు నవంబర్ 09న స్పందించారు. సంబంధిత కార్యదర్శికి చుంచుపల్లి ఎంపీడీవో సుభాషిణి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. నోటీసులకు నిర్ణీత గడువులోగా కార్యదర్శి వివరణ ఇవ్వాల్సి ఉంటుందని సుభాషిణి తెలిపారు. కార్యదర్శి సమర్పించే వివరణతోపాటు కథనంలో ప్రస్తావించిన అంశాలను పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. చుంచుపల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు విధి సమయంలో కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఎంపీడీవో ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలను సకాలంలో అందించేందుకు కార్యదర్శులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. విధి వేళల్లో కార్యాలయాలకు తాళాలు వేసి వ్యక్తిగత పనుల కోసం బయటకు వెళ్లడం తగదని సుభాషిణి స్పష్టం చేశారు.

దీపావళి తర్వాత పెరిగిన ఏక్యూఐని రాత్రికే తగ్గించిన ఇండోర్ శుభ్రత బృందాలు



ఇండోర్‌లో బాణసంచా పొగ, తేమ కారణంగా దీపావళి తర్వాత కొంతసేపు ఏక్యూఐ పెరిగిందని మేయర్ పుష్యమిత్ర భార్గవ్ తెలిపారు. నగరపాలక సంస్థ బృందం, వాటర్ క్యానన్లు, పారిశుధ్య కార్మికులు రాత్రికే నగరమంతా శుభ్రం చేయడంతో దుమ్ము, పొగ ప్రభావం తగ్గిందన్నారు. పర్యావరణంపై శ్రద్ధ ఉండాలని, అయితే దీపావళి ఆనందాన్ని ఏక్యూఐతో కొలవకూడదని భార్గవ్ పేర్కొన్నారు. ఒకరోజు ఏక్యూఐ పెరిగినా నగర గుర్తింపుపై ప్రభావం ఉండదన్నారు. ఇండోర్ పరిశుభ్రతతో పాటు గాలి నాణ్యతలోనూ ఎప్పటికీ అగ్రస్థానంలో ఉంటుందని మేయర్ చెప్పారు. దీపావళి ఉత్సవం నగర ఉత్సాహం, ఆనందాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను నవంబర్ 09, 2026న మేయర్ చేశారు.

ప్రజావాణికి 45 ఫిర్యాదులు

కామారెడ్డి, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ ప్రజల నుంచి 45 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆశతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, అధికారులు వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి తీసుకున్న చర్యల వివరాలను

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి



ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, జాప్యం లేకుండా అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఎమ్మెల్యే బోజనం సౌకర్యం



ఆసిఫాబాద్, (వుదయం ప్రతినిధి)

ఆరోగ్య శాఖలో ఎన్‌హెచ్‌ఎం విభాగం Wలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కోవా లక్ష్మి అండగా నిలుస్తున్నారని మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ అన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారంతో 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెకు మద్దతు తెలిపిన ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి సమ్మె చేస్తున్న ఉద్యోగులకు పూర్తి సహకారం అందిస్తున్నారని, ఇందులో భాగంగా ప్రతిరోజూ భోజన సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అహ్మద్, పార్టీ మండల అధ్యక్షుడు జబోరే రవీందర్, నాయకులు సాంగ్డే జీవన్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలపై అలసత్వం వద్దు- అదనపు కలెక్టర్ రాజేశ్వర్ ఆదేశం

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 9:



ప్రజావాణిలో అందిన అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్ స్పష్టం చేశారు. 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి విజ్ఞప్తికి నిబంధనల ప్రకారం తగిన సమాధానం అందించాలని సూచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రుతో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి, భూ సంబంధిత, ఇతర సమస్యలపై జిల్లా స్థాయిలో 11, మండల స్థాయిలో 9 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రజావాణి లాగిన్‌లోని ప్రతిదరఖాస్తును పరిశీలించి నిర్దేశిత సమయంలో సమాధానం పంపాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలను షెడ్యూల్ ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బాలికలు, బాలుర హాస్టళ్లలో మెనూ అమలు, రికార్డుల నిర్వహణ, మౌలిక వసతులపై నిరంతరం తనిఖీలు చేపట్టాలన్నారు. భోజన వసతులపై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో హాస్టళ్లు, ప్రత్యేకకాంప్లెక్స్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీల్లో లోపాలు గుర్తిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో స్రవంతి, డీఆర్డీవో రవీందర్, ఈడీఎస్సీ కార్పొరేషన్ మనోహర్, వివిధ శాఖలజిల్లా, మండలస్థాయి అధికారులు, సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయరాదు:కలెక్టర్

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 9 నవంబర్ 2026



ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణి లాగిన్‌లో నమోదైన ప్రతి దరఖాస్తుకు నిబంధనల ప్రకారం సముచిత సమాధానం అందించాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రత్యేకంగా గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అటల్ పెన్షన్ యోజన అమలులో నిర్మల్ జిల్లాకు ఎక్సలెన్స్ అవార్డు

అటల్ పెన్షన్ యోజన (APY) అమలులో 2025–26 ఆర్థిక సంవత్సరానికి నిర్మల్ జిల్లా 95 శాతం నమోదు లక్ష్యాన్ని సాధించి ఎక్సలెన్స్ అవార్డును దక్కించుకుంది. జిల్లాలో మొత్తం 56,145 మంది ఈ పథకంలో చేరగా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు విశేష కృషి చేశారు.ఈ నెల 6న హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పీఎఫ్ఆర్‌డీఏ సీజీఎం ఆశు తోష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్ అవార్డును అందుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఈ అవార్డును జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎల్‌డీఎం రాంగోపాల్‌ను అభినందించారు. జిల్లాకు ఈ గుర్తింపు రావడానికి కృషి చేసిన బ్యాంకు అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి సంబరాలు....

మంచిర్యాల /రామకృష్ణాపూర్/ నవంబర్ 09 వుదయం ప్రతినిధి

-డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,

పట్టణ అధ్యక్షులు పోడ్నాల శ్రీనివాస్



క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అమరవాది, 9వ వార్డు పాత తిమ్మాపూర్ ప్రాంతాల్లో రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి ప్రత్యేక చొరవతో చెన్నూరు నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో 2,000కు పైగా ఇళ్లు గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. క్యాతనపల్లికి 100 ఇళ్లు మంజూరు కాగా, 25 ఇళ్లు గృహప్రవేశాలకు సిద్ధమవుతున్నాయని, రెండో విడతలో మరో 200కు పైగా ఇళ్లు మంజూరు చేయించేందుకు మంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాముక శిరీష రమేష్, గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మొట్టె సుధాకర్, పల్లె రాజు, బత్తుల వేణు, రాపాక రాజు, నర్ర శ్రీనివాస్, నాగుల రాజ్ కుమార్, బొద్దుల ప్రేమ్ సాగర్, వనం యాదగిరి, మస్కం సంపత్, కనకం వెంకటేశ్వర్లు, రాపాక పోషం, రామ్ సాయి, ఎర్రల శంకర్, మహిళా నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు

-- పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలి

-- జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్..



రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

ప్రజావాణిలో ప్రజల నుంచి అందే సమస్యల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 66 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో 5, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో 2 దరఖాస్తులు అందాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లాలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణిలో మండలాల వారీగా బోయినపల్లిలో 2, ఇల్లంతకుంటలో 5, గంభీరావుపేటలో 5, ముస్తాబాద్‌లో 6, రుద్రంగిలో 1, తంగళ్లపల్లిలో 3, వీర్నపల్లిలో 2, వేములవాడ రూరల్‌లో 2, ఎల్లారెడ్డిపేటలో 1 దరఖాస్తు వచ్చాయి. చందుర్తి, కోనరావుపేట, వేములవాడ అర్బన్ మండలాల్లో ఒక్క దరఖాస్తు కూడా అందలేదు.

ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం: కలెక్టర్

జగిత్యాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)



సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అందిన బాధితురాలు ఫిర్యాదుపై సంబంధిత అధికారులతో విచారణ చేపట్టి క్షేత్ర స్థాయిలో వాస్తవాలను పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న నూకపెల్లి డబుల్ బెడ్ రూమ్ వద్ద జీవనోపాధి కొరకు టేల నడుపుతుంటే కొందరు అడ్డుకుంటున్నారని ఇచ్చిన దరఖాస్తు పరిశీలించి మున్సిపల్ కమిషనర్ను వివరణ కోరగా నూకపెల్లి డబుల్ బెడ్ రూమ్ వద్ద ఎలాంటి షాప్‌లకు టేలలకు అనుమతులు ఇవ్వలేదని తెలియజేశారు. బాధితురాలు ఫిర్యాదుపై పూర్తి వివరాలు సేకరిస్తామని పేర్కొన్నారు. విచారణలో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులపైఅధికారులు నిర్లక్ష్యం వహించకుండా పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తామని తెలిపారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

కరీంనగర్ నవంబర్ 09 (వుదయం ప్రతినిధి):

జిల్లా అధికారులు ప్రతివారం టూర్ డైరీ సమర్పించాలి

19న ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



ప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి, వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అర్జీల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు కచ్చితమైన సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో వస్తున్న ప్రతి అర్జీకి తప్పనిసరిగా రసీదు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్ కోర్టు కేసులను పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. 4,880 అర్జీలకు పరిష్కారం2026 మే నుంచి అక్టోబర్ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 5,943 అర్జీలు స్వీకరించగా, వాటిలో 4,880 అర్జీలను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ కారణాలతో 1,063 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో వెలువడుతున్న ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి ముగిసిన వెంటనే డీపీఆర్వో కార్యాలయం నుంచి మీడియా ప్రతినిధులకు ఫొటోలు సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి నిర్వహణలో పారదర్శకత, అర్జీల పరిష్కారం, మీడియా సమన్వయానికి ప్రాధాన్యం ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా అధికారులు ప్రతివారం టూర్ డైరీ సమర్పించాలి. అన్ని శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ప్రతివారం తమ టు డైరీ జిల్లా రెవెన్యూ అధికారికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాబోయే వారంలో నిర్వహించవలసిన పనులపై అడ్వాన్స్ టూర్ ప్రోగ్రాం డైరీ సిద్ధం చేసుకోవాలని, వారం తర్వాత అధికారుల టూర్ డైరీని సమర్పించాలని తెలిపారు. జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహిస్తామని, క్షేత్రస్థాయి సందర్శనలో అధికారులు ప్రజా అవసరాలను సమస్యలను గుర్తించి జిల్లా యంత్రాంగం నిర్వహించి చర్చించాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోనూ పనులు పూర్తయిన వివిధ భవనాల ప్రారంభోత్సవాలు ఉంటాయని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రారంభోత్సవాలకు సిద్ధమవుతున్న అన్ని భవనాల జాబితాను సంబంధిత మండల అధికారులకు అందజేయాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు తమ మండలాలు గ్రామాల్లో ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం ఐ డి ఓ సి లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 92 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు 19, గృహ నిర్మాణ సంస్థకు 16, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 12 దరఖాస్తులు వచ్చాయి.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి డిఆర్ఓ స్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

జగిత్యాల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి)

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొని లబ్ధిదారు కుటుంబంతో దీపావళి వేడుకలు

గొల్లపల్లిలో శంకరమ్మ నూతన గృహప్రవేశం..

దివ్యాంగులకు స్కూటీల పంపిణీ

పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు అనుగంధుల శంకరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరిండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్‌లు పాల్గొన్నారు. నూతన గృహంలో గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించి శంకరమ్మ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే చిరకాల స్వప్నాన్ని నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు.ధర్మపురి నియోజకవర్గానికి సుమారు 2,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా ఒక్కో ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఈ పథకం అమలు కోసం సుమారు 175 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు పేదల జీవితాల్లో సొంతింటి ద్వారా భద్రత భరోసా ఆత్మ గౌరవం కల్పించడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. దీపావళి పండుగ చీకటిని తొలగించి వెలుగులు నింపినట్లే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద కుటుంబాల జీవితాల్లో సంతోషాన్ని నింపుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొని లబ్ధిదారు కుటుంబంతో కలిసి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.
అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది నిర్మాణానికే వినియోగించుకోవాలని కోరారు.

దివ్యాంగులకు స్కూటీల పంపిణీ

అనంతరం సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు. దివ్యాంగులు స్వయం ఆధారితంగా జీవించడంతో పాటు రోజువారీ ప్రయాణ అవసరాలను సులభంగా నెరవేర్చుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ అధికారి భాస్కర్ జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ ఎంపీడీవో తహసీల్దార్ స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతులతో కలిసి మెగా రైతు మేళాను వీక్షించిన కలెక్టర్



నిజామాబాద్, నవంబర్ 9 :

రైతాంగ శ్రేయస్సును కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం వికారాబాద్ జిల్లా హకీంపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శన కార్యక్రమాన్ని, కొడంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్నలతో నిర్వహించిన ఆత్మీయ సభను నిజామాబాద్ జిల్లాలోని రైతులు వర్చువల్ విధానంలో వీక్షించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో 80 రైతు వేదికలలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు.ఈ సందర్భంగా నవీపేట మండలం జన్నేపల్లి గ్రామంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక రైతులతో కలిసి ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి చేసిన ప్రసంగంతో పాటు రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, ఆధునిక సాగు పద్ధతులు, వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు, రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాలు తదితర అంశాలను రైతులు ఆసక్తితో ఆలకించారు.రైతు మేళాలో వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం, నూతన సాగు విధానాలు, అధిక దిగుబడులు సాధించే పద్ధతులు, పంటల వైవిధ్యీకరణ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ప్రోత్సాహం తదితర అంశాల గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికత, మార్కెటింగ్ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై రైతులు అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల నెలకొని ఉన్న ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా రబీలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం కలిగిన ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. జన్నేపల్లి రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, తహసీల్దార్ వెంకటరమణ, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

VB-G RAM G పథకం పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి

కామారెడ్డి, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):

నవంబర్ 10లోగా నిర్దేశిత పనుల అంచనాలు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



VB–G RAM G పథకం అమలులో భాగంగా జిల్లాలో కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి పనులు కల్పించడంతో పాటు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాల రూపకల్పనను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలను సమీకరించి ఉపాధి పనులు కల్పించేలా ఎంపీడీఓలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కూలీలకు నిరంతరంగా పనులు అందుబాటులో ఉండేలా గ్రామస్థాయిలో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.అన్ని గ్రామ పంచాయతీల్లో మేట్లు, క్షేత్ర సహాయకుల వివరాలను తప్పనిసరిగా గ్రామ పంచాయతీ స్థాయి సిబ్బంది జాబితాలో నమోదు చేయాలని, సంబంధిత మొబైల్ నంబర్ల నమోదును కార్యక్రమ అధికారి ప్రవేశంలోపూర్తిచేయాలని సూచించారు. ఇప్పటికే మొబైల్ నంబర్లు నమోదై, సిబ్బంది వివరాలు నమోదు కాని సందర్భాల్లో ముందుగా పాత నమోదును తొలగించి, సిబ్బంది వివరాలను నమోదు చేసిన అనంతరం తిరిగి మొబైల్ నంబర్ల నమోదును పూర్తి చేయాలని స్పష్టం చేశారు.జిల్లాకు సంబంధించిన 1,800 చిన్న నీటిపారుదల చెరువులు, కాలువల పనుల జాబితా అందుబాటులో ఉందని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలోపరిశీలించి ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా అంచనాలు రూపొందించాలని తెలిపారు.అవసరమైన పరిపాలనా అనుమతులుపొందినవెంటనేపనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే అన్ని ఇందిరమ్మ ఇళ్లు, మ్యాజిక్ సోక్ పిట్స్, మహిళా సంఘాల గ్రామ సమాఖ్య భవనాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన అంచనాలను నవంబర్ 10వ తేదీలోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు.

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్ అవకాశం



నారాయణపేట టౌన్ నవంబర్ 9(వుదయం ప్రతినిధి)

నారాయణపేటలో నవంబర్ 12లోగా పేద, అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ సదుపాయం అందించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఏ రషీద్ తెలిపారు. టీజీపీఎస్సీ గ్రూప్స్‌ఇ, ఐఐ, ఐఐఐ, ఐవీ, పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పరీక్షలకు సిద్ధమవుతున్న ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ వర్గాల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

పెండింగ్ ఫిర్యాదులపై కలెక్టర్ ఆదేశం

నాగర్ కర్నూల్, నవంబర్ 09 (వుదయం బ్యూరో): నాగర్‌కర్నూల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ఆదేశించారు. పరిష్కార సమాచారాన్ని ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా అందించాలని, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, బి. దేవసహాయం ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని హేమంత్ కేశవ్ పాటీల్ తెలిపారు. ఫిర్యాదు తమ శాఖ పరిధిలోకి రాకపోతే సంబంధిత శాఖకు అధికారిక లేఖతో పంపాలని, తమ వద్ద పెండింగ్‌లో ఉంచకుండా బదిలీ చేసి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమస్య పరిష్కారం సాధ్యం కాని పరిస్థితుల్లో కారణాలను స్పష్టంగా వివరించాలని కలెక్టర్ చెప్పారు. నిబంధనల ప్రకారం పరిష్కారం కుదరని విషయాన్ని కూడా ఫిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు. అధికారుల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం, జిల్లా మంత్రి కార్యాలయం నుంచి ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని శాఖల



జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిపై సమ్మకం పెరిగేలా ప్రతి ఫిర్యాదుకు సకాలంలో స్పందించాలని, పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ కోరారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో మొత్తం 23 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. డీఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఐఎంఎస్-ఈఎస్ఐ ఏజెన్సీల ఎంపికపై ఆరోపణలు అవాస్తవమన్న జాయింట్ డైరెక్టర్



సంగారెడ్డి, నవంబర్ 9 (వుదయం):

సంగారెడ్డిలో ఐఎంఎస్-ఈఎస్ఐ శాఖ నియామకాలపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. గౌతమ్ నవంబర్ 6న విడుదల చేసిన ఖండన ప్రకటనలో స్పష్టం చేశారు. ఔట్‌సోర్సింగ్, యాక్టివిటీ ఏజెన్సీల నియామకాలు, రేట్ల నిర్ణయం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరిగాయని తెలిపారు. జీఓఎంఎస్ నంబర్ 4271తోపాటు సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా ఔట్‌సోర్సింగ్ కమిటీ ఏజెన్సీలను ఎంపిక చేసిందని డాక్టర్ గౌతమ్ వెల్లడించారు. ఏజెన్సీల ఎంపిక, కేటాయింపు ప్రక్రియకు ఇదే నిర్ణయాధికార సంస్థగా ఆయన పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో ఏకపక్ష నిర్ణయాలకు, వ్యక్తిగత విచక్షణకు అవకాశం లేదని ఐఎంఎస్ జాయింట్ డైరెక్టర్ తెలిపారు. ఆధారాలు లేని ఆరోపణలు, వాస్తవాలను వక్రీకరించే ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉందని ఖండించారు. ఈ వివరాలను బీసీ నాయకుడు కిషోర్ పెరుమాండ్ల సంగారెడ్డిలో వెల్లడించారు.

ముగ్గురు విద్యార్థులకు రాష్ట్ర ఎంపిక



వుదయం, సిద్దిపేట ప్రతినిధి

సిద్దిపేటలో సోమవారం జిల్లా స్థాయి వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో భాగంగా 'వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 27'ను నిర్వహించారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్, సిద్దిపేట జిల్లా శాఖ ఈ కార్యక్రమాన్ని ఓ.యూ. పీజీ కళాశాలలో నిర్వహించింది. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, దేశాభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులకు 'నషా ముక్త్ యువ - డ్రగ్ ఫ్రీ ఇండియా' అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సామాజిక అంశాలపై తమ అభిప్రాయాలను ప్రసంగాల ద్వారా వెల్లడించారు. మాదకద్రవ్యాల రహిత యువత, మాదకద్రవ్యాల రహిత భారత్ అనే సందేశాన్ని పోటీ అంశంగా తీసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థి దశ నుంచే సమాజం, దేశ పురోగతిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. యూత్ పార్లమెంట్ పోటీలు విద్యార్థుల్లోని నాయకత్వ సామర్థ్యాలను, వక్తృత్వ నైపుణ్యాలను వెలికితీసేందుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. సిద్దిపేటకు చెందిన శ్రీహిత రెడ్డి మొదటి బహుమతి సాధించారు. ఓ.యూ. పీజీ కళాశాలకు చెందిన సాజియా మెహవష్ రెండో స్థానంలో నిలిచారు. అదే కళాశాలకు చెందిన గిరిమల్ల హృలేఖ మూడో బహుమతి పొందారు. జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికతో శ్రీహిత రెడ్డి, సాజియా మెహవష్, గిరిమల్ల హృలేఖ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని ఎం. రంజిత్ రెడ్డి వివరించారు. జిల్లా పోటీల ఫలితాల ఆధారంగా రాష్ట్రస్థాయి దశకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక పూర్తయింది. తదుపరి అవకాశానికి రాష్ట్రస్థాయి పోటీల్లో వారి ప్రదర్శన కీలకం కానుంది. కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ అధికారి జి. కిరణ్ కుమార్, తెలంగాణ విశ్వవిద్యాలయం సిద్దిపేట ప్రొఫెసర్ డాక్టర్ అంజయ్య, సిద్దిపేట న్యాయవాది కె. వినోద్, డాక్టర్ నర్సింలు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపక బృందం, మై భారత్ ప్రతినిధులు, వివిధ కళాశాలల విద్యార్థులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.

వికారాబాద్ జిల్లా పూడూరులో మాజీ ఎమ్మెల్యే అరెస్టు

అంత్యక్రియలకు వెళ్తూ అరెస్టు



వికారాబాద్ జిల్లా పూడూరులో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడి అంత్యక్రియలకు వెళ్తున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. కార్యకర్త అంత్యక్రియలకు వెళ్లనివ్వరా అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రశ్నించారు. కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న నరేందర్ రెడ్డిని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని మహేష్ రెడ్డి అన్నారు. అంత్యక్రియలకు హాజరుకావడానికే అరెస్టు చేయడం ఎక్కడి ప్రజాపాలన అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మహేష్ రెడ్డి విమర్శించారు. కార్యకర్త మృతికి కూడా వెళ్లకుండా అడ్డుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ఓటమి ఖాయమని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. సోమవారం జరిగిన అరెస్టును ఖండిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రైతు పథకాలపై అవగాహన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న అచ్చంపేట రైతు మేళాకు రైతులు భారీగా తరలివెళ్లారు



మరికల్ నవంబర్ 9 (వుదయం ప్రతినిధి) మరికల్ మండల కేంద్రం, వివిధ గ్రామాల నుంచి రైతులు నవంబర్ 9న అచ్చంపేట మెగా రైతు మేళాకు భారీగా తరలివెళ్లారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్న సమావేశానికి రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. మరికల్ మండలం నుంచి దాదాపు 70 బస్సుల్లో రైతులు, మహిళలు ప్రయాణించారు. రైతుల కోసం ప్రత్యేక బస్సులను ఏపీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, వారిని రైతు మేళాకు తరలించారు. రైతు రుణమాఫీతో పాటు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని, అదనంగా బోనస్ మొత్తాలను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని పాల్గొన్న రైతులు తెలిపారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

రైతు మేళా కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల నుంచి వచ్చిన బృందాలతో మేళాకు వెళ్లే బస్సులు నిండిపోయాయి.

నారాయణపేటలో ప్రచారం ప్రారంభం



నారాయణపేట, నవంబర్ 9: (వదయం ప్రతినిధి) నారాయణపేటలో సోమవారం సేవా మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆధ్వర్యంలో 15 రోజుల 'వడ్డీ రహితమే మన సమాజం' అవగాహన ప్రచారం ప్రారంభమైంది. వడ్డీ రహిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించి, పేద, మధ్యతరగతి వ్యాపారులను బలోపేతం చేయడమే కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. నారాయణపేటలోని సేవా కార్యాలయంలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి శాఖ అధ్యక్షుడు ముజాహిద్ సిద్ధిఖీ అధ్యక్షత వహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు షేక్ షుజాత్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణలో వడ్డీ రహిత మైక్రోఫైనాన్స్ సేవలు పదేళ్లుగా కొనసాగుతున్నాయని షేక్ షుజాత్ అలీ తెలిపారు. సంస్థ రాష్ట్రవ్యాప్తంగా 46 ప్రాంతాల్లో చిన్న, మధ్యతరహా వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు అందిస్తోందని చెప్పారు. మత భేదాలు లేకుండా వ్యాపారులను ప్రోత్సహించడం, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటం సంస్థ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ సేవలతో వేలాది మంది వ్యాపారులకు అండ లభిస్తోందని వివరించారు. నారాయణపేట శాఖ నిర్వాహకుడు సయ్యద్ మహబూబ్ అలీ శాఖ పనితీరును వివరించి అతిథులను స్వాగతించారు. కార్యక్రమం ద్వారా సంస్థ అందిస్తున్న వడ్డీ లేని రుణ సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఎంసీ సభ్యులు మన్సూర్ అలీ, హుస్సేన్ పాషా, అర్షద్ ఫైసల్, హసనుద్దీన్ పటేల్ పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



వనపర్తి నవంబర్ 9 (వుదయం ప్రతినిధి)

వనపర్తిలో నవంబర్ 9న నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కూడా పాల్గొన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఎప్పటికప్పుడు పరిష్కరించి, వివరాలను సంబంధిత ఫిర్యాదుదారునికి పంపాలని ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. పరిష్కార సమాచారాన్ని ఆన్‌లైన్‌లోనూ నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఫిర్యాదు అంశం తమ శాఖ పరిధిలో లేకపోతే సంబంధిత శాఖకు లేఖతో పంపాలని సూచించారు. ఏదైనా అంశాన్ని పరిష్కరించలేని పరిస్థితి ఉంటే, పై అధికారులకు నివేదించాలి లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం సాధ్యం కాదో ఫిర్యాదుదారునికి తెలియజేయాలని చెప్పారు. అర్జీలను తమ వద్ద పెండింగ్‌లో ఉంచకూడదని, పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి ద్వారా వచ్చిన పెండింగ్ అర్జీలను కూడా సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నవంబర్ 9న జరిగిన ప్రజావాణికి 18 దరఖాస్తులు వచ్చాయి. ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి 01 దరఖాస్తులు అందాయి.

వాలంటీర్ల వేతనాలు వెంటనే విడుదల చేయాలి



గద్వాల నవంబర్ 09 వుదయం కరస్పాండెంట్

జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా సమన్వయకర్త కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. నవంబర్ 09న జిల్లా కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమంలో విద్యా వాలంటీర్లతో కలిసి అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కురువ పల్లయ్య మాట్లాడుతూ, వివిధ ఎంపీహెచ్ఎస్, జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో వాలంటీర్లుగా పనిచేస్తున్న వారికి 2026 ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు వరుసగా మూడు నెలల వేతనాలు ఇప్పటివరకు అందలేదని తెలిపారు. వేతనాలు రాకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యా వాలంటీర్లు పాఠశాలల్లో విద్యార్థులకు బోధన చేస్తూ తమ బాధ్యతలను నిర్వహిస్తున్నా, చేసిన పనికి వేతనాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని కురువ పల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ చెల్లింపుల జాప్యం వారి ఆర్థిక ఇబ్బందులను మరింత పెంచిందని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని పల్లయ్య కోరారు. మూడు నెలల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు విద్యా వాలంటీర్ల సమస్యపై సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని ఆయన కోరారు. విద్యార్థులకు బోధన అందించడంలో కీలకంగా పనిచేస్తున్న వాలంటీర్ల శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పాండు ఆదేశం: అర్జీల పరిష్కారం వేగవంతం



సంగారెడ్డి, నవంబర్ 9:వుదయం. సంగారెడ్డిలో నవంబర్ 9న నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పాండు ఆదేశించారు. అదనపు కలెక్టర్లు సంగీత, పాండు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినతులు, దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలు సమస్యల పరిష్కారం కోసం సమర్పించే ప్రతి దరఖాస్తుకు ప్రాధాన్యత ఇవ్వాలని పాండు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను కోరారు. ప్రజావాణిలో మొత్తం 32 దరఖాస్తులు అందాయి. సంగారెడ్డి డివిజన్ నుంచి 9, నారాయణఖేడ్ నుంచి 1, జహీరాబాద్ నుంచి 1 దరఖాస్తు వచ్చాయి. సంగారెడ్డి కలెక్టరేట్‌లో 21 దరఖాస్తులు స్వీకరించారు. అందోల్ డివిజన్ నుంచి ఎలాంటి వినతులు అందలేదు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖలు పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాల్సి ఉంది. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు అఖిలేష్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంతకుమారి పాల్గొన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారంపై శాఖల వారీగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

దుద్దెడలో పోచమ్మ బోనాలు



కొండపాక వుదయం దుద్దెడ గ్రామంలో దీపావళి సందర్భంగా పద్మశాలి సామాజిక వర్గం ఆధ్వర్యంలో గ్రామదేవతలకు బోనాల సమర్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముత్యాల పోచమ్మ, దూసకుంట నల్ల పోచమ్మలకు పద్మశాలి మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. శ్రీ మార్కండేయ పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన శోభాయాత్ర వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రథంపై మగ్గం ఏర్పాటు చేసి, చీరను నేస్తూ దుద్దెడ వీధుల గుండా సాగిన ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. మహిళలు మంగళవాయిద్యాలు, దప్పుల మోతల మధ్య అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించారు. పద్మశాలి మహిళలు సంప్రదాయబద్ధంగా నెత్తిన బోనాలు మోసి పోచమ్మ తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. మొక్కులు తీర్చుకున్న భక్తులు యాటలను సమర్పించి నైవేద్యాలు పెట్టారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని పద్మశాలి సామాజిక వర్గం ప్రతి ఏడాది పాటిస్తోంది. కార్యక్రమంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్, శ్రీ మార్కండేయ పద్మశాలి సమాజం అధ్యక్షుడు బొజ్జ నరేందర్, ప్రధాన కార్యదర్శి వైద్యుల రామచంద్రం పాల్గొన్నారు. పాలకమండలి సభ్యులు, ప్రతినిధులు గోనే రమేష్, గోనే శ్రీనివాస్, తాళ్ల రాజేంద్రప్రసాద్, బొజ్జ తిరుపతి, బొజ్జ జగదీశ్వర్, వడ్లకొండ శ్రీహరి, బింగి భాస్కర్, బింగి వేణు, బొజ్జ నారాయణ పాల్గొన్నారు. కుంచం రామచంద్రం, పద్మశాలి కులబంధువులు, ఇతరులు వేడుకల్లో పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి విచారణతో ఫిర్యాదులకు సత్వర పరిష్కారం ఇవ్వాలి

మహబూబ్‌నగర్‌లో 58 వినతుల స్వీకరణ

మహబూబ్‌నగర్ మహబూబ్‌నగర్‌లో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రజల నుంచి 58 వినతులను స్వీకరించారు. ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి కలెక్టర్ అర్జీదారుల సమస్యలను విన్నారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, సమస్యలను పూర్తిగా అర్థం చేసుకొని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వే-రికార్డులు, గృహ నిర్మాణం, రవాణా, పోలీసు తదితర శాఖలకు సంబంధించిన వినతులు కార్యక్రమానికి వచ్చాయి. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో జరిగిన సమన్వయ సమావేశంలో మండల ప్రత్యేక అధికారుల వారపు క్షేత్రస్థాయి పర్యటనలను కలెక్టర్ సమీక్షించారు. ప్రతి అధికారి వారంలో ఒక రోజు గ్రామాల్లో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామపంచాయతీలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పర్యటనల్లో గుర్తించిన సమస్యలను సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత ప్రత్యేక అధికారులదేనని ఖుష్బూ గుప్తా చెప్పారు. పర్యటన వివరాలను టూర్ డైరీలో నమోదు చేసి కలెక్టరేట్ ఏ.ఓ.కు సమర్పించాలని, ఫొటోలు మరియు వివరాలను ప్రతి వారం ప్రత్యేక అధికారుల వాట్సాప్ గ్రూపులో పంచుకోవాలని సూచించారు. పాఠశాలల్లో పారిశుద్ధ్యం, ప్రహరీ గోడలు, ఆటస్థలాలు, అంగన్‌వాడీ సమస్యలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీరు, విద్యుత్ పొదుపుపై శ్రద్ధ పెట్టాలని, గ్రామాల్లో నీటి లీకేజీలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, విద్యుత్ వృథాను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పగటిపూట వీధి దీపాలు వెలుగుతున్న ఫిర్యాదులపై ఆటోమేటిక్ స్విచ్‌లు పనిచేయకపోతే మాన్యువల్ విధానంలో నిర్వహించాలని కమిషనర్‌కు సూచించారు. ఉపాధి హామీ పనులను స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంపిక చేయాలని, సబ్సిడీ విత్తనాల పంపిణీపై రైతులకు విస్తృత ప్రచారం కల్పించి ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు.





కోహీర్ మండల వార్డు మెంబర్స్ ఫోరమ్ నూతన కమిటీ ఏర్పాటు

- అధ్యక్షుడిగా పి. రామరాజు ఏకగ్రీవ ఎన్నిక

కోహీర్, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):

నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కలివేముల శివకుమార్ ఆధ్వర్యం లో కోహీర్ మండల వార్డు మెంబర్స్ ఫోరమ్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మండలంలోని వార్డు సభ్యుల సమస్యలు, హక్కులు, సంక్షేమం, స్థానిక అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కోహీర్ మండల ఫోరమ్ అధ్యక్షుడిగా పి. రామరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీలత, ఆష్టల్, కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వినోద్, సెక్రటరీగా ప్రతాప్ గౌడ్, జనరల్ సెక్రటరీగా కె. లక్ష్మయ్య, ట్రెజరర్‌గా కె. శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పాల్ దినకరణ్, ఎండీ హాజీ, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా ఈ. మహేష్, గౌరవ సలహాదారులుగా రాజారత్నం, ఈశ్వరప్ప, పంగలి ప్రభు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు వార్డు మెంబర్ల ఐక్యతకు కృషి చేయడంతో పాటు, వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్రను మరింత బలోపేతం చేస్తూ, సభ్యుల హక్కులు, గౌరవం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

చరిత్ర కళ్ల ముందే కరుగుతోంది.. గద్వాల కందకానికి కబ్జా ముప్పు!

- కాలేజ్ రోడ్డులో రాజుల నాటి కందకం అన్యాక్రాంతం
- షాపులు, ఇళ్ల నిర్మాణాలతో కనుమరుగవుతున్న చారిత్రక ఆనవాళ్లు
- అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించని వైనం.. నిమ్మకు నీరెత్తినట్లు మున్సిపల్ యంత్రాంగం
- చారిత్రక సంపద పరిరక్షణకు కదిలివస్తున్న పట్టణ ప్రజలు, స్వచ్ఛంద వాదులు

గద్వాల, నవంబర్ 09 (వుదయం బ్యూరో)

చారిత్రక వైభవానికి, సంస్థానాధీశుల రాజసానికి మూలస్తంభాలుగా నిలిచిన గద్వాల పురాతన కందకాలు నేడు అక్రమార్కుల కబ్జా కోరల్లో చిక్కుకుని ఉపిరిసలుకండా కొట్టుమిట్టాడుతున్నాయి. భావితరాలకు గద్వాల కీర్తిని చాటాల్సిన చారిత్రక ఆనవాళ్లు.. పాలకుల ఉదాసీనత, అధికారుల నిర్లక్ష్యం కారణంగా కళ్లెదుటే కరిగిపోతున్నాయి. గద్వాల పట్టణంలోని రద్దీ ప్రాంతమైన కాలేజ్ రోడ్డు, విష్ణుప్రియ హోటల్ లైన్‌ను ఆనుకుని ఉన్న చారిత్రక కందక స్థలంపై కబ్జా కోరుల కన్నుపడింది. విలువైన ఈ చారిత్రక స్థలాన్ని



క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ పక్కా షాపులు, శాశ్వత నిర్మాణాలకు తెరలేపుతున్న వైనం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పురాతన కట్టడాలను, కందకాలను పరిరక్షించాల్సిన పురావస్తు మరియు మున్సిపల్ శాఖల అధికారులు మాత్రం కాసులకు కక్కుర్తిపడి, ఈ తతంగాన్ని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదులు' మామూలే.. చర్యలు మాత్రం శూన్యం! చారిత్రక కందకం అన్యాక్రాంత మవుతున్న వైనంపై స్థానికులు, చారిత్రక ప్రేమికులు ఇప్పటికే పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఆధారాలతో సహా లిఖితపూర్వక ఫిర్యాదులు చేశారు. అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నా..సంబంధిత అధికారుల స్పందన మాత్రం శూన్యంగా మారింది. "ఫిర్యాదులు అందాయి.. పరిశీలిస్తాం" అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప, క్షేత్ర స్థాయిలో అక్రమాలను అడ్డుకునే సాహసం చేయడం లేదంటే అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతోంది.ఉద్యమిస్తాం.. హెచ్చరిస్తున్న ప్రజలు:గద్వాల సంస్థాన చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన ఇలాంటి అపురూప కట్టడాన్ని కాపాడుకోవడంలో విఫలమైతే, మన చరిత్రను మనమే కోల్పోయినట్లపుతుందని పట్టణ ప్రజలు, యువజన సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, కందకం హద్దులను అధికారికంగా సర్వే చేసి గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని, లేనిపక్షంలో ప్రజాసంఘాలను, మేధావు లను కలుపుకుని పెద్దఎత్తున ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.



ఊర్కొండ మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఊర్కొండ, వుదయం

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని (నవంబర్ 8) పురస్కరించుకుని ఉరుకొండ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.కేక్ కటింగ్ & మిఠాయిల పంపిణీ: మండల కాంగ్రెస్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్థానిక ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు.

శుభాకాంక్షలు: రేవంత్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటూ నాయకులు,కార్యకర్తలు బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఊరుకొండ మండల కాంగ్రెస్ నాయకులు. జిల్లా నాయకులు. వివిధ గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ సర్పంచులు. ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ ప్రజలు పాల్గొన్నారు

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

నాగర్ కర్నూల్ రూరల్, నవంబర్ 09, (వుదయం ప్రతినిధి):



మండల పరిధిలోని పెద్దముద్దునూర్ గ్రామంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొజ్జన్న గ్రామ సమీపంలోని ఊరకుంట చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో ఉన్న వలలో కాళ్లు చిక్కుకోవడంతో బయటపడలేక నీట మునిగి మృతి చెందాడు.స్థానికులు మృతదేహాన్ని చెరువు నుంచి వెలికితీశారు. బొజ్జన్న మృతితో గ్రామంలో విషాదం నెలకొనగా, మత్స్యకారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నాగర్ కర్నూల్ రూరల్, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) :

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్, మాజీ అధ్యక్షుడు కొడిదల రాము, పట్టణ అధ్యక్షుడు జక్కా రాజ్ కుమార్ రెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు హబీబ్, కొత్త శ్రీనివాసులు, జెట్టి ధర్మరాజు, కౌన్సిలర్లు నిజాం, పడిగే శంకర్, సుంకరి రాజేష్ గౌడ్ తో పాటు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 12న జాబ్ మేళా

- 225 ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు
- నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

సంగారెడ్డి, నవంబర్ 9:-- వుదయం

సంగారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 12వ తేదీన (గురువారం) జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రవికిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సంగారెడ్డి జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 12న ఉదయం 11 గంటలకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల జిల్లా సమాఖ్య కార్యాలయంలో జాబ్ మేళా ప్రారంభమవుతుందని తెలిపారు.సాయి ఆదిత్య ఎంటర్‌ప్రైజెస్ సంస్థలో 200 ఖాళీలు ఉన్నాయని, ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, టెక్నికల్ డిగ్రీ విద్యార్హతలు, వయస్సు 18 నుంచి 35 సంవత్సరాలు గల పురుషులు, మహిళలు అర్హులని తెలిపారు . నెలకు రూ.17,288 వేతనంతో పాటు అదనంగా భోజనం, వసతి, ప్రయాణ సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలో 25 ఖాళీలు ఉన్నాయని,డిగ్రీ అర్హత కలిగిన పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, 18 నుంచి 35 సంవత్సరాల వయస్కులు అర్హులని పేర్కొన్నారు. ఫ్రెషర్స్‌కు నెలకు రూ.15,000 వేతనం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలతో ఈ జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి రవికిరణ్ రెడ్డి సూచించారు.మరిన్ని వివరాలకు నేరుగా జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో లేదా 08455271010 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

తిమ్మాపూర్ లో భూముల సర్వే మొదలు.....



సర్వేకు సహకరిస్తున్న రైతులు.....

శివ్వంపేట వుదయం

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం ఉదయం పది గంటల నుండి తిమ్మాపూర్ రైతుల భూముల రీ. సర్వేలో భాగంగా తిమ్మాపూర్ గ్రామ రైతులతో కలిసి అరుణ్ సర్వేయర్ . జిపిఓ నరేందర్ లా ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు సర్వే నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ ఇంతకుముందు భూముల సమస్యలు ఎన్నో ఉండేవని గెట్ పంచాయతీలు ఒకరీ భూమి మరొకరీ పేర ఉండేదని వాటన్నిటికీ పుల్ స్టాప్ పెట్టడానికి ఈ రీ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చూపిస్తూ సరిహద్దులను శాస్త్రీయంగా నిర్ధారించడం రైతుకు ఎంతో మేలుదాయకమని రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లుగా శత్రు. సుధాకర్. రైతులు పోల్ దాస్ వెంకటేష్. మా సంఘాల ముత్యాలు . యమగోని దుర్గేష్. మ్యానం గారి ప్రవీణ్. బర్రీ ఆంజనేయులు. బర్రీ మల్లేష్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు

నారాయణపేట టౌన్ నవంబర్ 9(వుదయం ప్రతినిధి)



రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట మండలం పరిధిలోని జాజాపూర్ లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు సంగీత రాజు నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలలను సాకారం చేస్తోందని అన్నారు. నారాయణపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రత్యేక కృషితో అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతూ, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయని పేర్కొన్నారు.సొంతింటి కల మాత్రమే కాదని, పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతీక అని అభివర్ణించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద కుటుంబాల్లో ఆత్మవిశ్వాసాన్ని, భరోసాను నింపుతున్నాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు ఆలుగడ్డ కాంత్ కుమార్, సీనియర్ నాయకులు కోల నర్సిములు ,బొంబాయి రాములు,నీలి రాములు, బలగారి నారాయణ,గుడిసె వెంకటప్ప,అలిశెర్,రాజేందర్ గౌడ్,కుమ్మరి నారాయణ , చెనప్ప,నసిర్,శ్రీధర్, రవి ,చంద్రప్ప,రఫీ,ఇందిరమ్మకమిటీ సభ్యులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు,గ్రామ పంచాయతీ సెక్రటరీ, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

50 రోజుల ఉపవాస ప్రార్థనలో పాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో భారీ సభ



నాగలిగిద్ద , వుదయం



సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్‌గిద్ద మండలం మోర్గి గ్రామంలో పాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 50 రోజుల ఉపవాస ప్రార్థన కార్యక్రమంలో భాగంగా ఆదివారం భారీ ప్రార్థనా సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోర్గి గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి క్రైస్తవ విశ్వాసులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సభా ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు, దేవుని సేవకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతో పాటు బైబిల్ ఆధారిత ఆధ్యాత్మిక సందేశాలను అందించారు. దేవునిపై విశ్వాసం, ప్రేమ, క్షమాగుణం, ఐకమత్యం, సేవాభావం, సత్ప్రవర్తన వంటి అంశాలపై సందేశాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ చెడు మార్గాలను విడిచిపెట్టి మంచి మార్గంలో నడవాలని, కుటుంబాల్లో శాంతి, సమాజంలో సోదరభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

50 రోజుల ఉపవాస ప్రార్థనల ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ ఆధ్యాత్మికంగా బలపడటంతో పాటు ప్రజలందరి క్షేమం, కుటుంబాల అభివృద్ధి, గ్రామాల శాంతి సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనల్లో పాల్గొని ఆధ్యాత్మిక సందేశాలను ఆలకించారు.పాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ ఉపవాస ప్రార్థనలకు రోజురోజుకూ భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

ఆదివారం నిర్వహించిన భారీ సభ విజయవంతం కావడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రార్థనలు, ఆధ్యాత్మిక సందేశాలతో సభ భక్తిమయ వాతావరణంలో కొనసాగింది.

ఆవుల నుండి పంట పొలాలను కాపాడండి

నారాయణపేట టౌన్ నవంబర్ 9(వుదయం ప్రతినిధి)

పట్టణంలోని వివిధ వార్డులలో ఉన్న ఆవుల యజమానులు ఆవుల నుండి పంట పొలాలను కాపాడాలని 11వ వార్డు కౌన్సిలర్ భాగ్యవతి భర్త సంక్లాపురం మల్లేష్ కోరారు.గత కొంతకాలంగా ఆవుల యజమానులు వాటిని ఉదయం వేళ బయటికి విడిచి పెట్టడం వల్ల అవి పంట పొలాలకు చేరుకొని పంటలను పాడు చేస్తున్నాయని పలువురు రైతులు తన దృష్టికి తీసుకురావడంతో ఆవుల యజమానులను ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఉదయం పూట బయటకు వచ్చిన ఆవులు పంట పొలాల కు వెళ్లి పాడు చేస్తున్నాయని యజమానులు దీనిని గమనించి వెంటనే ఆవులను వారి పరిధిలో ఉంచుకోవాలని ఆయన కోరారు. రైతుల విజ్ఞప్తి మేరకు ఆవుల యజమానులు దీనిని గమనించి తగిన జాగ్రత్తలు వహించాలని సంక్లాపురం మల్లేష్ ఈ సందర్భంగా కోరారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అస్తవ్యస్తంగా హెచ్ఈసీ తరగతి గది

కోహీర్, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వసతులు అస్తవ్యస్తంగా మారాయి. ముఖ్యంగా కళాశాలలోని హెచ్ఈసీ (HEC) తరగతి గది అభివృద్ధికి నోచుకోక అధ్వాన స్థితికి చేరింది. సంవత్సరాల క్రితం వేయించిన పెయింటింగ్స్ పూర్తిగా ఊడిపోయి, గోడలు కళావిహీనంగా మారాయి. ఇక తరగతి గదికి సంబంధించిన తలుపులు, కిటికీలు పూర్తిగా పాడైపోయి శిథిలావస్థకు చేరాయి. తలుపులు దెబ్బతిని ఉండటంతో గది నిత్యం తెరిచే ఉంటోంది. దీనివల్ల తరగతి గదిలోకి ప్రమాదకరమైన కీటకాలు, విషసర్పాలు (పాములు) వచ్చే అవకాశం ఉందని, విద్యార్థులు భయాందోళనల మధ్య చదువుకోవాల్సి వస్తోందని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ, కోహీర్ జూనియర్ కళాశాలలో నెలకొన్న ఈ సమస్యను సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే తరగతి గదికి మరమ్మతులు చేపట్టి, రంగులు వేయించి, కొత్త తలుపులు మరియు కిటికీలు బిగించాలని కోరుతున్నారు. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకముందే స్పందించి, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకునేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాంగ్రెస్, బీజేపీ నుండి తెలంగాణ రక్షణ సేన పార్టీలోకి చేరికలు



కొండపాక ప్రతినిధి నవంబర్ 9

కుకునూరు పల్లి మండలపరిధిలో ని లకుడారం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ భర్త, కాంగ్రెస్ నాయకులు కంకణాల మల్లేశంతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అఫ్రోజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డుకు చెందిన మున్ను, ప్రజ్ఞాపూర్ నాలుగో వార్డుకు చెందిన బీజేపీ సీనియర్ నాయకురాలు శైలజలు సోమవారం రోజు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరినట్లు టీఆరెవస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి కొట్టాల యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించిన సామాజిక న్యాయ పోరాటంతో పాటు పాంచ జన్య సూత్రాలను నమ్మి టిఆర్ఎస్ లోకి చేరికలు జరుగుతున్నట్లు అయన పేర్కొన్నారు . సిద్ధాంతాలతోపాటు, మా పార్టీ విధి విధానాలు నచ్చి వివిధ పార్టీల నుండి వస్తున్నారని, ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించినట్లు కొట్టాల యాదగిరి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగని రాజు, లీగల్ సెల్ అధ్యక్షులు నరేష్ చారీ,పాషా, లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సైబర్ దాడులు.. పాత ఏపీఐలను వెంటనే తొలగించండి: సజ్జనార్

హైదరాబాద్:

ఏఐ ఆధారిత సైబర్ దాడులు జరుగుతున్న తరుణంలో మరింత అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, క్విక్ కామర్స్ సంస్థలను హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు భద్రతా వ్యవస్థల్ని బలోపేతం చేయాలన్నారు. థర్డ్ పార్టీ మాడ్యూళ్లు, ఏపీఐ సేవలకు పటిష్ఠ రక్షణ కల్పించాలన్నారు. "పాత సాఫ్ట్‌వేర్లు, భద్రత లేని ఏపీఐలతో సైబర్ ముప్పు పొంచి ఉంది. సైబర్ నేరగాళ్లు ఏఐ ఏజెంట్లతో ఆర్థిక సంస్థల నెట్‌వర్క్‌లలో లోపాలను గుర్తిస్తున్నారు. పేమెంట్ ఏపీఐల ద్వారా మ్యూల్ ఖాతాల్లోకి నిధులు మళ్లిస్తున్నారు. అందువల్ల వినియోగంలో లేని పాత ఏపీఐలను వెంటనే తొలగించాలి. నగదు విడుదల చేసే వ్యవస్థలకు పటిష్ఠ భద్రత కల్పించాలి. అసాధారణ లావాదేవీలను గుర్తించేలా పరిమితులు విధించాలి. నగదు బదిలీకి ముందు పూర్తి స్థాయి కేవైసీ తప్పనిసరి చేయాలి. భారీ లావాదేవీలకు ఉన్నతాధికారుల ఆమోదం తప్పనిసరి చేయాలి.సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు రెడ్ టీమ్ మాక్ డ్రిల్ నిర్వహించాలి. ఐటీ, సైబర్ భద్రతా బృందాలు సమన్వయంతో పని చేయాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి.

బెదిరింపులకు భయపడేది లేదు.. చట్టపరం-

- తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే అనుచరుడిపై చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్
- పోలీసులకు ఫిర్యాదు చేసిన నాయకులు

దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 9, వుదయం:



ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తప్పు చేసినప్పుడు ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా విమర్శలు చేస్తే బెదిరింపులకు దిగడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని సీఐ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ఫిర్యాదు చేశారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, అంతు చూస్తామని బెదిరింపులకు పాల్పడిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అనుచరుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాట్సాప్ గ్రూపుల్లో అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తూ బెదిరింపులకు పాల్పడటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ విమర్శలను వ్యక్తిగత బెదిరింపులుగా మార్చడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దుబ్బాక సీఐ రాజేష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కార్తీక దీపాల వెలుగుల్లో వట్‌పల్లి దుర్గామాత ఆలయం

వట్‌పల్లి, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి)

వట్‌పల్లి గ్రామంలోని దుర్గామాత ఆలయం కార్తీక దీపాల వెలుగులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్తీకమాసం సందర్భంగా ఆలయంలో నిర్వహించే నిత్య దీపోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. తొలిరోజు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్తీకమాసం పూర్తయ్యే వరకు ప్రతిరోజూ దీపోత్సవం కొనసాగుతుందని ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. భక్తులు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

చక్కని ఆరోగ్యం

వ్యాయామం చేయాలంటే బద్ధకిస్తున్నారా?



సంపూర్ణ ఆరోగ్యం సొంతమవ్వాలంటే ఆహారంతో పాటు వ్యాయామమూ కీలకమే! అయితే దీని ప్రాధాన్యం తెలిసినా కొంతమంది వ్యాయామం చేయడానికి బద్ధకిస్తుంటారు. నిజానికి దీన్ని అధిగమించాలంటే వ్యాయామంపై సానుకూల దృక్పథం అలవరచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అందుకు కొన్ని చిన్న చిన్న చిట్కాలు దోహదం చేస్తాయని చెబుతున్నారు. ఏ పని చేసినా స్పష్టత ఉంటే ఏకాగ్రత దానంతటదే వస్తుంది. ఇదే నియమం వ్యాయామానికీ వర్తిస్తుంది. ఈ క్రమంలో 'అసలు నేను వ్యాయామం ఎందుకు చేయాలి?' అనే విషయంపై స్పష్టత ఉండాలి. ఉదాహరణకు.. 'వర్కౌట్స్ చేయడం వల్ల రోజంతా యాక్టివ్‌గా ఉండగలుగుతున్నా..' లేదంటే 'వ్యాయామం నా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది..', 'ఎక్సర్‌సైజ్ నా శారీరక నొప్పుల్ని దూరం చేస్తుంది'.. ఇలా ఒక్కొక్కరి లక్ష్యాలు, వ్యక్తిగత అవసరాలు ఒక్కోలా ఉంటాయి. మరి, మీ అవసరమేంటో స్పష్టంగా తెలుసుకోగలిగితే.. వ్యాయామాలపై ఏకాగ్రత పెట్టగలుగుతారంటున్నారు నిపుణులు. అలాగే వర్కవుట్ ఇబ్బందిగా అనిపించినప్పుడల్లా మీ అవసరాన్ని ఒక్కసారి గుర్తు చేసుకుంటే బద్ధకం, నీరసం.. అన్నీ దూరమైపోతాయని చెబుతున్నారు. నచ్చిన పని చేస్తే ఎంత కష్టమైనా ఇష్టంగా పూర్తిచేస్తాం. అలాగే వ్యాయామం చేసే క్రమంలోనూ మీకు ఆసక్తి ఉన్న అంశాలపై దృష్టి పెట్టండి. ఉదాహరణకు.. జిమ్‌కు వెళ్లినప్పుడు కొన్ని వ్యాయామాలపై అనుకోకుండానే మనసు పారేసుకుంటాం. ఈ క్రమంలో కొంతమందికి పుషప్స్, మరికొందరికి బరువులెత్తడం.. వంటివి సచ్చుచ్చు. ఇవన్నీ కాకుండా నడక, జాగింగ్.. వంటివి ఇష్టమైతే వీటితోనూ మొదలుపెట్టచ్చు. ఇలా నచ్చేవి ఎంచుకుంటే మరింత ఆసక్తిగా వర్కవుట్లు చేయగలుగుతాం. తద్వారా వ్యాయామ ప్రక్రియ కూడా ఇబ్బందిగా అనిపించదంటున్నారు నిపుణులు. ఫలితాలు వేగంగా రావాలని కొంతమంది మొదట్లోనే కష్టమైన వ్యాయామాలు చేస్తుంటారు. ఫలితంగా ఒళ్లు నొప్పులు రావడం, శరీరంపై గాయాలవడం.. వంటివి జరగచ్చు. దానివల్ల వ్యాయామం అంటేనే ఒక ఫోబియాలా మారిపోతుంటుంది. మీకు కూడా ఇలాంటి భయమే ఉందా? అయితే చిన్న చిన్న వ్యాయామాలతో వర్కౌట్ మొదలుపెట్టాలని సూచిస్తున్నారు నిపుణులు. వాకింగ్, జాగింగ్, సైక్లింగ్.. వంటి సులువైన వ్యాయామాలతో మొదలుపెట్టి.. నెమ్మదిగా తీవ్రత పెంచుకుంటూ పోవాలి. ఫలితంగా వ్యాయామ రొటీన్‌పై ఇష్టం ఏర్పడుతుంది.. శరీరం పైనా ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్తపడచ్చని చెబుతున్నారు నిపుణులు. కొంతమంది తోడు లేనిదే ఏ పనీ చేయలేరు. వ్యాయామాలు కూడా! ఇలాంటి వారు స్నేహితులు, పెట్స్‌తో కలిసి వ్యాయామాలు చేయడం వల్ల తమ ఒంటరి తనాన్ని అధిగమించి వ్యాయామాలపై దృష్టి పెట్టే అవకాశాలున్నాయంటున్నారు నిపుణులు. అంతేకాదు.. ఒకవేళ మధ్యమధ్యలో జిమ్ షెడ్యూల్ బోర్ కొట్టినా, మీరు మానేసినా.. వారు మిమ్మల్ని తిరిగి వ్యాయామాలు చేసే దిశగా ప్రోత్సహించే అవకాశాలుంటాయంటున్నారు. ఇలా తోడుంటే రెండు విధాలుగా మేలే!

దంతాలు మెరవాలా?



అందమైన నవ్వు అమ్మాయిల సహజ ఆభరణం. అది ఆకర్షణీయంగా కనిపించాలంటే దంతాలదీ ప్రధాన పాత్రే! మరి అవి పసుపు పచ్చగా ఉంటే ఏం బాగుంటుంది? అందుకే సహజంగా మెరిపించండి ఇలా...

బేకింగ్‌సోడా తీసుకుని, తగినన్ని నీళ్లు కలిపి పేస్టులా చేయాలి. ఆ మిశ్రమంతో బ్రష్ చేయండి. పళ్లమీది మరకలన్నీ పోయి తెల్లగా మెరుస్తాయి. అప్పుడప్పుడూ ప్రయత్నించవచ్చు కానీ... తరచూ మాత్రం చేయొద్దు. ఎనామిల్‌పై ప్రభావం పడుతుంది. సమపాళ్లలో యాపిల్ సిడార్ వినెగర్, నీళ్లను తీసుకోండి. ఆ మిశ్రమంతో పుక్కిలించి ఊసినా మేలే. వినెగర్‌లోని సహజ గుణాలు పళ్లు తెల్లబడేలా చేస్తాయి. అయితే తరచూ మాత్రం చేయొద్దు. ఆయిల్ పుల్లింగ్ చేయండి. ఇది పురాతన ఆయుర్వేద పరిష్కారం కూడా. కొంచెం కొబ్బరినూనె తీసుకుని 5-10 నిమిషాలు బాగా పుక్కిలించాలి. ఇది వెంటనే దంతాలను తెల్లగా మార్చేయదు కానీ... పాచి, ఇరుక్కుపోయిన ఆహారం, సూక్ష్మజీవులను తొలగిస్తుంది. పళ్లు శుభ్రంగా కనిపించేలా చేయడమే కాదు... నోటి ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. టీ, కాఫీలు దంతాల రంగుని మార్చేస్తుంటాయి. కాబట్టే, తెల్లదనం కోల్పోతాయి. అందుకే వీటినే కాదు కూల్‌డ్రింక్‌లను తాగినా వెంటనే నీటితో పుక్కిలించి ఊయండి. పళ్ల మీద మరకలు పడకుండా ఉంటాయి. పండిన అరటి తొక్క లోపలి భాగంతో పళ్లను రెండు నిమిషాలు రుద్దండి. ఆపై పదినిమిషాలు అలాగే ఉండాలి. తరవాత నీటితో పుక్కిలించి ఊయడమే. తొక్కలోని పొటాషియం, మెగ్నీషియం దంతాలను మెరిపించడంలో సాయపడతాయి. తరచూ చేస్తే ఫలితం కనిపిస్తుంది.

ఉదయాన్నే మడమ నొప్పా..



చాలా మందికి ఉదయం నిద్రలేవగానే మడమ నొప్పి తీవ్రంగా ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఎక్కువసేపు నిలబడటం. సరైన పాదరక్షలు ధరించకపోవడంతోపాటు అధిక బరువు ఉండటం మరో కారణం. రోజంతా మన శరీర బరువు మొత్తం మన పాదాలపై పడుతుంది. అందుకే మడమ నొప్పి కారణంగా చాలామంది ఉదయాన్నే లేవడానికి ఇబ్బంది పడతారు. మరి ముఖ్యంగా ఉదయం వేళ మనం పాదం నేలపై ఆనించిన వెంటనే మడమలో తీవ్రంగా గుచ్చుతున్నట్లుగా నొప్పి ఉంటుంది. వైద్య పరిభాషలో దీనిని ప్లాంటార్ ఫాసైటిస్ అంటారు. ప్లాంటార్ ఫాసియా అనేది మన మడమ నుంచి కాలి వేళ్ళ వరకు విస్తరించి ఉండే ఒక మందపాటి కండర కణజాలం. మనం నడిచేటప్పుడు లేదా పరిగెత్తేటప్పుడు మన పాదాలపై పడే ఒత్తిడిని గ్రహించడానికి అది ఒక షాక్ అబ్జార్బర్‌లా పని చేస్తుంది. ఈ కణజాలంపై అధిక ఒత్తిడి పడటం వల్ల స్వల్ప వాపు రావచ్చు. దీనినే ప్లాంటార్ ఫాసైటిస్ అని అంటారు. అధిక సమయం నిలబడి ఉండటం.. ఉదాహరణకు ఉపాధ్యాయులు, కూరగాయలు లేదా ఇతర వ్యాపారులు, వంట పని చేసేవారు గంటల తర బడి నిలబడి పనిచేసే మహిళలకు ఈ నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. ప్లాట్ చెప్పులు లేదా హీల్స్ అతిగా వాడటంవల్ల పాదం లో అసమతుల్యత ఏర్పడి మడమపై ఒత్తిడి పెరుగుతుంది. శరీర బరువు అధికంగా ఉన్నప్పుడు, నడిచేటప్పుడు మొత్తం బరువు మడమ పై పడుతుంది. దీనివల్ల ప్రధానంగా మడమ నొప్పి వస్తుం ది.


ఒక ప్లాస్టిక్ వాటర్ బాటిల్‌లో నీళ్లు నింపి డీప్ ఫ్రిజ్‌లో పెట్టాలి. అందులో నీరు గడ్డకట్టిన తర్వాత ఆ బాటిల్‌ను నేలపై ఉంచి మీ పాదాలను ముఖ్యంగా మడమలను, దానిపై ముందుకు వెనుకకు రుద్దాలి. రోజుకు 10 నుంచి 15 నిమిషాలపాటు ఇలా చేయడంవల్ల వాపు తగ్గి, నొప్పి నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుంది.

ఒక తొట్టిలో గోరువెచ్చని నీటిని తీసుకుని అందులో రెండు టేబుల్ స్పూన్ల రాతి ఉప్పు లేదా ఎప్సమ్ సాల్ట్ కలపాలి. ఆ నీటిలో మీ పాదాలను 15 నిమిషాల పాటు నానబెట్టాలి. ఉప్పునీటిలోని మెగ్నీషియం కండరాల నొప్పిని అలసటను త్వరగా తగ్గిస్తుంది.

ఉదయం నిద్రలేచే ముందు మీ పాదాలు, కాలివే కంటిని ఇంపుగా తీర్చి దిద్దుకోవడానికి ఎంతో కష్టపడి ఐ-లైనర్ పెట్టు కుంటాం. అయితే రోజంతా ఐ-లైనర్ అలాగే నిలిచి

ఐలైనర్ చెదిరిపోకుండా..!

ఉంటుందా అంటే.. కష్టమే అని చెప్పాలి. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే ఇది సాధ్యమేనంటున్నారు నిపుణులు. ముఖానికి మాయిశ్చరైజర్ రాసుకునే క్రమంలో కళ్లు, కనురెప్పల చుట్టూ కూడా అప్లై చేసుకొని.. ఆపై ఐ-లైనర్ పెట్టుకుంటూంటారు చాలా మంది. అయితే దీనివల్ల ఐ-లైనర్ త్వరగా చెదిరిపోయే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి కళ్లకు ఐ-లైనర్ పెట్టుకో



వాలనుకుంటే ఆ ప్రదేశంలో మాయిశ్చరైజర్ రాసుకోక పోవడమే మంచిది. పదే పదే ముఖం కడుక్కోవడం, చెమట పట్టడం వల్ల కూడా ఐ-లైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండదు. అలాంటప్పుడు వాటర్ ప్రూఫ్ లేదా జెల్ తరహా ఐ-లైనర్ ఎంచుకోవడం మేలు. అద్దీ అద్దనట్లుగా కొద్దిపాటి పౌడర్‌ని ఉపయోగిస్తే ఐ-లైనర్ మెరుపు తగ్గకుండా చూసుకోవచ్చు. అలాగే ముందు పౌడర్ రాసుకొని ఆపై ఐ-లైనర్ అప్లై చేసుకున్నా ఫలితం ఉంటుందట. ముఖానికి మేకప్ వేసుకునే ముందు ప్రైమర్ ఎలాగైతే రాసుకుంటామో.. ఐ-లైనర్ పెట్టుకోవడానికి ముందు కూడా ఐ ప్రైమర్ అప్లై చేసుకోవడం వల్ల చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. అయితే అది కూడా తక్కువ మొత్తంలో రాసుకుంటే ఐ-లైనర్ ఎక్కువసేపు నిలిచి ఉంటుందట. ఐషాడో కూడా ఐ-లైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు సహకరిస్తుంది.

పోషకాలు పోకుండా వండాలంటే..!



పాలకూర, తోటకూర, బచ్చలి కూర, గోంగూర, కొత్తిమీర, మెంతి.. వంటి ఆకుకూరలతో పాటు బ్రకలీ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్ మొదలైనవన్నీ ఆకుపచ్చటి కాయగూరల కిందకే వస్తాయి. అయితే వీటిని వండుకునే క్రమంలో టీస్పూన్ నూనె/వెన్న/ నెయ్యి.. ఉపయోగిస్తే.. అందులోని పోషకాలు తరిగిపోవంటున్నారు నిపుణులు. పైగా దీనివల్ల ఈ పోషకాలన్నీ శరీరం త్వరగా గ్రహిస్తుందట! వండే ముందు ఆకుపచ్చటి కాయగూరల్ని శుభ్రంగా కడిగి కాసేపు వేడి నీళ్లలో ఉంచితే.. కూర వండే క్రమంలో అవి త్వరగా ఉడుకుతాయి. ఫలితంగా త్వరగా వంట పూర్తవుతుంది. అలాగే స్టీమింగ్ పద్ధతిలో కూడా ఈ కాయగూర్ని ఉడికించచ్చు. వాటిలోని పోషకాలు తరిగిపోకుండా ఉండేందుకు ఇది కూడా ఓ చక్కటి పద్ధతి అంటున్నారు నిపుణులు. ఆకుపచ్చటి కాయగూరల్ని వండే క్రమంలో మిరియాల పొడి, ఆలివ్ నూనె, వినెగర్, అల్లం-వెల్లుల్లి పేస్ట్.. వంటివి ఉపయోగిస్తే ఆ కూర రుచి ఇనుమడిస్తుంది. అలాగే ఆయా పదార్థాల్లోని పోషకాలూ శరీరానికి అందుతాయి. కొంతమందికి కూర గ్రేవీగా/జారుడుగా ఉంటే నచ్చదు. అందుకే నీళ్లు పోయకుండా డ్రైగా వేయిస్తారు. ఆకుపచ్చటి కాయగూర్ని ఇలా వండడం వల్ల వాటిలోని పోషకాలు తరిగిపోవడంతో పాటు రంగు కూడా మారిపోతాయి. కాబట్టి వీటిని వండే క్రమంలో కొద్దిగా నీళ్లు పోయడం మంచిదంటున్నారు నిపుణులు. ఫలితంగా కూర రుచి రెట్టింపవుతుందని చెబుతున్నారు. ఆకుపచ్చటి కాయగూరల్ని చిన్నగా తరగడం కంటే పెద్ద ముక్కలు చేయడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. ఏ పదార్థాన్నైనా పదే పదే వేడి చేయడం ఆరోగ్యానికి హానికరం. అలాగే అందులోని పోషకాలూ నశిస్తాయి. గ్రీన్ వెజిట బుల్స్‌కి కూడా ఇది వర్తిస్తుంది. కాబట్టి ఒక్కసారి కూర వండాక మళ్లీ వేడి చేయకపోవడం మంచిదని చెబుతున్నారు నిపుణులు.

పదార్థాలు పాడవకుండా బీస్‌వాక్స్ ర్యాప్స్!



సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో ఆకుకూరలు, ఆకుపచ్చటి కాయగూరల పాత్ర కీలకం. కంటి ఆరోగ్యానికి, బరువును అదుపులో ఉంచుకోవడానికి, చర్మ ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తికి.. ఇలా వీటితో బోలెడన్ని ప్రయోజనాలు చేకూరతాయి. అయితే వీటిని వండుకునే క్రమంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తేనే ఈ కూరగాయలు/ఆకుకూర్లోని పోషకాలు పూర్తిగా శరీరానికి అందుతాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో తెలుసుకుందాం రండి..

ఆధునిక వంటగదిలో అల్యూమినియం ఫాయిల్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. అది పర్యావరణానికే కాదు, మన ఆరోగ్యానికీ అంత మంచిది కాదు. ముఖ్యంగా వేడి ఆహార పదార్థాలను అల్యూమినియం ఫాయిల్‌లో ప్యాక్ చేసినప్పుడు, ఆ లోహం ఆహారంలోకి చేరే ప్రమాదం ఉంది. దీనికి పూర్తి భిన్నంగా, సురక్షితమైన ప్రత్యామ్నాయం బీస్‌వాక్స్ ర్యాప్స్ మార్కెట్లోకి వచ్చాయి. బీస్‌వాక్స్, ఆర్గానిక్ కాటన్ వస్త్రం, జొజోబా ఆయిల్ వంటి సహజసిద్ధమైన పదార్థాలతో తయారవుతాయివి. సాధారణంగా అల్యూమినియం ఫాయిల్‌ను ఒక్కసారి వాడి పారేయాల్సి వస్తుంది, కానీ బీస్‌వాక్స్ ర్యాప్స్‌ను ఉతికి, ఆరబెట్టి దాదాపు ఏడాది పాటు వాడుకోవచ్చు. దీనివల్ల ప్లాస్టిక్, మెటల్ వ్యర్థాలు తగ్గి పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుంది. అన్నింటికీ మించి బీస్‌వాక్స్‌లో సహజంగానే యాంటీ-బ్యాక్టీరియల్, యాంటీ-ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి ఆహార పదార్థాలు కుళ్లిపోకుండా, బ్యాక్టీరియా చేరకుండా చేస్తాయి. అల్యూమినియం ఫాయిల్ గాలి చొరబడకుండా గట్టిగా మూసి ఉంచితే, బీస్‌వాక్స్ ర్యాప్స్ మాత్రం ఆహారానికి గాలి తగిలేలా చేసి.. ఎక్కువ రోజులు తాజాగా ఉంచుతాయి. కూరగాయలు, ఆకుకూరలు, రొట్టెలు లేదా పండ్ల ముక్కలను చుట్టడానికి ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. దీన్ని ఏ ఆకారంలోనైనా సులభంగా మలుచుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారికి చక్కని ఎంపిక.

రోజూ ఉదయం ఈ యోగాసనాలను వేస్తే.. రోజంతా మనశ్శాంతిగా ఉండవచ్చు..



ప్రారంభమైతే శరీరం, మనసు రెండూ సమతుల్యంగా పనిచేస్తాయి. ఇందుకోసం యోగా, శ్వాసాభ్యాసాలు, తేలికపాటి వ్యాయామాలను దినచర్యలో భాగం చేసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. ఉదయాన్నే కొద్దిసేపు సూర్యరశ్మిలో గడపడం, తగినంత నీరు తాగడం, శరీరాన్ని కదిలించే వ్యాయామాలు చేయడం వంటివి రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు తోడ్పడతాయి. ఉదయం యోగా సాధనను 20 నుంచి 30 నిమిషాల వరకు కొనసాగించవచ్చు. యోగా ప్రారంభించే ముందు వేళ్లను, అరచేతులను, చేతులను, మోచేతులను నెమ్మదిగా స్ట్రెచ్ చేయడం ద్వారా చిన్న కీళ్లను చురుకుగా మార్చుకోవచ్చు. అలాగే ఛాతీ విస్తరణ కూడా హడావుడిగా గడిచే అవకాశం ఉంటుంది. ఉదయం నిదానంగా, ప్రశాంతంగా సౌకర్యంగా ఉంచాలి. ఈ ఆసనం వెన్నెముక, కాళ్ల కండరాలకు మంచి స్ట్రెచ్‌ను అందిస్తుంది. పార్శ్వ ఉర్ధ్వ హస్తాసనంలో చేతులను తలపైకి ఎత్తి, శరీరాన్ని మెల్లగా ఒక వైపుకు వంచాలి. దీని వల్ల శరీరపు పక్క భాగాలు సాగి వశ్యత పెరుగుతుంది. మెడ స్ట్రెచింగ్ కూడా ఉదయపు దినచర్యలో భాగం అవుతుంది. మెడను ముందుకు, వెనక్కి, ఎడమ, కుడి వైపులకు నెమ్మదిగా కదిలించడం ద్వారా గట్టి పడిన కండరాలు సడలుతాయి. భుజాలను ముందుకు, వెనక్కి గుండ్రంగా తిప్పే షోల్డర్ రొటేషన్ వ్యాయామం భుజాల కదలికలను మెరుగుపరచడంతోపాటు ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే శరీరపు పైభాగాన్ని కుదిపి, ఎడమ వైపులకు మెల్లగా తిప్పే ట్విస్టింగ్ వ్యాయామాలు వెన్నెముక వశ్యతను పెంచి శరీరాన్ని చురుకుగా ఉంచుతాయి. యోగా ఆసనాలతోపాటు శ్వాసాభ్యాసాలు కూడా ఉదయపు దినచర్యలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. లోతైన దయాఫ్రాగ్మాటిక్ బ్రీతింగ్ ద్వారా శరీరం ప్రశాంత స్థితిలోకి వెళ్లేందుకు సహాయపడుతుంది. ఇందులో సౌకర్యంగా కూర్చొని ముక్కు ద్వారా నెమ్మదిగా శ్వాస పీల్చుకోవాలి. ఈ సమయంలో పొట్టను బయటకు విస్తరించాలి. అనంతరం నెమ్మదిగా శ్వాసను విడిచేటప్పుడు పొట్ట సాధారణ స్థితికి రావాలి. అనులోమ విలోమ ప్రాణాయామం కూడా ఏకాగ్రతను పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఒక ముక్కు రంధ్రాన్ని మూసి మరో రంధ్రం ద్వారా శ్వాస తీసుకుని, తరువాత ప్రత్యామ్నాయంగా శ్వాసను మార్చుతూ కొనసాగించాలి. బాక్స్ బ్రీతింగ్ పద్ధతిలో నాలుగు సంఖ్యల వరకు శ్వాస పీల్చి, నాలుగు సంఖ్యల వరకు ఆపి, నాలుగు సంఖ్యల వరకు శ్వాసను విడిచి, మళ్లీ నాలుగు సంఖ్యల వరకు ఆపాలి. ఈ విధానం మనసును ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. ప్రారంభ స్థాయిలో ఉన్నవారు అన్ని శ్వాసాభ్యాసాలను ఒకేసారి చేయాల్సిన అవసరం లేదు. మొదట కొన్ని నిమిషాలు దయాఫ్రాగ్మాటిక్ బ్రీతింగ్‌తో ప్రారంభించి, క్రమంగా ఇతర పద్ధతులను కూడా అలవాటు చేసుకోవచ్చు. రోజువారీ జీవితంలో ఇటువంటి చిన్న మార్పులు తీసుకురావడం ద్వారా శక్తి, ఏకాగ్రత, మానసిక ప్రశాంతతను మెరుగు పరుచుకోవచ్చు.

టీ, కాఫీలు మంచివేనా?

టీ, కాఫీలు కేవలం పానీయాలు కాదు, చాలా మందికి ఇవో అవసరంగా మారాయి. ఇవి లేకుండా కొందరికి రోజు మొదలవ్వదు. మరి టీ, కాఫీలు మంచి చేస్తాయా, చెడుకు దారి తీస్తాయా.. అనేదానిపైన సందేహాలెన్నో! వీటిపై నిపుణులు ఏం చెబుతున్నారంటే.. టీ, కాఫీలలో ఉండే కెఫీన్ హృదయ స్పందన వేగాన్ని, రక్తపోటును పెంచుతుందని ఇప్పటివరకూ అధ్యయనాలు చెబుతూ వచ్చాయి. అయితే 2026లో వచ్చిన ఓ అధ్యయనం మాత్రం కెఫీన్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్, వాపు నివారణ లక్షణాలు రక్తనాళాల పనితీరుని మెరుగు పరుస్తాయని చెబుతోంది. రోజులో 2-3 కప్పుల టీ/కాఫీ (200-300 మి.గ్రా. కెఫీన్) గుండె జబ్బుల్నీ, మధుమేహాన్నీ దూరం చేస్తుందట. దీనికి కారణం కాఫీలో ఉండే క్లోరోజనిక్ యాసిడ్స్, టీలో ఉండే ఫ్లేవనాయిడ్స్. ఇవి జీవక్రియను పెంచి, వాపుని తగ్గిస్తాయి. కానీ అంతకంటే ఎక్కువ పరిమాణంలో వీటిని తీసుకుంటే రక్తపోటుకు దారి తీస్తుంది. మహిళల్లో హార్మోన్ల హెచ్చుతగ్గుల కారణంగా గుండె మీద భిన్నరకాలుగా ప్రభావం ఉంటుంది. కాబట్టి వీళ్లు మరింత జాగ్రత్తగా ఉండడం అవసరమని చెబుతున్నారు.





నకిలీ మరణ ధ్రువీకరణ పత్రంతో కారుణ్య ఉద్యోగం

- రూ.13 లక్షలకు ఒప్పందం.. 14 మంది అరెస్ట్
- రూ.5 లక్షల నగదు, కంప్యూటర్, ప్రింటర్, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం
- కుటుంబ సభ్యులు, బంధువులు, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కుమ్మక్కు

నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి



నల్గొండ పట్టణ కేంద్రంలో జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పటికీ విధుల్లో ఉండగానే మరణించినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించి, ఆయన కుమారుడికి కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించిన భారీ మోసాన్ని నల్గొండ జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ వ్యవహారంలో కుటుంబ సభ్యులు, బంధువులు, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది సహా మొత్తం 14 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఆయన వివరించారు.

పదవీ విరమణ తర్వాత మరణం.. విధుల్లో ఉండగానే చనిపోయినట్లు రికార్డులు

శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేసిన చామకూరి వెంకటేశ్వర్లు 2025 మే 31న పదవీ విరమణ పొందారు. అనారోగ్యంతో బాధపడుతూ అదే ఏడాది నవంబర్ 17న మృతి చెందారు. అయితే ఆయన విధుల్లో ఉండగానే 2025 మే 28న మరణించినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి, కుమారుడు చామకూరి రాజుకు కారుణ్య నియామకం కల్పించేలా నిందితులు కుట్ర పన్నారు.

రూ.13 లక్షలకు ఒప్పందం

ఈ కుట్రలో భాగంగా మృతుడి భార్య వసంతతో రూ.13 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. మృతుడి బంధువులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో నకిలీ పత్రాల తయారీకి పథకం రచించారు. మీసేవ కేంద్రం ద్వారా ఆధార్ కార్డులో చిరునామాను మార్చి, నల్గొండ పట్టణంలోని చైతన్యపురి కాలనీలో నివసిస్తున్నట్లు తప్పుడు వివరాలు నమోదు చేయించారు.

మున్సిపాలిటీలో నకిలీ ధ్రువీకరణ పత్రం

తప్పుడు ఆధార్ వివరాల ఆధారంగా నల్గొండ మున్సిపాలిటీ నుంచి నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. ఈ ప్రక్రియలో మున్సిపల్ సిబ్బంది, మీసేవ కేంద్ర నిర్వాహకులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం ఆ ధ్రువీకరణ పత్రాన్ని ఉపయోగించి కారుణ్య నియామకం కోసం దరఖాస్తు చేశారు. వైద్య ఆరోగ్య శాఖలోని పలువురు ఉద్యోగులు తప్పుడు విచారణ నివేదికలు రూపొందించి ఫైలును ముందుకు పంపడంతో చామకూరి రాజుకు దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగం లభించింది.

రూ.5 లక్షల నగదు స్వాధీనం

నల్గొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు ఈ నెల 4న నల్గొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ కె. శివరామిరెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టి అక్రమాన్ని వెలుగులోకి తెచ్చాయి. ఈ కేసులో మొత్తం 14 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వారి నుంచి రూ.5 లక్షల నగదు, కంప్యూటర్, ప్రింటర్, 12 సెల్‌ఫోన్లు, మృతుడి ఫొటోను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు

ఈ కేసు దర్యాప్తులో వన్‌టౌన్ ఇన్‌చార్జి సీఐ కె. ఆది రెడ్డి, నల్గొండ రూరల్ ఎస్ఐ బి. శివప్రసాద్, టూటౌన్ ఎస్ఐ డి. సైదాబాబు, వన్‌టౌన్ ఎస్ఐలు ఎన్. వెంకట్ నారాయణ, జె. సైదులుతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

వచ్చేవారం 200 ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యం

- పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల్లో 75 శాతం పరిష్కరించాలి
- అధికారులకు కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశం

నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి

నల్లగొండ పట్టణ కేంద్రంలో నేడు ప్రజావాణిలో అందిన పెండింగ్ ఫిర్యాదుల్లో వచ్చే వారంలోగా 75 శాతం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం 301 ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిలో వచ్చే వారంలోగా 200 ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ తర్వాతి వారంలో మిగిలిన మరో 100 ఫిర్యాదులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న 149 ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత శాఖల అధికారులు సెక్షన్ సూపరింటెండెంట్లతో సమీక్షించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

వసతి గృహాల్లో నాణ్యతకు ప్రాధాన్యం

మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెలలో మరుగుదొడ్ల నిర్వహణ, భోజన నాణ్యత, వసతి గృహాల పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాల విద్యార్థులందరికీ ఈ నెలాఖరులోగా ఆధార్ కార్డులు జారీ చేయాలని, మధ్యలో బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పైపులైన్ల మరమ్మతులు, చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తాగునీటి ప్రాధాన్యత, వర్షపు నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వి.బి.జి. రాంజీ పథకం కింద మంజూరైన పనులన్నింటినీ క్షేత్రస్థాయిలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనర్హులకు పెన్షన్లు ఇవ్వొద్దు

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన చేయూత పెన్షన్లను నిబంధనల ప్రకారం అర్హులైన వారికే పంపిణీ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులకు పెన్షన్లు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. ఈ నెల 12న జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జాతోతు హుస్సేన్ జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో, అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో షెడ్యూల్డ్ తెగల ప్రజలకు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ప్రతి నెల ఐదో తేదీలోగా ఆ నెలలో చేపట్టే అధికారిక పర్యటనల డైరీని సమర్పించాలని తెలిపారు. వార్తాపత్రికల్లో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి వివరణతోపాటు తీసుకున్న చర్యల నివేదికను అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏవో మోతీలాల్‌ను ఆదేశించారు.



85 మంది నుంచి వినతుల స్వీకరణ

సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 85 మంది ఫిర్యాదుదారులు తమ దరఖాస్తులను సమర్పించారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 39, ఇతర శాఖలకు సంబంధించి 46 ఫిర్యాదులు అందాయి. శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, డీఆర్ఓ దశరథ్, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి జిల్లా వుదయం ప్రతినిధి



సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ సమక్షంలో రెవెన్యూ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా, ప్రాజెక్టుల వారీగా భూసేకరణ పురోగతిని సమీక్షించారు. భూసేకరణకు సంబంధించి PN, PD, అవార్డు జారీ, పరిహారం చెల్లింపులు, భూముల స్వాధీనం, సేకరించిన భూముల వివరాలను భూ భారతి పోర్టల్‌లో నమోదు చేసిన అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. RRR పరిహారం చెల్లింపుల్లో లబ్ధిదారుల వారీగా ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పరిహారం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బునాదిగాని కాలువకు సంబంధించిన పరిహారం చెల్లింపుల పురోగతిని గ్రామాల వారీగా సమీక్షించి, పెండింగ్ చెల్లింపులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే భూభారతి పోర్టల్‌లో పాత, కొత్త పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, రీ-సర్వే పురోగతి, SIR/MLC పెండింగ్ క్లెయిమ్స్, GO 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



చందూరులో మహాప్రస్థానం..

- ఇక అంతిమయాత్ర మరింత ప్రశాంతం!
- లాంఛనంగా ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చందూరు, నవంబర్ 9 (వుదయం): కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచేందుకు చందూరు మున్సిపాలిటీ మరో ముందడుగు వేసింది. పట్టణ ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ.. అంతిమ సంస్కారాల నిర్వహణను సులభతరం చేసేందుకు ఏర్పాటు చేసిన 'స్వర్గపురి' వాహనాన్ని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మరియు పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. కుటుంబంలో ఎవరైనా మరణించినప్పుడు ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, 10 వార్డుల ప్రజల సౌకర్యార్థం ఈ వాహనాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. మానవతా దృక్పథంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఆపద సమయంలో కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కార్తీక మాసంలో ఆకాశ దీపానికి విశిష్ట స్థానం

అర్చకులు వంశీకృష్ణ శర్మ

సూర్యాపేట, నవంబర్ 9: వుదయం ప్రతినిధి




కార్తీక మాసంలో ఆకాశ దీపానికి విశిష్ట స్థానం కలదని శ్రీ సంతోషిమాత దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ తెలిపారు.కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీ సంతోషిమాత దేవాలయంలో సోమవారం సాయంత్రం ఆకాశ దీపాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పితృదేవతలకు వెలుగునిచ్చే పవిత్ర సాంప్రదాయమే ఆకాశ దీపమని, హరిహరుల అనుగ్రహం కోసం దీపారాధన చేస్తారని తెలిపారు. కార్తీక మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడాన్ని భక్తులు పవిత్రమైన ఆచారంగా భావిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్, కోశాధికారి కొత్త మల్లికార్జున్, కార్తీక మాస పూజల నిర్వాహక సభ్యులు గోపారపు రాజు, స్వరూప రాణి దంపతులు, దేవాలయ అర్చకులు అశోక్ మిశ్రా, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు

ది మిషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ కొట్టే ఏడుకొండలు

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో. డ్రగ్స్, గంజాయి, మద్యం, బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ది మిషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ కొట్టే ఏడుకొండలు యువతకు పిలుపునిచ్చారు. మునిపంపుల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రామన్నపేట పోలీస్, ఎక్సైజ్ శాఖల సహకారంతో సోమవారం 'హలో యువత.. ఎటువైపు నీ భవిత!' అనే నినాదంతో గ్రామ యువతకు మత్తు పదార్థాలు, బెట్టింగ్ తదితర వ్యసనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏడుకొండలు మాట్లాడుతూ యువత దేశానికి, సమాజానికి భవిష్యత్తు ఆశాకిరణాలని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను అంధకారం చేసుకోవడం బాధాకరమన్నారు. డ్రగ్స్, గంజాయి వినియోగం ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబ వ్యవస్థను, సామాజిక సంబంధాలను విచ్ఛిన్నం చేస్తుందని హెచ్చరించారు.

బెట్టింగ్‌తో ఆర్థికంగా నష్టపోవద్దు

రామన్నపేట ఎస్ఐ గోపతి సతీష్ మాట్లాడుతూ ఆన్‌లైన్ బెట్టింగ్, జూదానికి అలవాటుపడి యువత ఆర్థికంగా నష్టపోవడంతో పాటు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను, కుటుంబ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. విద్య, ఉద్యోగం, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవ వంటి నిర్మాణాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని కోరారు. మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగం గురించి తెలిస్తే పోలీసు, ఎక్సైజ్ శాఖల దృష్టికి తీసుకురావాలన్నారు.

మత్తు రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

సర్పంచి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ గ్రామ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలనే ఉద్దేశంతోనే అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. మునిపంపుల గ్రామాన్ని మత్తు పదార్థాలు, బెట్టింగ్, ఇతర వ్యసనాలకు దూరంగా ఉన్న ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ అరుణ్‌కుమార్, ఉప సర్పంచి తాళ్ల క్రాంతికుమార్, విఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి, సామాజిక కార్యకర్త నీలం శేఖర్, ఉపాధ్యాయులు కుక్కడపు రమేష్, పాలకవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ గాదె పారిజాత, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఏపీ కూటమి తరపున గెలిచిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపిన దమ్మపేట మండల టీడీపీ నాయకులు


దమ్మపేట నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):

మునిసిపల్ ఎన్నికల్లో ఇచ్చిన విధంగానే జిల్లా,మండల పరిషత్ ఎన్నికల్లో కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని దమ్మపేట తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి కూటమి తరపున గెలిచిన నగర మేయర్, మున్సిపల్ చైర్మన్లు జడ్పిటిసి, ఎంపీటీసీలకు దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.సోమవారం ఉదయం దమ్మపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ ఏపీ లో కూటమి తరపున గెలిచిన మేయర్లు, మునిసిపల్ చైర్మన్లు, జడ్పిటిసి, ఎంపిటిసి,లకు ఆంధ్రప్రదేశ్ ఓటర్లకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండి వలీపాషా, సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప,తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ,నాయుడు వీరాస్వామి,బొల్లా మోహన్ రావు, పారుపల్లి భద్రం,భోగి సత్యం, చిర్ర ధర్మారావు, నాయుడు సుబ్బారావు, పానుగంటి రామారావు, అల్లాడి అప్పారావు,ఒకే కుమారి చక్రపు ప్రసాదు, కృష్ణమూర్తి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంస్కృతి.. సంప్రదాయాలకు ప్రతీక దండారి, గుస్సాడి

బోథ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆడే గజేందర్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 9 :



ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు వారి జీవన విధానానికి ప్రతిబింబాలని, వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆడే గజేందర్ అన్నారు. దండారి, గుస్సాడి ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతి వైభవాన్ని చాటుతాయని పేర్కొన్నారు. తలమడుగు మండలం సకినాపూర్‌లో సోమవారం నిర్వహించిన దండారి, గుస్సాడి ఉత్సవాల్లో మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ జడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ కొడల నారాయణతో కలిసి ఆడే గజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, కళారూపాలను వీక్షించారు. గ్రామస్థులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ.. ఆదివాసీల ఆచార వ్యవహారాలు, కళలు, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇలాంటి పండుగలను భావితరాలకు పరిచయం చేయాలని సూచించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గౌరవం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొల్లరపు బాబన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కసుల ప్రతాప్, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, ప్రకాశ్‌రావు, గ్రామ పటేల్ నైతం అయ్యు, ఆత్రం జంగు, సిడాం చిన్ను, సర్పంచ్ మేస్రం నికిత నగేశ్, రూయ్యడి సర్పంచ్ ఉడుగు రాకేశ్, కప్పర్ దేవి సర్పంచ్ వినాయక్‌రావు, ఉపసర్పంచ్ ఆత్రం సంతోష్, అనుపట్ల సంజీవ్‌కుమార్, బుక రాములు, యండి సద్దాం, మండల ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీకి అంబేద్కర్ చిత్రపటం బహుకరణ

అభినందించిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు

అనంతగిరి నవంబర్ 09 వుదయం



మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామ పంచాయితీకి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని గ్రామానికి చెందిన కలకొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం బహుకరించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు అందరికీ సమాన హక్కులు స్వేచ్ఛ లభించాయని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆయన చిత్రపటం ఉండటం గ్రామస్తులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కలకొండ శ్యామ్, కలకొండ భరత్, కలకొండ శేఖర్, కలకొండ బిక్షం, గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య ,గ్రామపెద్దలు కొల్లు సుబ్బారావు, సీనియర్ మేట్ చింత సునిత, చింతా రాములు, గ్రామ పంచాయితీ సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ

దండేపల్లి: నవంబర్ 09 (వుదయం విలేఖరి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి పథం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తి అయిన సందర్భంగా వారి ఇళ్లలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇందిరమ్మ ఇంటిలో దీపావళి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఆదివారం కన్నెపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబం దీపావళి వేడుకలను నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మా ఇండ్లలో వెలుగులు చూస్తున్నామని మేము కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అన్నారు గ్రామ సర్పంచ్ చుంచు నగేష్,ఉపసర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపిటిసి సభ్యులు ముత్తే నారాయణ, వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

కామారెడ్డి, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):-



పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని కామారెడ్డి నియోజకవర్గంలోని కామారెడ్డి మండల పరిధిలోని..గూడెం తిమ్మక్‌పల్లి, గర్గుల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల కుటుంబాల మధ్యకు వెళ్లిన ఆయన, వారితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. నూతన గృహాల్లో దీపాలు వెలిగించి, బాణాసంచాలు కాల్చి , పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల ఇళ్లలో ఆనందం, సంతోషం నింపాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ, చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలతో కలిసి భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. పేదవాడికి సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు, పైకప్పు మాత్రమే కాదని, అది ఆత్మగౌరవానికి, భద్రతకు, కుటుంబ భవిష్యత్తుకు ప్రతీక అని అన్నారు. జీవితాంతం అద్దె ఇళ్లలో ఉంటూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేయాలనే గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ రాజా గౌడ్, ఇప్ప శ్రీనివాస్, భూమణి బాలరాజ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్, కోలిమి భీమ్ రెడ్డి, గోనె శ్రీనివాస్, జావిద్, యూనిస్ , సిద్దిక్ , మాజీద్ , రామ్మోహన్, అలి బిన్ అబ్దుల్లా, బబ్లు, యాదగిరి గౌడ్, కొండి అశోక్, చిట్టిబాబు, లడ్డు, ఫంగ శ్రీనివాస్ , లింబాద్రి , రవి, సుదర్శన్, రవితేజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్

నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి




నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు మిర్యాలగూడలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు పరిపాలనా సౌలభ్యం కలగడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటుతో విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, మౌలిక సదుపాయాల రంగాల్లో అభివృద్ధికి మరింత అవకాశం ఉంటుందని అన్నారు. మిర్యాలగూడ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, ప్రజల అవసరాలు, అభివృద్ధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక జిల్లా ఏర్పాటుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. జిల్లా సాధన కోసం ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని రాపోలు పరమేష్ పిలుపునిచ్చారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.. ఆరోగ్యకరమైన జీవితాన్ని ఎంచుకోండి

యాదాద్రి భువనగిరి జిల్లా. వుదయం ప్రతినిధి



జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు, విద్యార్థులకు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక దుష్పరిణామాలను వివరించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, తమ భవిష్యత్తును బంగారు బాటలో నిర్మించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



జిల్లాలో ఘనంగా దీపావళి వేడుకలు

కామారెడ్డి, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల్లో ఆదివారం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే సాయంత్రం లక్ష్మీదేవి, గణపతిని పూజించి స్వీట్లు పంచారు. జిల్లాలోని మద్నూర్ లో మాత్రం ఐదు రోజుల పాటు పండగను జరుపుకుంటారు. దీపావళికి రెండు రోజుల ముందు నుంచే ఇక్కడ సందడి కనిపించింది. పూజ సామాగ్రి, టపాకాయలు, స్వీట్లు, పండ్ల దుకాణాలు కిటకిటలాడాయి. ఆయా ప్రాంతాలన్నీ జనంతో కిక్కిరిశాయి. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ టపాకాయలు కాల్చి దీపావళి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.

తిర్యాని కొలంగూడాలో ఘనంగా దండారి ఉత్సవాలు



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, నవంబర్ 9:

తిర్యాణి మండలంలోని కొలం గూడా లో దండారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజనులు తమ సంప్రదాయ వస్త్రధారణతో ప్రత్యేక అలంకరణలు చేసుకొని ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, పురుషులు కలిసి సంప్రదాయ కోలాటం ఆడుతూ, దండారి దరువులకు అనుగుణంగా ఉత్సాహంగా నృత్యాలు చేశారు. సంప్రదాయ వాయిద్యాల మోతతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గిరిజనుల నృత్యాలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దండారి ఉత్సవాలు ఆదివాసీల ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న ఆచార వ్యవహారాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దండారి నృత్యాలు కేవలం వినోదం మాత్రమే కాదని, ఆదివాసీల జీవన విధానం, ఐక్యత, సోదరభావానికి ప్రతిబింబమని తెలిపారు. ఆధునిక కాలంలోనూ యువత తమ మూలాలను మరచిపోకుండా సంప్రదాయ కళలు, ఆచారాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి ఎస్ఐ సుబ్బారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రామచందర్, కూన సురేష్, బాబురావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ గోన ఎల్లమ్మకు ఘన నివాళి



ఎమ్మెల్సీ తకెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పరామర్శ

నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి

నల్గొండ జిల్లా కనగల్ మండలంలోని ఎం. గౌరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోన రవీందర్ రావు మాతృమూర్తి, మాజీ సర్పంచ్ గోన ఎల్లమ్మ ఇటీవల మృతి చెందడంతో పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తకెళ్లపల్లి రవీందర్ రావు, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పాల్గొని గోన ఎల్లమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం గోన రవీందర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యాదయ్య, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కరణ్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు

జన్మదినం, దీపావళి పర్వదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు



నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి


కొడంగల్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డిని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు

'కాకా' దీపావళి పోస్టర్ రిలీజ్




వుదయం సినిమా: మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కాకా'. వీరిద్దరి కలయికలో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత తెరకెక్కుతున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ KVN ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌లో ఆయనను ఆసక్తికరమైన షేడ్స్‌లో పరిచయం చేయడంతో సినిమాపై ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి. తాజాగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.వర్షంతో తడిసిన వాతావరణంలో, పచ్చని పొలాల మధ్య చేతిలో కొడవలి పట్టుకుని ఇంటెన్స్‌గా నిలబడిన చిరంజీవి లుక్ ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్ సినిమా రా అండ్ ఇంటెన్స్ ప్రజెంట్ చేస్తోంది. చిరంజీవి ఫియర్స్ అవతార్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ సందర్భంగా 'కాకా' చిత్రాన్ని 2027 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో వచ్చే సంక్రాంతి బరిలో 'కాకా' మేజర్ ఎట్రాక్షన్ గా నిలవనుంది.ఈ చిత్రంలో అనస్వర రాజన్, నివేదా థామస్‌తో పాటు బాలీవుడ్ ఫిల్మ్‌మేకర్, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే అనస్వర రాజన్‌ను 'హార్ట్ ఆఫ్ కాకా'గా ఆమె పాత్ర పేరు 'అమ్ములు పాప'గా పరిచయం చేశారు. అనురాగ్ కశ్యప్ ఈ సినిమాలో భాగం కావడంతో సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది.ఈ ప్రాజెక్ట్‌కు టాప్ టెక్నికల్ టీం పనిచేస్తోంది. ఎస్. తమన్ సంగీతం అందిస్తుండగా, విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా, ఆంటోనీ ఎల్. రూబెన్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు.

13న 'దాదా ధమాకా'



వుదయం సినిమా: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ తన మోస్ట్ అవేటెడ్ మాస్ ఎంటర్‌టైనర్ 'దాదా'తో ఈ పండగ సీజన్‌లో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతంలో 'వీరసింహారెడ్డి' వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ కావడంతో ఈ హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌పై అంచనాలు మరింత పెరిగాయి.దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఓ ప్రత్యేక ప్రకటనతో పాటు కలర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణతో పాటు బాలీవుడ్ నటి నర్గీస్ ఫక్రీ అలరించారు. ఈ పోస్టర్ ద్వారానే సినిమా ఫస్ట్ సింగిల్ టైటిల్‌ను 'దాదా ధమాకా'గా ప్రకటించారు. ఈ పాటను నవంబర్ 13న విడుదల చేయనున్నారు.లెదర్ జాకెట్, సన్‌గ్లాసెస్‌తో స్టైలిష్, ఫ్లాంబాయంట్ అవతార్‌లో బాలకృష్ణ కనిపిస్తుండగా, అద్భుతమైన అవుట్‌ఫిట్‌లో నర్గీస్ ఫక్రీ గ్లామరస్‌గా మెరిశారు. గ్రాండ్‌గా వెలుగులతో నిండిన బ్యాక్‌డ్రాప్‌లో వీరిద్దరి ఎనర్జిటిక్ పోజులు పండగ వాతావరణాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాయి. దీపావళితోనే వేడుకలు ముగిసిపోవని 'దాదా ధమాకా' రూపంలో మరో మ్యూజికల్ ట్రీట్ అందించబోతున్నామని చిత్రబృందం ప్రకటించింది. ఎస్. తమన్ స్వరపరిచిన ఈ ఫస్ట్ సింగిల్ అదిరిపోయే మ్యూజికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుంది.ఈ చిత్రంలో మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


'కింగ్ 100'నుంచి కర్ణగా అశోక్ సెల్వన్ ఫస్ట్ లుక్



వుదయం సినిమా: కింగ్ నాగార్జున అక్కినేని కెరీర్‌లో ప్రతిష్టాత్మకమైన 100వ ప్రాజెక్ట్ 'కింగ్ 100', అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి రా కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రతిభావంతులైన నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఒక్కో పాత్రను పరిచయం చేయడంపై అంచనాలు పెంచుతోంది. తాజాగా ఈ చిత్రం నుంచి అశోక్ సెల్వన్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. కర్ణగా ఆయనలోని వైల్డ్‌నెస్‌ను ప్రజెంట్ చేస్తూ ఈ పోస్టర్‌ను ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేకంగా రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ విడుదలైన వెంటనే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పూర్తి ఇంటెన్స్ అవతార్‌లో అశోక్ సెల్వన్ అదిరిపోయారు. స్టైలిష్ మెరూన్ షర్ట్, పొడవాటి జుట్టు, ఒత్తైన గడ్డంతో కుర్చీలో రిలాక్స్‌డ్‌గా కూర్చున్న ఆయన లుక్‌లో అటిట్యూడ్ కనిపిస్తోంది. చేతిలో సిగరెట్, పక్కనే సాధారణంగా ఉంచిన ఖాకీ పోలీస్ యూనిఫామ్, ముందు భాగంలో ప్రముఖంగా కనిపిస్తున్న కింగ్ మూవ్ తో కూడిన చెస్ బోర్డు.. పోస్టర్‌కు మరిన్ని ఆసక్తికరమైన అంశాలను జోడించాయి. డార్క్ సెటప్ పోస్టర్‌లోని మిస్టీరియస్ అప్పీల్‌ను మరింత పెంచాయి.అశోక్ సెల్వన్ పుట్టినరోజును పురస్కరించుకుని మేకర్స్ ఆయనను మునుపెన్నడూ చూడని సరికొత్త అవతార్‌లో పరిచయం చేశారు. ఈ పాత్ర కోసం ఆయనలో వచ్చిన ట్రాన్స్‌ఫర్మేషన్ 'కింగ్ 100'కు మరో ఆసక్తికరమైన కోణాన్ని జోడించింది. ఈ ఫస్ట్ లుక్‌తో కర్ణ పాత్ర ఎలా ఉండబోతోంది? కథలో ఆయన పాత్ర ఎలాంటి ప్రభావం చూపించనుంది? అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా, రాజా మహదేవన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటర్‌గా, సతీష్ కుమార్ ఎన్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. నాగార్జున, టబు, అశోక్ సెల్వన్ వంటి వెర్సటైల్ స్టార్స్ భాగమైన 'కింగ్ 100' ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి అంచనాలను పెంచుతోంది. ఈ చిత్రం 2026 డిసెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

'ధర్మన్'లో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని - అదిరిపోయే గ్లింప్స్

వుదయం సినిమా: ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రతిష్టాత్మక చిత్రాల్లో ఒకటిగా రూపొందుతున్న 'ధర్మన్'లోకి మరో క్రేజీ హీరో చేరారు. సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ తెలుగు హీరో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని భాగమయ్యారు. డైనమిక్ స్క్రీన్ ప్రెజెన్స్, ఆకట్టుకునే నటన, ప్రత్యేకమైన ఎనర్జీతో రామ్ పోతినేని తెలుగు ప్రేక్షకుల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. 'దేవదాస్'తో గుర్తుండిపోయే అరంగేట్రం చేసిన ఆయన, 'రెడీ', 'కందిరీగ', 'ఇస్మార్ట్ శంకర్' వంటి పలు విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. వరుస విజయాలతో ప్రేక్షకులని అలరిస్తున్నారు. రామ్ ఎంట్రీని ప్రకటిస్తూ విడుదల చేసిన గ్లింప్స్‌లో స్టైలిష్ సర్‌ప్రైజ్ ఉంది. సూపర్‌స్టార్ రజనీకాంత్, రామ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించిన క్షణం ప్రేక్షకులను వెంటనే ఆకట్టుకుంటుంది. విమానంలో ప్రయాణికులకు ముందున్న ప్రయాణంలో టర్బులెన్స్ ఉండబోతోందని ప్రకటన రావడంతో ఈ గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఆ హెచ్చరికతో ఆసక్తి పెరుగుతున్న సమయంలో రజనీకాంత్ ఒక గన్‌ను విసరగా, రామ్ ఎంతో స్టైల్‌గా దాన్ని అందుకుంటారు. ఈ పవర్‌ఫుల్ మూమెంట్ ఇద్దరి క్రేజీ కాంబినేషన్ ఎలా ఉండబోతోందో చెప్పకనే చెబుతోంది. గడ్డం, కళ్లద్దాలతో సిగరెట్ తాగుతూ మాస్ అవతార్‌లో కనిపించిన రామ్ తనదైన స్టైల్‌తో అదరగొట్టారు. అనిరుధ్ రవిచందర్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సీక్వెన్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది.'ధర్మన్' చిత్రంతో రామ్ పోతినేని కెరీర్‌లో మరో కీలకమైన మైలురాయిని అందుకోబోతున్నారు. ఈ సినిమాతో ఆయన తమిళ చిత్రసీమలోకి అడుగుపెడుతున్నారు. అంతేకాదు, తొలిసారి లెజెండరీ సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్ అన్ని భాషల ప్రేక్షకులకు ఆసక్తికరమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించనుంది.



దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. అన్బరివ్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ప్రతిష్టాత్మక రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో నయనతార, శ్రీలీల కీలక పాత్రల్లో నటిస్తున్నారు.సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రధాన ఆకర్షణగా, రామ్ పోతినేని వంటి క్రేజీ హీరోల చేరికతో 'ధర్మన్'పై అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారతీయ సినిమా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్లలో ఈ చిత్రం ఒకటిగా నిలుస్తోంది.

'ఈగో రాజా' నుంచి లవ్ సాంగ్



వుదయం సినిమా: 'శంబాల' బ్లాక్ బస్టర్ తర్వాత ఆది సాయికుమార్ డిఫరెంట్ సబ్జెక్ట్‌లతో ఆకట్టుకునేందుకు రెడీ అవుతున్నారు. ఈ క్రమంలోనే 'ఈగో రాజా' అంటూ ఆడియెన్స్‌ని పలకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎస్‌జిఎస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జి. సురేష్ నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు గురు శరవణన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇది తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కుతోంది. ఈ చిత్రంతో ఆది కోలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తున్నారు. ఆది సాయికుమార్, సతీష్, శరణ్య రామచంద్రన్, ఆద్య ప్రసాద్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. విభిన్నమైన కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో నటీనటుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఇక ఇప్పటి వరకు వదిలిన పోస్టర్‌లు, పాటలు అన్నీ కూడా ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేస్తున్నాయి.రా అండ్ రస్టిక్ లుక్‌లో ఆది అందరినీ ఆకట్టుకోబోతోన్నారు. తాజాగా 'ఈగో రాజా' నుంచి 'రౌడీ రాకాసి' అంటూ సాగే ఓ క్యూట్ లవ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఇక ఇందులో ఆది స్టెప్పులు, హీరో హీరోయిన్ ట్రాక్, పాటను చిత్రీకరించిన తీరు ఎంతో అందంగా ఉంది. లుంగీలో ఆది వేసిన హుక్ స్టెప్పులు ఇన్స్టంట్‌గా వైరల్ అయ్యేలా కనిపిస్తోంది. ఈ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం, గిబ్రాన్ వైబోధ అందించిన బాణీ, శిభి శ్రీనివాసన్ గాత్రం స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి.ఈ సినిమాకి మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ, గిబ్రాన్ సంగీతం స్పెషల్ అట్రాక్షన్ కానుంది. దురైరాజ్ ఆర్ట్ డైరెక్షన్ అందిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

ఘనంగా 'శివాలయం' మూవీ టీజర్, పోస్టర్ లాంచ్

వుదయం సినిమా: తెలుగు ప్రేక్షకులను భక్తిరసంతో అలరించేందుకు మరో ఆధ్యాత్మిక చిత్రం సిద్ధమవుతోంది. భక్తి, ఆధ్యాత్మికత, భావోద్వేగాల సమ్మేళనంగా శ్రీ శివసాయి ఫిలిమ్స్, శ్రీమతి శ్రీ లక్ష్మి నర్సింహా రెడ్డి చిత్రాలయం సంయుక్త బ్యానర్‌లపై తెరకెక్కుతున్న చిత్రం 'శివాలయం'. ఈ సినిమా టీజర్, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుక కోసం చిత్ర బృందం ప్రత్యేకంగా శివాలయం సెట్‌ను ఏర్పాటు చేయడం విశేష ఆకర్షణగా నిలిచింది.'శివాలయం' మూవీ టీజర్, పోస్టర్ లాంచ్ వేడుకలో ముఖ్య అతిథులుగా నిర్మాతలు ఈద రవి రాజా, సాయి లక్ష్మణ్ అల్లు, నబీషేక్, పి.నాగలక్ష్మి , కుప్పిలి శ్రీనివాస పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. సినిమా భారీ హిట్ సాధించాలని ఆకాంక్షించారు. 'రంగస్థలం' ఫేమ్ అచంట మహేష్, కాంచన దీప్తిరెడ్డి, ధన్‌రాజ్, సుష్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి వెంకట్‌రెడ్డి నంది దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట్‌రెడ్డి నందితో పాటు కళ్లెం నర్సింహారెడ్డి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నటుడు ఘర్షణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సినిమా నిర్మించి విడుదల చేయడం సవాలుగా మారిన పరిస్థితుల్లోనూ దర్శకుడు వెంకట్‌రెడ్డి వరుసగా సినిమాలు రూపొందిస్తూ ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం అభినందనీయమన్నారు.



"వేట్టువం" నుంచి 'సెలబ్రేట్ రెసిలియెన్స్' వీడియో



వుదయం సినిమా: సరికొత్త కథా నేపథ్యాలతో అద్భుతమైన మేకింగ్ తో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసే దర్శకుడు పా. రంజిత్ "వేట్టువం" టైటిల్ తో మరో భారీ యాక్షన్ చిత్రాన్ని మన ముందుకు తీసుకు రాబోతున్నారు. ఈ సినిమాలో ఆర్య, వి.ఆర్. దినేష్, శోభిత ధూళిపాళ్ల, కలైయరాసన్, మైమ్ గోపి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "వేట్టువం" సినిమాను లెర్న్ అండ్ టీచ్ ప్రొడక్షన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రొడ్యూసర్స్ ఎస్. సాయి దేవానంద్, ఎస్. సాయి వెంకటేశ్వరన్, పా.రంజిత్ నిర్మిస్తున్నారు. భారీ పాన్ ఇండియా యాక్షన్ మూవీగా తెరకెక్కుతున్న "వేట్టువం" సినిమా వచ్చే సంక్రాంతి పండక్కి వరల్డ్ వైడ్ రిలీజ్ కు రెడీ అవుతోంది.ఈ రోజు "వేట్టువం" సినిమా నుంచి మేకర్స్ 'సెలబ్రేట్ రెసిలియన్స్..' వీడియో రిలీజ్ చేశారు. ఈ సినిమాలోని క్యారెక్టర్స్ తమ సహనాన్ని పరీక్షించే సందర్భం వచ్చినప్పుడు ఎలా తట్టుకుని నిలబడ్డాయో, తమ శక్తిని ఎలా ప్రదర్శించాయో చూపించడం ఈ వీడియోలో ఆకట్టుకుంటోంది.విభిన్న సమూహాల మధ్య ఉండే సంఘర్షణలు, పోరాటాలు, ఊహకందని సంఘటనలను ప్రధానాంశంగా తీసుకుని దర్శకుడు పా. రంజిత్ "వేట్టువం" సినిమాను రూపొందిస్తున్నారు. "వేట్టువం" పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమాటిక్ ఎక్సిపీరియన్స్ అందించబోతోంది.నటీనటులు – ఆర్య, వి.ఆర్. దినేష్, శోభిత ధూళిపాళ్ల, కలైయరాసన్, మైమ్ గోపి, గురు సోమసుందరం, షబీర్ కల్లరక్కల్, జాన్ విజయ్, సాయి దీన, ఆనంద్ సామి, హరీశ్ ఉత్తమన్, లిజీ, లింగేష్ ప్రేమ్ కుమార్, కవిత భారతి, అంబుజన్, శాంతకుమార్, మెలోడీ మనీషా, నిమ్మి, రాఫేల్, విక్రమ్, నవీన్, ప్రకాశ్, తదితరులు.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.